PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 46 | విజయవాడ, శుక్రవారం 15 సెప్టెంబర్ 2023 | 8 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Friday 15 September 2023 | Rs

ఆంధ్రా తిలక్ గాడిచర్ల

- గవర్నర్ అబ్దుల్ నజీర్
- బుద్ధప్రసాద్‌కు గాడిచర్ల ఫౌండేషన్ అవార్డు బహూకరణ

3

21 నుంచి అసెంబ్లీ సమావేశాలు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాసనసభ సమావేశాలు ఈ నెల 21న ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు రాష్ట్ర గవర్నరు జస్టిస్ అబ్దుల్ నజీర్ గురువారం నోటిఫికేషన్ జారీ చేశారు. 21న ఉదయం 9 గంటలకు శాసనసభ, అదే రోజు ఉదయం 10 గంటలకు శాసనమండలి ప్రారంభం కానున్నట్లు పేర్కొన్నారు. కాగా ఈ నెల 20న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధ్యక్షతన కేబినెట్ సమావేశం కానుంది. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కేబినెట్ భేటీలో చర్చించనున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం.. అసెంబ్లీ సమావేశాలు ఐదు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిసింది. అవసరం మేరకు మరో రెండు రోజులు పెంచే వీలుంది. ఈ సమావేశాల్లో కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ బిల్లును, కొన్ని ఆర్డినెన్స్‌లకు సంబంధించిన బిల్లులను ప్రవేశపెట్టనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశమైన స్కిల్ డెవలప్‌మెంట్ వ్యవహారంపై ప్రత్యేక చర్చ చేపట్టే వీలుందని తెలుస్తోంది. అయితే ఈ సమావేశాలను బహిష్కరించాలని టిడిపి సభ్యులు భావిస్తున్నట్లు సమాచారం.

కరువుపై మీనమేషాలు

- సెప్టెంబర్ మధ్యకొచ్చినా ప్రభుత్వంలో కనీస కసరత్తు లేదు
- సహాయం కోసం కేంద్రానికి అభ్యర్థనల్లేవు

- 9 జిల్లాలు... 323 మండలాల్లో వర్షాభావం
- 30 లక్షల ఎకరాల్లో సాగు ప్రశ్నార్థకం
- ఇప్పటికి 21 లక్షల ఎకరాల్లో తక్కువ

తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న అనంతపురం జిల్లాలో ఎడారిని తలపిస్తున్న పొలాలు

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి- అమరావతి

రుతుపవనాల వైఫల్యం, ఎల్నినో ప్రభావాలతో ఈ మారు ఖరీఫ్‌లో కరువు పరిస్థితులు నెలకొనగా, నివారణా చర్యలపై సెప్టెంబర్ మాసం సగం గడిచినా ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సాధారణంగా ఖరీఫ్ కాలం సెప్టెంబర్ చివరాఖరు తర్వాత కరువు మండలాలను ప్రకటించడం ఆనవాయితీ. అయినప్పటికీ జులై రెండవ వారం నుంచే పరిస్థితులను బేరీజు వేసుకొని అవసరమైన కంటింజెన్సీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తారు. కాగా ఆగస్టు వెళ్లిపోయి, సెప్టెంబర్‌లో రెండు వారాలు గడిచినా కరువు గుర్తింపు, ప్రత్యామ్నాయ పంటలు, అత్యవసర ప్రణాళికలపై ప్రభుత్వంలో అసలు చర్చే లేదు. కేంద్రానికి సహాయం కోసం వినతిపత్రం సమర్పించడంపై కనీస కసరత్తు లేదు. రాష్ట్ర కేంద్రం జిల్లా కలెక్టర్లను నివేదికలు సైతం ఇప్పటి వరకు అడగలేదని సమాచారం. వైసిపి సర్కారు వచ్చాక నాలుగేళ్లలో ఒక్క కరువు మండలం కూడా ప్రకటించలేదు. వర్షాలు దండిగా పడటం వలన ఆ అవసరం రాలేదని సర్కారు చెబుతోంది. అయితే అక్కడక్కడ తీవ్ర వర్షాభావం, డ్రైస్పెల్స్ ఉన్నా సాధారణ సగటు లెక్కలతో కరువు ప్రకటనను దాట వేసింది. నిరుడు ఖరీఫ్ ముగిసే సమయానికి రాష్ట్ర వ్యాప్తంగా 273 మండలాల్లో వర్షాభావం, డ్రైస్పెల్స్, పంటల సాగులో లోటు, పంట నష్టాలు నెలకొన్నాయి. కాగా అనంతరం కురిసిన వానలతో పరిస్థితి సాధారణ స్థితికొచ్చిందన్న సాకుతో కరువును ప్రకటించలేదు. ఈ తడవ కూడా అదే ఆలోచనతో ప్రభుత్వం కాలక్షేపం చేస్తున్నట్లు తెలుస్తోంది.

350 మండలాలు...

రాష్ట్ర వ్యాప్తంగా 679 మండలాలుండగా కరువు ప్రకటనకు సుమారు 300-350 మండలాలు అర్హత సాధిస్తాయని యంత్రాంగం అంచనా వేసింది. సెప్టెంబర్ 14 నాటికి 323 మండలాల్లో వర్షాభావం ఉంది. కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, నెల్లూరు, అనంతపురం, శ్రీసత్యసాయి, వైఎస్ఆర్, అన్నమయ్య, తిరుపతి.. ఈ తొమ్మిది జిల్లాల్లో తక్కువ వర్షం కురిసింది. రాష్ట్ర వ్యాప్తంగా సగటున 16.6 శాతం మైనస్ వర్షపాతం నమోదైంది. సగటు లెక్కల్లో పరిస్థితి బాగున్నట్లు కనిపించినా క్షేత్ర స్థాయిలో వర్షాభావం సమస్య తీవ్రంగా ఉంది. ఎపిలోనే కనిష్టంగా నెల్లూరు జిల్లా వింజమూరు మండలంలో మైనస్ 75.6 శాతం వర్షపాతం నమోదైంది.

34 శాతం బీడే

ఖరీఫ్ సీజన్ సాధారణ సాగులో 30 లక్షల ఎకరాల్లో సాగు తగ్గుదల కనిపిస్తోంది. 34 శాతం విస్తీర్ణంలో సేద్యం ప్రశ్నార్థకంగా మారింది. సీజన్ నార్మల్ 85.97 లక్షల ఎకరాలు కాగా 56.62 లక్షల ఎకరాల్లోనే పంటలు వేశారు. సెప్టెంబర్ 14 వరకు కావాల్సిన సాగులో 21 లక్షల ఎకరాల్లో (26 శాతం) సాగు లేదు. ఈపాటికి 76.70 లక్షల ఎకరాల్లో పంటలు వేయాలి. అన్ని పంటలూ తగ్గాయి. ఇప్పటి వరకు చూసుకుంటే వరి 4.25 లక్షల ఎకరాలు, తృణధాన్యాలు 20 వేల ఎకరాలు, పప్పుధాన్యాలు 2.30 లక్షల ఎకరాలు, మొత్తం ఆహార ధాన్యాలు 6.78 లక్షల ఎకరాలు, వేరుశనగ 8 లక్షల ఎకరాలు, మొత్తం నూనెగింజలు 7.90 లక్షల ఎకరాలు, పత్తి 4.73 లక్షల ఎకరాల్లో తగ్గింది. ఈ ఏడాది ప్రధాన ప్రాజెక్టులలో నీటి నిల్వలు అడుగంటడంతో వరి తగ్గింది. ఆరుతడి పంటలకు సైతం అనుమానంగానే ఉంది. వర్షాభావం వలన మెట్ట సేద్యం సాగలేదు. అదనుకు వానలు పడక వేసిన పంటలు దెబ్బతిన్నాయి. ఈ నెల మొదటి వారంలో కురిసిన వానలు కొంత వరకు మెట్ట పంటలకు ఊపిరి పోశాయి. ఈ వానలు కొత్తగా పంటల సాగుకు ఏ మాత్రం అనుకూలం కాదని, అదను తప్పిందని రైతులు చెబుతున్నారు.

మండలాలవారీ వర్షాభావ పరిస్థితుల వివరాల పట్టిక 2లో

ఇప్పటికి ఖరీఫ్ సాగు (లక్షల ఎకరాలు)

పంట	సీజన్ నార్మల్	ఈపాటికి కావాల్సిన సాగు	సాగైంది
వరి	38,80	34.10	29.85
తృణధాన్యాలు	4.70	3.97	3.77
పప్పుధాన్యాలు	7.87	6.72	3,82
ఆహారధాన్యాలు	51.40	44.20	37.42
వేరుశనగ	16.10	15.32	7.27
నూనెగింజలు	17.40	16.52	8.62
పత్తి	15.45	14.30	9.57
మొత్తం	85.97	76.70	56.62

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న పవన్‌కల్యాణ్

టిడిపితో కలిసే పోటీ

- జనసేన అధినేత పవన్‌కల్యాణ్
- బాలకృష్ణ, లోకేష్‌తో కలిసి చంద్రబాబుతో ములాఖత్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

రానున్న ఎన్నికల్లో టిడిపితో కలిసే జనసేన పోటీ చేస్తుందని ఆ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ప్రకటించారు. స్కిల్ స్కామ్‌లో తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడును బాలకృష్ణ, లోకేష్‌లతో కలిసి ఆయన గురువారం ములాఖత్ అయ్యారు. 40 నిమిషాల ములాఖత్ అనంతరం బాలకృష్ణ, లోకేష్‌లతో కలిసి ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ.. 'గత ఎన్నికల్లో విధానాల పరంగా భిన్నమైన ఆలోచనలు ఉండటంతో విడిగా పోటీ చేశాం. మా నాన్న అస్థికలు కాశీలో కలపడానికి వెళ్లినప్పుడు ముంబైలో బాంబు దాడి జరిగింది. తరువాత పార్లమెంట్‌పై దాడి జరిగింది. దేశానికి బలమైన నాయకుడు కావాలనే ఆకాంక్షతో మోడీకి మద్దతు తెలిపాను. నాటి నుంచి నేటి వరకూ మోడీ పిలిస్తేనే వెళ్లాను' అని అన్నారు. చంద్రబాబు రిమాండ్ ముమ్మాటికీ రాజకీయ కక్షసాధింపే అని అన్నారు. నేడు జరిగిన ములాఖత్ రాష్ట్రానికి చాలా అవసరం అని అన్నారు. ఇప్పటికీ తాము ఎన్‌డిఎలో ఉన్నామని, ఎన్‌డిఎ పెద్దలు మంచి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నానని తెలిపారు. వైసిపి అరాచకాలు, దోపిడీని అడ్డుకోవాలంటే విడిగా పోటీ చేస్తే సరిపోదన్నారు. టిడిపి, జనసేన కలయిక రాష్ట్ర భవిష్యత్తు కోసమేనన్నారు. జగన్ మద్దతుదారులకు ఇక ఆరు నెలలే సమయం ఉందని, వారు యుద్ధమే కావాలని కోరుకుంటే యుద్ధమే చేస్తామని హెచ్చరించారు. నాలుగున్నరేళ్లుగా రాష్ట్రంలో అరాచక పాలనను చూశామన్నారు. అందులో భాగంగానే మాజీ సిఎం చంద్రబాబుపై అక్రమంగా కేసులు పెట్టి అన్యాయంగా రిమాండ్‌కు పంపారని తెలిపారు. ఈ దుర్మార్గానికి నిరసనగానే చంద్రబాబుకు సంఘీభావం తెలిపామని చెప్పారు. రాష్ట్ర సరిహద్దుల్లోనే తనను ఆపేశారని, ఇంట్లో కూర్చోవాలని కండీషన్లు పెడుతున్నారని, తన పరిస్థితే ఇలా ఉంటే ఇక సామాన్యుల పరిస్థితి ఏంటి? అని అన్నారు. వివేకా హత్యలో నిందితులకు కొమ్ముగాయడం శోచనీయమన్నారు. వైసిపి నేతల హత్యలు, అరాచకాలు చేస్తున్నా కేసులు పెట్టడం లేదని తెలిపారు. గుజరాత్‌లోని ముంద్రా పోర్టులో రూ.21వేల కోట్ల విలువైన మూడు వేల కేజీల హెరాయిన్ దొరికితే దాని మూలాలు విజయవాడలోని ఆషీ ట్రేడింగ్ కంపెనీలో ఉన్నాయని తేలిందన్నారు. ఆ కేసును మిగతా 2లో

ఇసి నియామకంలో సిజెఐని తప్పించేందుకే

- పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై ఏచూరి

న్యూఢిల్లీ : ఎన్నికల కమిషనర్ల నియామకంలో భారత ప్రధాన న్యాయమూర్తిని తప్పించే బిల్లును ఆమోదింపజేసుకోవడమే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల ప్రధాన అజెండాగా ఉందని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి 'ఎక్స్'లో పేర్కొన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ప్రధాన, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించి ప్రధాని, ప్రతిపక్ష నాయకుడు, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో కూడిన కమిటీ నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఆ తీర్పును వమ్ము చేస్తూ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి బదులుగా ప్రధాని సూచించిన మంత్రిని కమిటీలోకి తీసుకోవాలన్న బిల్లును ఆమోదించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంగా ఉందని ఏచూరి పేర్కొన్నారు. అదేవిధంగా ప్రధాని మోడీని ఆకాశానికెత్తేందుకు ఈ సమావేశాలను వినియోగించుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.

	2	
The Chief Election Commissioner and Other Election Commissioners (Appointment, Conditions of Service and Term of Office) Bill, 2023	Introduced in Rajya Sabha on 10.08.2023. To regulate the appointment, conditions of service and term of office of the Chief Election Commissioner and Other Election Commissioners, the procedure for transaction of business by the Election Commission and for matters connected therewith or incidental thereto.	For consideration and passing

పార్లమెంటు ప్రత్యేక సమావేశాల అజెండా పత్రంలో ఇసి నియామక సంస్కరణల అంశాన్ని చేర్చిన వైనం

ఎంపీలకు కాంగ్రెస్, బిజెపి విప్‌లు జారీ

ఈ నెల 18 నుంచి 22 వరకు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాలకు హాజరు కావాలని బిజెపి, కాంగ్రెస్ తమ ఎంపీలకు విప్‌లు జారీ చేశాయి. ఎంపీలు పార్లమెంట్‌కు హాజరు కావాలని, పార్టీ వైఖరికి మద్దతు ఇవ్వాలని కోరుతూ కాంగ్రెస్ విప్ జారీ చేసింది. ముఖ్యమైన బిల్లులపై చర్చించేందుకు, ప్రభుత్వ వైఖరికి మద్దతివ్వడానికి పార్లమెంట్‌కు హాజరు కావాలని బిజెపి తమ ఎంపీలను కోరింది. ఐదు రోజుల పార్లమెంట్ సమావేశాల్లో.. 75 ఏళ్ల పార్లమెంటు ప్రయాణం, విజయాలు, అనుభవాలు, జ్ఞాపకాలు, రాజ్యాంగ సభ నుంచి ఇప్పటి వరకు ప్రయాణంపై ప్రత్యేక చర్చను ప్రభుత్వం జాబితా చేసింది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎన్నికల కమిషనర్ల నియామకానికి సంబంధించిన బిల్లును కూడా ప్రభుత్వం ప్రొసీడింగ్స్‌లో జాబితా చేసింది. గత వర్షాకాల సమావేశాల్లోనే ఈ బిల్లును రాజ్యసభలో ప్రవేశపెట్టారు. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు పాత భవనంలో కాకుండా కొత్త భవనంలో జరిగే అవకాశం ఉంది. లోక్‌సభకు జాబితా చేయబడిన ఇతర బిల్లులలో న్యాయవాదుల (సవరణ) బిల్లు, 2023 ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లు, 2023 ఉన్నాయి. ఈ బిల్లులన్నీ ఇప్పటికే రాజ్యసభ ఆమోదించింది. 'పోస్టాఫీసు బిల్లు, 2023' కూడా లోక్‌సభ ప్రొసీడింగ్స్‌లో జాబితా చేయబడింది. ఈ బిల్లును ఆగస్టు 10న రాజ్యసభలో ప్రవేశపెట్టారు.

బీహార్‌లో పడవ బోల్తా..

- 12 మంది గల్లంతు

పాట్నా : బీహార్‌లోని ముజఫర్‌పూర్ జిల్లా బాగ్మతి నదిలో గురువారం ఘోర ప్రమాదం జరిగింది. 30 మంది విద్యార్థులతో వెళ్తున్న పడవ నదిలో బోల్తాపడింది. ఈ ఘటనలో ఆరుగురు చిన్నారులుసహా 12 మంది గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. గైఘాట్‌లోని బెనియాబాద్ ఒపి ప్రాంతంలోని మధుపూర పట్టి ఘాట్ వద్ద పడవ బోల్తా పడినట్లు అధికారులు తెలిపారు. నదికి ఆవతల ఉన్న పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు బయల్దేరారని, పడవ బ్యాలెన్స్ కోల్పోవడంతో బోల్తా పడిందని పేర్కొన్నారు. స్థానిక పోలీసులతోపాటు ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ఎఫ్ బృందాలు ఘటనా స్థలంలో సహాయక చర్యలు ప్రారంభించాయి. బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మీడియాతో మాట్లాడుతూ ఘటనా స్థలానికి జిల్లా సీనియర్ అధికారులను పంపించామని తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్ జరుగుతోందని, బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని చెప్పారు. 20 మందిని రక్షించామని, మిగిలిన వారి ఆచూకీ కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగిస్తున్నామని ఎన్‌డిఆర్ఎఫ్ అధికారి రణదీర్‌సింగ్ తెలిపారు.

నెల్లూరు విఆర్‌సి సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులు

2

కార్పొరేట్ గుప్పెట్లో నిర్మాణ రంగం!

- కార్మిక సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు
- సిడబ్ల్యుఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి జోసఫ్

కొట్టుకొస్తున్న శవాలు!

డెర్నా : భయంకరమైన లిబియా వరదల్లో మృతుల సంఖ్య 20వేలకు పైనే ఉన్నట్లు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్న అధికారులు తెలిపారు. శవాలు ఇంకా కొట్టుకొస్తూనే ఉన్నాయి. మృతదేహాలు రోజుల తరబడి శిథిలాల కింద చిక్కుకునిపోవడం, వరద నీటిలో నానడం వల్ల అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని అధికార యంత్రాంగం కలవరపడుతోంది. వరద ఉధృతికి పలు డ్యామ్‌లు కొట్టుకుపోయాయి. దీంతో గ్రామాలకు గ్రామాలు, పట్టణాలకు పట్టణాలు కొట్టుకుపోయాయి. పలు అంతస్తుల భవనాలు పేక మేడలా కుప్పకూలాయి. కుటుంబాలకు కుటుంబాలు నిద్రలోనే జల సమాధి అయ్యాయి. మృతుల సంఖ్య అంచనాలకు అందడం లేదు. మృతుల సంఖ్య కన్నా గల్లంతైన వారి సంఖ్య అనేక రెట్లు అధికం నగరంలో మృతుల సంఖ్య 18వేల నుంచి 20వేల వరకు వుండొచ్చునని డెర్నా నగర మేయర్ అబ్దుల్లామీనన్ తెలిపారు. మృత దేహాలను స్వాధీనం చేసుకోవడానికి నిపుణుల బృందాలు అవసరమవుతున్నాయని చెప్పారు. రాత్రికి రాత్రి జరగాల్సిన అనర్థమంతా జరిగిపోయిందని, వేలాదిమంది సముద్రంలోకి కొట్టుకుపోయినట్లు భావించాల్సి వస్తోందని అధికారులు పేర్కొంటున్నారు. ఎప్పుడూ జన సమ్మర్థంతో కిటకిటలాడే డెర్నా నగరం ఎడారిని తలపిస్తోంది.

20 వేలకు పైగా లిబియా వరద మృతులు

శిథిలమైన భవనాల మధ్యన మృతదేహాలను తరలిస్తున్న సహాయక సిబ్బంది

బీచ్ శవాలతో బీభత్సంగా కనిపిస్తోంది. ఎక్కడ చూసినా బట్టలు, ఆట బొమ్మలు, ఫర్నీచర్, చెప్పులు, ఇతర వస్తువులతో చిందరవందరగా వుంది. వీధుల్లో బురద పెద్దయెత్తున పేరుకుపోయింది. కూకటివేళ్లతో సహా కూలిపోయిన చెట్లు, బురదలో చిక్కుకుపోయిన కార్ల గురించి ఇక వేరే చెప్పనక్కర్లేదు.

వెల్లువెత్తుతున్న సంఘీభావం

జల ప్రళయాన్ని ఎదుర్కొంటున్న లిబియాకు అంతర్జాతీయంగా సంఘీభావం వెల్లువెత్తుతోంది. ఈజిప్ట్, ట్యునీషియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, టర్కీ, కతార్‌ల నుండి సహాయక బృందాలు లిబియా చేరుకుని సహాయ చర్యల్లో నిమగ్నమయ్యాయి.

రెండో విడత ట్యాబుల పంపిణీ

- అధికారులకు సిఎం ఆదేశం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ పాఠశాలల్లోని 8వ తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు రెండో విడత ట్యాబులు ఇచ్చేందుకు సిద్ధం కావాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. విద్యాశాఖపై తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయంలో సిఎం గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొదటి దశలో నాడు-నేడు పూర్తిచేసుకున్న పాఠశాలలకు డిసెంబర్ నాటికి ఐఎఫ్‌పి, స్మార్ట్ టీవీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వీటిని ఏర్పాటు చేసుకున్న పాఠశాలలకు ఇంటర్నెట్ కనెక్టివిటీ కూడా డిసెంబర్ నాటికి అందించాలని చెప్పారు. టోఫెల్‌పై ప్రతి రోజూ కనీసం అరగంటపాటు శిక్షణ ఇవ్వాలని చెప్పారు. దీనివల్ల పిల్లలు క్రమంగా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంటర్‌నేషనల్ బాకలారియేట్(ఐబి) సిలబస్ ప్రవేశపెడితే ప్రభుత్వ పాఠశాలలు దశ మరోస్థాయికి చేరుకుంటుందన్నారు. ఐబి సిలబస్ దశలవారీగా అమలు చేసే అంశంపైనా అధ్యయనం చేయాలని చెప్పారు. జూనియర్ కళాశాలలుగా మార్చేందుకు గుర్తించిన ఉన్నత పాఠశాలల్లో అవసరం మేరకు అదనపు తరగతి గదుల నిర్మాణం, తదితర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని చెప్పారు. బడిపిల్లలకు అందించే ఆహారంపై ప్రత్యేక శ్రద్ధపెట్టామని, గతంలో ఎప్పుడూ లేనివిధంగా డబ్బు ఖర్చు చేస్తున్నామని, మెనూను మార్చి పిల్లలకు రుచికరమైన, పౌష్టికాహారాన్ని అందిస్తున్నామని తెలిపారు. రాగిజావ ఎట్టి పరిస్థితుల్లోనూ నాణ్యత తగ్గకూడదని చెప్పారు. ప్రతి రోజూ పిల్లలకు అందిస్తున్న ఆహారంపై పర్యవేక్షణ ఉండాలని, దీనివల్ల నాణ్యత ఎప్పటికీ నిలిచి ఉంటుందని తెలిపారు. ఆరోగ్య సురక్ష కార్యక్రమం లో బలహీనంగా, రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలపై శ్రద్ధపెట్టాలని ఆదేశించారు. వారికి మంచి పౌష్టికాహారం, మందులు అందేలా తగిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహర్ రెడ్డి, పాఠశాల విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, ఆర్థిక శాఖ కార్యదర్శి ఎస్ గుల్జార్, పాఠశాల విద్య కమిషనర్లు ఎస్ సురేష్‌కుమార్, కాటమనేని భాస్కర్, మధ్యాహ్న భోజన పథకం డైరెక్టర్ నిధి మీనా, ఎపిఈడబ్ల్యూఐడిసి చైర్మన్ నాగార్జున యాదవ్, ఎండి దీవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒక బోర్డు... ఒక రోడ్డు

- దొనకొండ వద్ద పరిశ్రమల కేంద్రం తీరు
- తొమ్మిదేళ్లుగా పరిశ్రమల స్థాపన ఎండమావి

3

వంశధార ఉధృతి

- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

మండలాలవారీ వర్షాభావ పరిస్థితుల వివరాల పట్టిక

జిల్లా	మొత్తం మండలాలు	వర్షాభావ మండలాలు
శ్రీకాకుళం	30	06
మన్యం	15	02
అల్లూరి	22	05
విశాఖ	11	02
అనకాపల్లి	24	10
కాకినాడ	21	15
కోనసీమ	22	19
తూర్పుగోదావరి	19	09
పశ్చిమగోదావరి	20	17
ఏలూరు	27	14
ఎన్‌టిఆర్	20	07
బాపట్ల	25	03
పల్నాడు	28	11
ప్రకాశం	38	19
నెల్లూరు	38	31
కర్నూలు	26	11
నంద్యాల	28	12
అనంతపురం	31	22
శ్రీసత్యసాయి	32	27
వైఎస్ఆర్	36	27
అన్నమయ్య	30	25
చిత్తూరు	31	10
తిరుపతి	34	19
రాష్ట్రం	**679**	**323**

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడు తున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..
స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

అనంతపురాన్ని కరువు జిల్లాగా ప్రకటించాలి

సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

అనంతపురాన్ని కరువు జిల్లాగా ప్రకటించాలని, సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ అనంతపురం టవర్‌క్లాక్ సర్కిల్ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ మాట్లాడుతూ.. వర్షాభావంతో ఈ ఖరీఫ్ సీజన్‌లో కేవలం 61 శాతం మాత్రమే పంటల సాగు జరిగిందన్నారు. వేరుశనగ, కంది, ఆముదం తదితర ప్రధాన పంటలు వర్షాల్లేక ఎండిపోతున్నాయని తెలిపారు. సాధారణ దిగుబడి కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.50 వేలు, పంట సాగు చేయని రైతులకు ఎకరాకు 30 వేలు, కార్మికులకు ఉపాధి హామీ పథకం ద్వారా అదనంగా వంద రోజులు పనులు కల్పించి ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

అనంతపురం టవర్‌క్లాక్ వద్ద నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

పట్టణాల్లో వలసలు పెరుగుతున్నందున ఉపాధి పనులను పట్టణాల్లో కూడా కల్పించాలని కోరారు. సాగునీటి ప్రాజెక్టులకు నిధుల కేటాయింపుల్లోనూ, పనులు పూర్తి చేయడంలోనూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తోందని విమర్శించారు. హెచ్ఎల్‌సి ఆధునికరణ పనులు మధ్యస్తంగా నిలిపివేయడం, నిర్వహణ లోపం వల్ల తుంగభద్ర నుంచి నీటిని తెచ్చుకునే పరిస్థితి లేదన్నారు. హంద్రీనీవా కాలువకు నీరు ఎప్పటి వరకు అందుతుందో స్పష్టంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అనంతపురాన్ని కరువు జిల్లాగా ప్రకటించి, అన్ని మండలాల్లో కరువు సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఓ.నల్లప్ప, జిల్లా నాయకులు ఎస్.నాగేంద్రకుమార్, వి.రామిరెడ్డి, ఆర్‌వి.నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే కేసులు : లోకేష్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఓటమి భయం పట్టుకుందని, అందుకే స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పేరుతో చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించారని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో ఆయన గురువారం విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఒక్క ఛాన్స్ అంటూ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చారని, ముఖ్యమంత్రి అయిన తర్వాత జగన్ తీసుకున్న తొలి నిర్ణయం కూడా విధ్వంసమేనన్నారు. ప్రజా వేదిక కూల్చేశారని తెలిపారు. చంద్రబాబును ఎలాగైనా జైలుకు పంపాలన్నదే జగన్ కోరిక అని అన్నారు. హత్యలు, అత్యాచారాలు చేసిన వైసిపి నాయకులపైనా, గంజాయి స్మగర్లపైనా ఎలాంటి కేసులు లేవని, ప్రజా సమస్యలపై పోరాడుతున్న టిడిపి, జనసేన నాయకులపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు.

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న లోకేష్

పుంగనూరులో చంద్రబాబు ప్రచారం చేస్తుంటే రాళ్లు రువ్వించారని, తిరిగి తమ కార్యకర్తలపైనే కేసులు పెట్టి 400 మందిని జైలులో పెట్టారన్నారు. ములాఖత్‌లో చంద్రబాబుతో మాట్లాడాక ప్రభుత్వ దమనకాండపై యుద్ధం ప్రకటించాలని నిర్ణయించామని చెప్పారు. 2024 ఎన్నికల్లో అందరం కలిసి పోరాడుతామని, త్వరలోనే జెఎసిని ప్రకటిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో హోం మంత్రిని ఇంటికే పరిమితం చేశారని, చంద్రబాబు భద్రత గురించి ఆమెకు ఏం తెలుస్తుంది? అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ మాట్లాడుతూ వ్యవస్థలను వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందన్నారు. రాష్ట్రంలో నియంత పాలన సాగుతుందా? అనే అనుమానం కలుగుతోందన్నారు. జగన్‌కు మతిస్థిమితం లేదని, రాష్ట్రంలో పాలనను గాలికొదిలేశారని విమర్శించారు. ఆయనకు ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

ఢిల్లీకి పయనం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. గురువారం సాయంత్రం టిడిపి ఎంపి రామ్మోహన్‌నాయుడుతో కలిసి రాజమండ్రి విమానాశ్రయం నుంచి సాయంత్రం 6:30 గంటలకు బయలుదేరారు. టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టు నేపథ్యంలో రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత విధానాలను, పరిస్థితులను జాతీయ స్థాయిలో లోకేష్ వివరిండంతోపాటు పలువురు కేంద్ర మంత్రులను, జాతీయ నాయకులను కలవనున్నట్లు తెలిసింది. అలాగే రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ పరిస్థితులు కొనసాగుతున్నాయని జాతీయ మీడియాకు వివరించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రాష్ట్ర పరిస్థితులు, కక్ష రాజకీయాలపై పార్లమెంటులోనూ చర్చించేలా ఎంపిలకు దిశానిర్దేశం చేయనున్నట్లు తెలిసింది. ఢిల్లీలో ఎంపిలు రామ్మోహన్‌నాయుడు, గల్లా జయదేవ్, రఘురామ కృష్ణరాజుతో కలిసి జాతీయ నాయకులను కలవనున్నట్లు సమాచారం.

చంద్రబాబు అవినీతిపై పవన్ స్పందించాలి

- మాజీ మంత్రి పేర్ని నాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అవినీతిపై పవన్‌కల్యాణ్ స్పందించాలని మాజీ మంత్రి పేర్ని నాని డిమాండ్ చేశారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజాధనాన్ని కొల్లగొట్టిన కేసులో జైలులో వున్న చంద్రబాబును కలిసేందుకు వెళ్లడమే తప్పయితే.. పవన్‌కల్యాణ్ ఓదార్చేందుకు వెళ్లి రాజకీయ బేరం మాట్లాడుకుని వచ్చారని విమర్శించారు. ప్రజాధనం దోచుకున్న చంద్రబాబును వెనకేసుకురావడమే జనసేన సిద్ధాంతమా? అని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో కేంద్ర ప్రభుత్వ విచారణ సంస్థలు కూడా విచారణ జరిపాయని అన్నారు. ఇడి, ఐటి నోటీసులు ఇచ్చినపుడు బిజెపితో సహవాసంలో వున్నా మోడీ, అమిత్‌షా వద్దకు వెళ్లి చంద్రబాబు అవినీతికి పాల్పడలేదని ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. పవన్‌కల్యాణ్‌కు బిజెపితో తాత్కాలిక పొత్తు మాత్రమేనని.. శాశ్వత పొత్తు టిడిపితోనేనని రుజువైందన్నారు.

వాస్తవాలను తొక్కేస్తున్నారు

టిడిపి నేత ధూళిపాళ్ల నరేంద్ర

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, సిఐడి డిజి సంజయ్ వాస్తవాలను తొక్కిపెడుతున్నారని టిడిపి నేత ధూళిపాళ్ల నరేంద్రకుమార్ విమర్శించారు. చంద్రబాబు ఇమేజ్‌ను దెబ్బతీయాలన్న పాలకుల కుట్రలో భాగంగానే హైదరాబాద్‌లో అసత్యాలు చెప్పుకొచ్చారని అన్నారు. టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. చంద్రబాబును అరెస్టుకు నిరసనగా యువత హైదరాబాద్‌లో నిరసన చేయడంతో రాష్ట్ర ప్రభుత్వానికి చెమటలు పట్టాయని అన్నారు. దీంతో పొన్నవోలు, సంజయ్‌ను అక్కడకు పంపించి మాట్లాడించారని విమర్శించారు. జిఓ 4పై సంజయ్ అసత్యాలు మాట్లాడారని విమర్శించారు. సంజయ్ ప్రభుత్వ అధికారా? వైసిపి కార్యకర్తా? అని ప్రశ్నించారు. జెపి పవర్ వెంచర్స్ సంస్థ ఇసుక తవ్వకాలు మరో సంస్థకు సబ్ కాంట్రాక్ట్ ఇస్తే జగన్ ప్రభుత్వానికి ఏం సంబంధమని మంత్రి పెద్దిరెడ్డి అన్నారని గుర్తుచేశారు. అలానే స్కిల్‌డెవలప్‌మెంట్ ప్రాజెక్టు భాగస్వామ్య సంస్థ జిఎస్‌టి చెల్లింపులు చేయకపోతే చంద్రబాబుకు ఏం సంబంధమని ప్రశ్నించారు.

సమస్యలు పరిష్కరించండి

- ఎపి గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

గ్రామ, వార్డు సచివాలయాల్లోని ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఎపి గ్రామ, వార్డు సచివాలయ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కోరింది. ఈ మేరకు గురువారం విజయవాడలోని గ్రామ, వార్డు సచివాలయాలశాఖ ప్రధాన కార్యాలయంలో డైరెక్టరు లక్ష్మీశాను కలిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ అబ్దుల్ రజాక్, నాయకులు గోపీచంద్, నవీన్‌తో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగుల సమస్యలను వివరించారు. సచివాలయ ఉద్యోగులకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. అలాగే యూనిఫామ్ రద్దు చేయాలని, సిమ్ కార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ట్రావెలింగ్ అలవెన్సులను ఇవ్వాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగులకు ఏజెన్సీ అలవెన్సులు ఇవ్వాలన్నారు. బదిలీలు జరిగిన సచివాలయ ఉద్యోగులకు రిలీవ్ ఆర్డర్లు వెంటనే ఇవ్వడంతోపాటు, జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే అర్హులకు ఉద్యోగోన్నతులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని లక్ష్మీశా హామీ ఇచ్చారు.

నారాయణ కేసులు 25కు వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

రాజధాని అమరావతి ప్రాంతంలో అసైన్డ్ భూముల కొనుగోలు వ్యవహారంపై మాజీ మంత్రి పి నారాయణ, ఇతరులపై 2020లో సిఐడి నమోదు చేసిన కేసును సవాల్ చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ ఈ నెల 25కు వాయిదా పడింది. ఇదే తరహాలోని పిటిషన్లను కూడా ఈ వ్యాజ్యంతో జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. పిటిషనర్లపై తొందరపాటు చర్యలు వద్దంటూ గతంలోని మధ్యంతర ఉత్తర్వులను మరోసారి పొడిగించింది. ఈ నెల 25న జరిగే విచారణలో ఇరుపక్షాలు వాదనలు వినిపించాలని ఉత్తర్వులు జారీ చేసింది.

పెయింట్స్ వ్యాపారంలోకి ఆదిత్యా బిర్లా గ్రూపు

హైదరాబాద్ : ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన గ్రాసిమ్ ఇండస్ట్రీస్ కొత్తగా పెయింట్స్ వ్యాపారంలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. 'బిర్లా ఓపస్' బ్రాండ్ పేరుతో వచ్చే మార్చి త్రైమాసికంలో మార్కెట్లోకి వస్తోన్నట్లు పేర్కొంది. అలంకరణ పెయింట్స్ విభాగంలో అధిక నాణ్యత ఉత్పత్తులను అందించనున్నామని ఆదిత్య బిర్లా గ్రూప్ ఛైర్మన్ కుమార్ మంగళం బిర్లా తెలిపారు. పెయింట్స్ రంగంలోకి ప్రవేశం ఒక వ్యూహాత్మక పోర్ట్‌ఫోలియో ఎంపికగా నిలుస్తుందన్నారు. ఈ వ్యాపారాన్ని ప్రారంభించటానికి గ్రాసిమ్ గతంలో రూ.10,000 కోట్ల పెట్టుబడి పెట్టనున్నట్లు ప్రకటించింది.

కార్పొరేట్ గుప్పెట్లో నిర్మాణ రంగం !

కార్మిక సంక్షేమాన్ని విస్మరిస్తున్న ప్రభుత్వాలు

సిడబ్ల్యుఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి జోసఫ్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నిర్మాణ రంగాన్ని కార్పొరేట్ కంపెనీలు తమ గుప్పెట్లో పెట్టుకున్నాయని సిడబ్ల్యుఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి యు.పి జోసఫ్ అన్నారు. అఖిల భారత భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సమాఖ్య (బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్స్ వర్కర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) జాతీయ సమావేశాలు నెల్లూరులో ప్రారంభమయ్యాయి. తొలిరోజైన గురువారం నగరంలోని విఆర్‌సి సెంటర్ నుంచి స్థానిక ముత్తుకూరు గేట్ సెంటర్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన బహిరంగ సభకు జోసఫ్ ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా, కార్మిక వర్గానికి వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. నిర్మాణానికి ఉపయోగపడే ఇసుక, స్టీల్, సిమెంట్, ధరలు విపరీతంగా పెరిగాయని,దీంతో నిర్మాణ రంగం కుదేలవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం కార్పొరేట్ కంపెనీల ఆదాయం కోసం మాత్రమే కేంద్రం పనిచేస్తోందని విమర్శించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కార్మిక చట్టాల మార్పు ఏ మాత్రమూ ఉపయోగపడడం లేదని విమర్శించారు. రాష్ట్రాలకు రావాల్సిన భవన నిర్మాణ సెస్ మొత్తం కేంద్రం తీసుకుంటోందని చెప్పారు. ఈ సెస్ ప్రభుత్వం ఇచ్చింది కాదని, భవన యజమానులు ఇచ్చిందని, ఇది కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలని చట్టం చెబుతుంటే కేంద్రం పక్కదారి పట్టిస్తోందని మండిపడ్డారు. దేశంలో ఒక్క కేరళ తప్ప, ఏ రాష్ట్రం కూడా భవన నిర్మాణ కార్మికుల కోసం సెస్ ఉపయోగించడం లేదన్నారు. కేరళలో వంద రూపాయల వసూళ్లలో 69 రూపాయలు నిర్మాణ రంగ కార్మికులు సంక్షేమానికి ఖర్చు పెడుతుందని వివరించారు. ఎపిలో కేవలం 20 రూపాయలు మాత్రమే ఖర్చుచేస్తున్నారని తెలిపారు. భవన, ట్రాన్స్‌పోర్టు, గ్రామీణ ప్రాంత కార్మికులు ఇబ్బందులు పరిష్కరించకుండా వారి మధ్య విభేదాలు సృష్టించి, మతోన్మోదాన్ని రెచ్చగొడుతున్నారని విమర్శించారు. హిందుత్వ అజెండాని ముందుకు తెస్తున్నారని, దీనిని కార్మికులు తిప్పికొట్టాలని కోరారు. పెట్రోల్, గ్యాస్, సబ్సిడీలు

బహిరంగ సభలో మాట్లాడుతున్న సిడబ్ల్యుఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి జోసఫ్

రద్దు చేసి, కార్పొరేట్ శక్తులకు ప్రయోజనం కలిగిస్తున్నాయని విమర్శించారు. ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని రూ.400 గ్యాస్ ధర తగ్గించారని, ఎన్నికల తరువాత మళ్లీ ధరలు పెరుగుతాయని చెప్పారు. దేశంలో బిజెపికి ప్రజలు పూర్తి అధికారం ఇవ్వలేదని గుర్తు చేశారు. ఇటీవల భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ మహా సభలు గౌహతిలో జరిగాయని, ప్రస్తుతం నెల్లూరులో నాలుగు రోజుల జాతీయ సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. నిర్మాణ రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి పోరాటాలు రూపొందిస్తామని చెప్పారు. ఆల్ ఇండియా భవన నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు ఎం.సాయిబాబు మాట్లాడుతూ.. కార్మికుల సంక్షేమాన్ని కేంద్రం గాలికి వదిలేసిందన్నారు. నిర్మాణ రంగం కుదేలవ్వడానికి కేంద్ర ప్రభుత్వ విధానాలు ఓ కారణమని తెలిపారు. రోజురోజుకూ ధరలు పెరుగుతున్నాయని, అందుకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగడం లేదన్నారు. ప్రమాదవశాత్తు నిర్మాణ కార్మికుడు మరణిస్తే అతని కుటుంబానికి ఎటువంటి రక్షణ లేదన్నారు. ఈ విధానాలన్నింటిపైనా కార్మికులు పోరాడాల్సిన అవసం ఉందని . ఈ సమావేశాల్లో భవిష్యత్తు కార్యాచరణను రూపొందిస్తామని తెలిపారు. సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ.. భవన నిర్మాణ కార్మికులు ఆంధ్రప్రదేశ్‌లో 50 లక్షల మంది ఉన్నారని, చట్ట ప్రకారం సెస్ ద్వారా వసూలైన ఎనిమిది వేల కోట్ల రూపాయలు సంక్షేమ బోర్డులో ఉన్నాయన్నారు. గడిచిన మూడు సంవత్సరాల నుంచి ఈ సంక్షేమ బోర్డు నుంచి కార్మికులకు చెల్లింపులు జరగడం లేదని తెలిపారు. ఆ సంక్షేమ బోర్డులో ఉన్న నగదును రాష్ట్ర ప్రభుత్వం దొడ్డిదారిన వినియోగించుకుంటోందనిచెప్పారు. భవన నిర్మాణ కార్మికులు అందరూ కలిసి ఐక్య పోరాటానికి సిద్ధం కావాలని కోరారు.ఎపి బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రమణరావు, ప్రధాన కార్యదర్శి ఆర్‌వి నరసింహారావు, నెల్లూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి చాంద్ బాషా, అల్లాడి గోపాల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్ కుమార్ అధ్యక్షత వహించారు.

సిపిఎం ఉక్కు రక్షణ బైకు యాత్ర పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

20 నుంచి ఉక్కు రక్షణ బైకు యాత్ర

- ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల్లో పర్యటన
- 29న బహిరంగ సభ

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)

వైజాగ్ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం సిపిఎం ఆధ్వర్యాన ఈ నెల 20 నుంచి 29వ తేదీ వరకూ ఉక్కు రక్షణ బైకు యాత్ర జరుగనుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం తెలిపారు. విశాఖలోని జివిఎంసి గాంధీ విగ్రహం నుంచి మొదలై ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల్లో సుమారు 1200 కిలో మీటర్లు సాగే ఈ బైకు యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను విశాఖలోని పార్టీ కార్యాలయంలో ఆయన గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లోకనాథం మీడియాతో మాట్లాడుతూ.. ఈ యాత్ర ఉత్తరాంధ్ర అంతటా సాగి 29న కూర్మన్నపాలెంలో స్టీల్‌ప్లాంట్ కార్మికులు చేపట్టిన నిరాహార దీక్ష శిబిరం వద్ద ముగుస్తుందని, ఆ రోజు సాయంత్రం 5 గంటలకు భారీ బహిరంగ సభ నిర్వహించనున్నామని తెలిపారు. బైకు యాత్ర ప్రారంభానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరవుతారన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. రాష్ట్రానికి ఉన్న ఏకైక భారీ పరిశ్రమ, ఉత్తరాంధ్రలో లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ప్రభుత్వరంగ సంస్థ విశాఖపట్నం స్టీల్‌ప్లాంటేనని గుర్తు చేశారు. దీనిని అమ్మేయాలని మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉత్తరాంధ్ర ప్రజలు సహించబోరన్నారు. 945 రోజులుగా ఉక్కు పరిరక్షణ కోసం ఆందోళనలు కొనసాగుతున్నా మోడీ సర్కారు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలైన వైసిపి, టిడిపి, జనసేనలు అవకాశవాదంతో వ్యవహరిస్తున్నాయని తెలిపారు. అధికార వైసిపి మొక్కుబడిగా అసెంబ్లీలో తీర్మానం చేసి చేతులు దులిపేసుకుందన్నారు. ప్రతిపక్ష టిడిపికి వైసిపిని విమర్శించడమే తప్ప బిజెపి ప్రభుత్వాన్ని పల్లెత్తు మాట అనడం లేదన్నారు. ఇక ప్రశ్నిస్తానని బయలుదేరిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ రాష్ట్రానికి ద్రోహం చేస్తున్న మోడీ ప్రభుత్వ పంచన చేరాడని విమర్శించారు. ఇదే అవకాశంగా బిజెపి సర్కారు ప్లాంట్‌ను నిర్వీర్యం చేస్తోందన్నారు. ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించడం లేదని, ఉత్పత్తికి అవరోధాలు సృష్టిస్తోందని, ప్లాంట్‌లో ఉద్యోగ ఖాళీలను నింపడం లేదని తెలిపారు. తాము చేపట్టే బైకు యాత్ర ప్రజల్లో చైతన్యం నింపుతుందన్నారు. పోస్టర్ ఆవిష్కరణలో సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, శ్రీకాకుళం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు పాల్గొన్నారు.

చంద్రబాబు బెయిల్ కేసు 20కి వాయిదా

ప్రజాశక్తి-అమరావతి

ఇరిగేషన్ ప్రాజెక్టుల సందర్శనకు వెళ్లేప్పుడు జరిగిన ఘటన నేపథ్యంలో అన్నమయ్య జిల్లా ముదివేడు పోలీసులు నమోదు చేసిన కేసులో ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ ఈ నెల 20కి వాయిదా పడింది. ఈ వ్యవహారంపై సమగ్ర వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని పోలీసులను ఆదేశించింది. ప్రతివాదులైన ముదివేడు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, అన్నమయ్య జిల్లా ఎస్‌పికి నోటీసులు జారీ చేస్తూ జస్టిస్ కె సురేష్‌రెడ్డి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ముదివేడు పోలీసులు తనపై కేసు (79/2023) నమోదుచేశారని, ఈ కేసులో బెయిల్ ఇవ్వాలని చంద్రబాబు పిటిషన్ దాఖలు చేశారు. ర్యాలీ నిర్వహించేందుకు పోలీసుల నుంచి ముందుగా అనుమతి తీసుకున్నామని, అంగళ్లు కూడలికి ర్యాలీ చేరుకోగానే అధికారపార్టీ వాళ్లు కాన్వాయిపై రాళ్లు వేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. వివరాలు సమర్పించేందుకు వారం రోజుల గడువు కావాలని పోలీసుల తరపున అదనపు పిపి దుష్యంత్ రెడ్డి కోరడంతో హైకోర్టు అనుమతినిచ్చింది.



చంద్రబాబును అరెస్టు చేసిన తీరును ఖండిస్తున్నాం : ఏచూరి

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అరెస్టు చేసిన తీరును ఖండిస్తున్నామని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తెలిపారు. గురువారం నాడిక్కడ సిపిఎం కేంద్ర కార్యాలయం వద్ద తనను కలిసిన మీడియాతో సీతారాం ఏచూరి మాట్లాడారు. 'మా పార్టీ... చంద్రబాబును ఏ రకంగా అరెస్టు చేశారో ఆ తీరును తీవ్రంగా ఖండించింది. ఇన్నేళ్లూ ఏమీ అనని వారు ఎలక్షన్స్ దగ్గర పడుతున్నాయి.. ఇంకా మూడు నెలలు ఉన్నాయన్నప్పుడు ఈ చర్యలు తీసుకున్నారు. కేసు మెరిట్స్ వేరే సంగతి, అరెస్టు చేసిన తీరు, అరెస్టు చేసే సమయాన్ని ప్రశ్నిస్తున్నాం. కేసులో 37 మంది ఉంటే ప్రత్యేకంగా చంద్రబాబును అరెస్టు చేశారు. ముఖ్యంగా ఆ తీరును ఖండిస్తున్నాం.' అని అన్నారు.

టిడిపితో కలిసే పోటీ

మొదటి పేజీ తరువాయి

సాక్షి మీడియా ఎందుకు బయటకు తీసుకురాలేదని ప్రశ్నించారు.

నేటి నుంచే ఉమ్మడి కార్యాచరణ

జనసేన, టిడిపిలు గురువారం నుంచే ఉమ్మడి కార్యాచరణతో ముందుకు సాగుతాయని తెలిపారు. ఉమ్మడి జెఎసి కమిటీ వేసి కార్యాచరణను ప్రకటిస్తామన్నారు. పోటీ చేసే అంశాన్ని కేంద్రానికి కూడా తెలియజేస్తామని తెలిపారు. ప్రస్తుతం ఐక్యంగా ఏం చేయాలో ఆలోచిస్తాం, ఎలా పోటీ చేయాలో త్వరలో నిర్ణయిస్తామని తెలిపారు. ఎన్ని సీట్లలో పోటీ చేయాలనేది ఎవరో చెప్పాల్సిన పనిలేదన్నారు. ములాఖత్‌లో చంద్రబాబు ఆరోగ్యం గురించి అడిగానని, ఈ పరిస్థితి రావడం తనకు బాధగా ఉందని తెలిపానన్నారు. గతంలో చంద్రబాబు చాలా సమస్యలు ఎదుర్కొన్న వ్యక్తి అని, అందుకే ఆయనకు భద్రత కావాలన్నారు. ఈ విషయాన్ని ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షా దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

బిజెపి దుర్మార్గాన్ని విస్మరించడం సరికాదు : రామకృష్ణ

వైసిపి అరాచక, దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా రాబోయే ఎన్నికల్లో టిడిపితో కలిసి పోరాడుతామని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ తెలిపారు. అయితే బిజెపి కూడా తమతో కలిసివస్తుందన్న పవన్ ఆకాంక్షను ఆయన ఖండించారు. రాష్ట్రానికి బిజెపి చేస్తున్న దుర్మార్గాన్ని విస్మరించడం సరికాదు అని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వ మద్దతుతోనే చంద్రబాబు అరెస్టు జరిగిందన్న విషయాన్ని గ్రహించాలన్నారు. ప్రతి అన్యాయ, అక్రమ ఘటన వెనుక కేంద్ర ప్రమేయం ఉందని విమర్శించారు. అమరావతి విధ్వంసం, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ, ప్రత్యేక హోదాతో సహా విభజన అంశాలు ఏ ఒక్కటీ అమలు కాకపోవడానికీ కేంద్రంతో వైసిపి కుమ్మక్కే కారణమని, అయినప్పటికీ వైసిపి ప్రభుత్వం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెట్టి కేంద్రం చేసే ప్రతి చట్టానికీ మద్దతిస్తుందన్న విషయాన్ని పవన్‌కల్యాణ్ గ్రహించాలన్నారు.

జాతీయ నాయకత్వం చూసుకుంటుంది : పురందేశ్వరి

పొత్తుల అంశం జాతీయ నాయకత్వం చూసుకుంటుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురంధేశ్వరి అన్నారు. ఈ మేరకు గురువారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో ఏ పార్టీతో పొత్తు పెట్టుకోవాలనే అంశంపై కేంద్ర నాయకత్వమే స్పష్టత ఇస్తుందనితెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో బిజెపి, టిడిపి, జనసేన పొత్తు ఉంటుందన్న అభిప్రాయాన్ని పవన్ కళ్యాణ్ వ్యక్తం చేశారని, దీనిపై మోడీ, జాతీయ అధ్యక్షులు నడ్డా నిర్ణయిస్తారని తెలిపారు. ప్రస్తుతానికి ఆంధ్రప్రదేశ్‌లో జనసేన పార్టీతో బిజెపి పొత్తు కొనసాగుతోందని పేర్కొన్నారు.

ఒక బోర్డు...ఒక రోడ్డు

- దొనకొండ వద్ద పరిశ్రమల కేంద్రం తీరు
- తొమ్మిదేళ్లగా పరిశ్రమల స్థాపన ఎండమావి

ప్రజాశక్తి - ఒంగోలు బ్యూరో

ఒక బోర్డు.. ఒక రోడ్డు.. దొనకొండ పరిశ్రమల కేంద్రంలో ఇప్పుడు ఇవే మిగిలాయి. ఇక్కడ పరిశ్రమల కేంద్రం ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వం ప్రకటించింది. ఇప్పటికే తొమ్మిదేళ్లు గడిచినా ఒక్కటంటే ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. ఒక్కటికీ ఉపాధి లభించలేదు. పరిశ్రమలు ఎండమావిగా మారాయి. ఇక్కడ రాజధాని పెట్టాలని శ్రీకృష్ణ కమిషన్ కూడా ఈ ప్రాంతంలో పర్యటించింది. రాజధానికి అనుకూలమంటూ సిఫార్సు కూడా చేసింది. అయితే అమరావతిని రాజధానిగా ప్రకటించిన తెలుగుదేశం ప్రభుత్వం దొనకొండను భారీ పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించింది. ఐదేళ్లు ప్రకటనలతోనే సరిపెట్టింది. అప్పుడు మంత్రిగా ఉన్న శిద్దారాఘవరావు ఇక్కడ పరిశ్రమల కోసం కొంత ప్రయత్నం చేశారు. కనీస సౌకర్యాల దిశగా ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. నీరు, కరెంటు ఏర్పాటు చేయడం, పరిశ్రమల ఏర్పాటుకు కంపెనీలతో ఒప్పందాలు, ప్రోత్సాహకాలు వంటివి ఏమీ లేవు. కొందరు ఇక్కడ పరిశ్రమలు పెట్టేందుకు ముందుకు వచ్చినా ఆచరణలో అవేవీ జరగలేదు. దీంతో దొనకొండ పరిశ్రమల కేంద్రం కాగితాలపైనే ఉంది. ప్రచారం తప్ప ఆచరణలో పరిశ్రమల స్థాపనకు ఒక్క అడుగు కూడా పడలేదు.

భారీగా ప్రభుత్వ భూములు

ఒక దొనకొండ మండలంలోనే అదీ రెండు మూడు గ్రామాల పరిధిలో 25 వేల ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇక్కడ పరిశ్రమలకు ఏటువంటి ఇబ్బందులు లేవు. గుంటూరు-గుంతకల్లు రైల్వేలైను, రెండు ప్రపంచ యుద్ధకాలం నాటి ఎయిర్‌పోర్టు కూడా ఉంది. పరిశ్రమలకు ముడిసరుకు తెచ్చుకోవడంతో పాటు ఉత్పత్తులు ఇక్కడి నుంచి సులువుగా తరలించడానికి అన్ని రకాలుగా రవాణా మార్గం ఉంది. ఇన్ని అనుకూలతలున్నా ఇక్కడ పరిశ్రమలపై కేంద్రం గానీ, రాష్ట్రం గానీ పెద్దగా దృష్టి పెట్టలేదు.

విదేశీ కంపెనీల ప్రతినిధులు వచ్చినా..

గత ప్రభుత్వ హయాంలో కొన్ని కంపెనీల ప్రతినిధులు ఇక్కడ భూములను చూసేందుకు వచ్చారు. హెలికాప్టర్ల విడిభాగాల తయారీ కేంద్రం పెడతామని ఉక్రెయిన్ దేశ ప్రతినిధులు విచ్చేశారు. వారికి అధికారులు దగ్గరుండి మరీ భూములను చూపించారు. మల్లంపేట, కొచ్చర్లకోట గ్రామాల్లో భూములను చూసి వెళ్లారు. అయితే ఆ కంపెనీతో ఒప్పందాలు గానీ, చర్చలు గానీ మళ్లీ జరపలేదు. రుద్రసముద్రం వద్ద ప్రభుత్వ రంగంలోనే 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ తయారీ కేంద్రాన్ని పెట్టాలని నిర్ణయించారు. ఇందుకోసం రెండు వేల ఎకరాల భూమి కేటాయించాలని నిర్ణయించారు. అయితే భూపట్టాలు ఇవ్వకపోయినా ఎప్పటి నుంచో ఖాళీగా ఉన్న ఈ భూములను సాగు చేసుకుంటున్న రైతులు అడ్డుకున్నారు. వారికి ఏదో రూపంలో కొంత సాయం చేసి ఒప్పించే చర్యలు తీసుకోలేదు. దీంతో సోలార్ పరిశ్రమ కూడా అటకెక్కింది.

43 ఎకరాల్లో ఎపిఐఐసి ప్లాట్లు

ఇక్కడ మొత్తం 25 వేల ఎకరాల్లో ప్రభుత్వ భూములున్నాయి. ఎపిఐఐసికి 1450 ఎకరాలు అప్పటి ప్రభుత్వం అప్పగించింది. ఈ భూముల్లో కేవలం 43 ఎకరాల్లో ఒక రోడ్డు వేశారు. కొన్ని అడ్డరోడ్లు వేసి ప్లాట్లుగా విభజించారు. చిన్నచిన్న పరిశ్రమలు ఎవరైనా పెట్టుకునేందుకు ముందుకు వస్తే వాటిని కేటాయిస్తామని అధికారులు చెప్పారు. గ్యాస్ సిలిండర్ల తయారుచేసేందుకు ఓ కంపెనీ రాగా.. వీరికి 45 ఎకరాలు కేటాయించారు. ఈ భూముల చదునుచేసే కార్యక్రమం చేపట్టారు. అంతటితో వదిలేశారు. గ్యాస్ సిలిండర్ల తయారీ పరిశ్రమ కూడా రాలేదు. వైసిపి ప్రభుత్వం వచ్చాక దొనకొండ సంగతే మరిచింది. దీనిపై చర్చ ముందుకు వస్తే తామేమీ అక్కడ పరిశ్రమలు పెడతామని ఎన్నికల్లో చెప్పలేదని వైసిపి నేతలు అంటున్నారు. అసెంబ్లీలో దర్శి ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ కూడా దీనిపై మాట్లాడారు. దొనకొండను పరిశ్రమల కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. ప్రభుత్వం నుంచి ఆశించిన స్పందన రాలేదు. దీంతో ఆయన కూడా మనకెందుకులే అన్నట్లుగా వదిలేశారు.

భూస్వాధీన పోరాటంలో భాగంలో కంపచెట్లను తొలగిస్తున్న పేదలు, నాయకులు

కోడూరులో భూస్వాధీనం పోరాటం

ప్రజాశక్తి-చిలమత్తూరు (సత్యసాయి జిల్లా)

శ్రీ సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండలం కోడూరులో పేదలు భూ స్వాధీన పోరాటం నిర్వహించారు. సర్వే నంబర్ 805లో ఎర్రజెండాలు పాతి, గుడిసెలు వేసుకుని ఆందోళన నిర్వహించారు. సిపిఎం ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమం నిర్వహించారు. వీరికి వ్యవసాయ కార్మిక సంఘం, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ పోరాటంలో పాల్గొన్న సిపిఎం రాష్ట్ర నాయకులు ఓ.నల్లప్ప మాట్లాడుతూ.. చిలమత్తూరు మండల పరిధిలో దాదాపు 250 మంది మూడేళ్ల క్రితం కోడూరు వద్ద ముద్దపల్లి సమీపంలో ప్రభుత్వ ఇళ్ల స్థలాలను కేటాయించలేదని, తర్వాత లాలేపల్లి క్రాస్ వద్ద 805 సర్వే నంబర్‌లో స్థలాలు ఇస్తామని చెప్పారన్నారు. ఈ స్థలాలు అన్నీ విలువైనవన్న భావనతో ప్రభుత్వ వాటిని రద్దు చేయడం, కొత్తవాటిని ఇస్తామని చెప్పడం పరిపాటిగా మారిందని విమర్శించారు. పేదలకు కేటాయించిన ప్రదేశంలో ఇళ్ల స్థలాలు ఇవ్వకూడదని ఏ చట్టంలో రాశారో స్పష్టం చేయాలని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చేంత వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని హెచ్చరించారు. ఆందోళన నిర్వహిస్తున్న ప్రాంతానికి తహశీల్దార్ నాగరాజు, ఎస్ఐ శ్రీనివాసులు తన సిబ్బందితో చేరుకున్నారు. పేదలు, సిపిఎం నాయకులతో మాట్లాడారు. కోర్టు పరిధిలో ఉంది ఎంత కాలం తమను మోసం చేస్తారంటూ పేదలు నిలదీయడంతో వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. గురువారం రాత్రి వరకు దాదాపు 250 కుటుంబాలు చిన్నారులతో పాటు గుడిసెల్లోనే ఉన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్, వెంకటేష్, నల్ల లక్ష్మినారాయణ, పేదలు పాల్గొన్నారు.

తిరుపతిలో డబుల్ డెక్కర్ బస్సు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

తిరుపతిలో డబుల్ డెక్కర్ బస్సు అందుబాటులోకి వచ్చింది. ఇండియన్ మేడ్ ఫుల్ ఎలక్ట్రికల్ డబుల్ డెక్కర్ బస్సు గురువారం తిరుపతికి చేరుకుంది. తాతయ్య గుంట గంగమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నగర డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డి మాట్లాడుతూ..భవిష్యత్‌లో మరిన్ని డబుల్ డెక్కర్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. ఏడాదిన్నర కిందట ఆటోలు తిరగడమే కష్టంగా మారిన ఇరుకైన రోడ్లను ఈ రోజు డబుల్ డెక్కర్ బస్సులు తిరిగే స్థాయికి విస్తరించామని తెలిపారు. 18 మాస్టర్ రోడ్లను, పెద్దఎత్తున ఫ్లైఓవర్లను నిర్మిస్తున్నామన్నారు. ప్రయోగాత్మకంగా ఒక బస్సును అందుబాటులోకి తెచ్చామని, భవిష్యత్‌లో మరిన్ని డబుల్ డెక్కర్ బస్సులను తీసుకొచ్చే అంశాన్ని నగర పాలక సంస్థ పరిశీలిస్తుందని చెప్పారు. ఈ బస్సును ఆర్‌టిసి అధికారులకు అప్పజెప్పారు.

ఆంధ్రా తిలక్ గాడిచర్ల

- గవర్నర్ అబ్దుల్ నజీర్
- బుద్ధప్రసాద్‌కు గాడిచర్ల ఫౌండేషన్ అవార్డు బహూకరణ

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్

మండలి బుద్ధప్రసాద్‌కు గాడిచర్ల అవార్డును బహూకరిస్తున్న గవర్నర్

వందేమాతరం ఉద్యమంలో చురుగ్గా పాల్గొనడంతో గాడిచర్ల హరిసర్వోత్తమరావు ఆంధ్రా బాలగంగాధర్ తిలక్‌గా పేరు గడించారని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ శ్లాఘించారు. గ్రంథాలయ ఉద్యమ పితామహులు గాడిచర్ల హరిసర్వోత్తమరావు 140వ జయంతి ఉత్సవాలను కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని కృష్ణా విశ్వవిద్యాలయంలో గాడిచర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జాతీయతావాదిగా, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులుగా, సంఘసంస్కర్తగా, బహుభాషా కోవిదుడుగా, పాత్రికేయుడుగా, కవిగా, నాటక రచయితగా, రాజకీయవేత్తగా బహుముఖ పాత్ర పోషించిన మహోన్నత వ్యక్తి గాడిచర్ల అని కొనియాడారు. మహాత్మ గాంధీ స్థిరమైన అనుచరులుగా స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. 1908లో పూనాలో బాలగంగాధర్ తిలక్ అరెస్ట్ అయిన సమయంలోనే బందరులో గాడిచర్ల అరెస్టు కావడంతో ఆంధ్ర తిలక్‌గా పేరొందారని అన్నారు. స్వరాజ్య వారపత్రిక నిర్వహించడమే కాకుండా, ఆంధ్ర పత్రిక తొలి ఎడిటర్‌గా సేవలు అందించారని వివరించారు. యంగ్ ఇండియా పత్రికలో ప్రచురితమైన ఒక వ్యాసంలో హరి సర్వోత్తమరావును మహాత్మ గాంధీ ధైర్యశాలిగా కీర్తించారన్నారు. స్వరాజ్య పార్టీ నుండి మద్రాస్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు కర్నూలు జిల్లా నుండి ఎన్నికయ్యారని తెలిపారు. అనంతరం తెలుగు భాష అభివృద్ధికి చేస్తున్న కృషికిగానూ మాజీ ఉపసభాపతి, తెలుగు భాషా సంఘం మాజీ అధ్యక్షులు మండలి బుద్ధ ప్రసాద్‌కు గవర్నర్ అబ్దుల్ నజీర్ గాడిచర్ల హరిసర్వోత్తమరావు అవార్డును బహూకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యా మండలి అధ్యక్షులు ఆచార్య కె.హేమచంద్రారెడ్డి, గాడిచర్ల ఫౌండేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కె.చంద్రశేఖర కల్కురా, రావి శారద, కృష్ణా యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి, తదితరులు పాల్గొన్నారు.

మాది ఒకే జెండా

- విద్యుత్, అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

'ఎన్ని జెండాలు కలిసొచ్చినా మాది ఒకే జెండా' అని విద్యుత్, అటవీ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. సాగునీటి, వ్యవసాయ సలహా మండలి సమావేశంలో పాల్గొనేందుకు గురువారం అనంతపురానికి వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. బాలకృష్ణ, ఆయన అల్లుడు కలిసొచ్చినా తమ విజయాన్ని ఆపలేరని చెప్పారు. జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ మొన్నటి వరకు బిజెపి అన్నారని, ఇప్పుడు బిజెపి సరిగా స్పందించడం లేదని టిడిపితో ఉంటానని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలోనే అన్ని జెండాలకూ ఎదురెళ్లి గెలుపొందామని చెప్పారు. వచ్చే ఎన్నికల్లోనూ మాది ఒకే జెండా అని చెప్పారు. తమ విజయాన్ని ఎవ్వరూ అడ్డుకోలేరని తెలిపారు.

మాస్టర్ కార్డ్ ఇండియా బాస్‌గా ఎస్‌బిఐ మాజీ చైర్మన్

న్యూఢిల్లీ : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాజీ చైర్మన్ రజ్నీష్ కుమార్ ప్రముఖ చెల్లింపుల టెక్నలాజీ కంపెనీ మాస్టర్ కార్డ్ ఇండియా చైర్మన్‌గా నియమితులయ్యారు. నాలుగు దశాబ్దాల పాటు బ్యాంకింగ్ రంగంలో అనుభవం కలిగిన రజ్నీష్.. ఎస్‌బిఐలో మూడేళ్ల పాటు చైర్మన్‌గా ఉన్నారు. ఎస్‌బిఐ మొబైల్ యాప్ యోనో రూపకల్పన, ఆదరణలో ఆయన కీలక పాత్ర పోషించారు.

వంశధార ఉధృతి

- మొదటి ప్రమాద హెచ్చరిక జారీ

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

ఉధృతంగా ప్రవహిస్తున్న వంశధార

ఒడిశాలో కురుస్తున్న భారీ వర్షాలకు వంశధార ఉధృతంగా ప్రవహిస్తోంది. ఉదయం ఆరు గంటల నుంచి క్రమేణా నీటి ప్రవాహం పెరిగి ఉదయం 11 గంటల ప్రాంతంలో 25 వేల క్యూసెక్కులకు చేరింది. 11.30 గంటలకు ఒక్కసారిగా 40 వేల క్యూసెక్కులు దాటిపోవడంతో అధికారులు ఒకటో నంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. సాయంత్రం ఆరు గంటల సమయానికి ఇన్‌ఫ్లో 73,770 క్యూసెక్కులు ఉండగా ఔట్‌ఫ్లో 68,882 క్యూసెక్కులు ఉంది. ఒడిశా రాష్ట్రం గజపతి జిల్లా కాశీనగరం నుండి నీటి ప్రవాహం అధికంగా ఉన్నందున వంశధార నదిలో నీరు మరింత పెరిగే అవకాశం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వరద ప్రవాహం 80 వేల క్యూసెక్కులు దాటితే రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేయాల్సి రావొచ్చని అధికారులు చెబుతున్నారు. వంశధార ప్రాజెక్టు సర్కిల్ ఇఇ డిఎస్ ప్రదీప్ హిరమండలం మండలం గొట్టా బ్యారేజీ వద్దకు చేరుకుని పరిస్థితిని సమీక్షించి ఒడిశా అధికారులతో మాట్లాడారు. కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లా అధికారులను అప్రమత్తం చేశారు. కొత్తూరు, భామిని, హిరమండలం, ఎల్.ఎన్.పేట, సరుబుజ్జిలి, పోలాకి, ఆమదాలవలస, జలుమూరు, నరసన్నపేట మండల తహశీల్దార్లు వారి పరిధిలోని ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. వరద నేపథ్యంలో కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేశారు.

ఏడాది తరువాత గిరిజనాభివృద్ధిపై 21న సమీక్ష

ప్రజాశక్తి ప్రత్యేక ప్రతినిధి - అమరావతి

దాదాపుగా ఏడాది తరువాత గిరిజనాభివృద్ధిపై కీలక సమావేశాన్ని నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. షెడ్యూల్ కేస్ట్ కాంపోనెంట్ (ఎస్‌టిసి) ద్వారా అమలు జరుగుతున్న కార్యక్రమాలపై ఈ భేటీలో చర్చించనున్నారు. గతంలో షెడ్యూల్ కేస్ట్ సబ్ ప్లాన్ పేరుతో ఉన్న ఈ విధానాన్ని ఎస్‌టిసిగా మార్చిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన నోడల్ ఏజెన్సీ సమావేశాన్ని ఈ నెల 21వ తేదీన నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశంలోగత నోడల్ ఏజెన్సీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుపై చర్చించనున్నారు . 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గిరిజనులకు సంబంధించిన పథకాలను పనుల వారీగా, పథకం వారీగా సమీక్షిస్తారు. ఈ సమావేశానికి సంబంధించిన శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, ఇతర శాఖాధిపతులు కూడా హాజరు కావాలని సర్క్యులర్ జారీ చేశారు.

రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికలు ఈ నెల 30న జరగనున్నాయి. ప్రస్తుత కార్యవర్గం కాల వ్యవధి అక్టోబరు 2తో ముగియనుంది. దీంతో నూతన కార్యవర్గం ఎన్నికకు షెడ్యూల్‌ను ఎన్నికల అధికారి పివి కృష్ణారావు గురువారం విడుదల చేశారు. విజయవాడ రెవెన్యూ భవన్‌లో ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. అక్టోబరు 2న జరిగే రాష్ట్ర రెవెన్యూ కౌన్సిల్ మహా సభలను విజయవంతం చేయాలని అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.

కొత్త రేంజ్ రోవర్ వెలార్ విడుదల

- ధర రూ.94 లక్షలు

న్యూఢిల్లీ : జెఎల్‌ఆర్ ఇండియా మార్కెట్లోకి కొత్త రేంజ్ రోవర్ వెలార్‌ను విడుదల చేసింది. రెండు లీటర్ల ఇంజిన్ సామర్థ్యం కలిగిన దీని ప్రారంభ ధరను రూ.94.3 లక్షలుగా నిర్ణయించింది. రోవర్ వెలార్ ఆధునిక విలాసానికి ఒక విలక్షణమైన విధానాన్ని అందిస్తుందని జెఎల్‌ఆర్ ఇండియా ఎండి రాజన్ అంబా తెలిపారు."న్యూ రేంజ్ రోవర్ వెలార్ అనేది మా వివేకం గల క్లయింట్‌ల అభిరుచులను తీర్చడం కోసం జాగ్రత్తగా రూపొందించబడింది. భారతదేశంలో విలాసవంతమైన ప్రయాణాల కోసం ప్రయాణాలను పెంచడానికి సిద్ధంగా ఉంది. ఆధునిక లగ్జరీపై మా దృష్టితో దాని తాజా సాంకేతికత, సరళమైన డిజైన్ సజావుగా కలిసిపోతుంది" అని రాజన్ పేర్కొన్నారు. ఈ వాహనం దేశంలోని 21 నగరాల్లోని తమ డీలర్‌షిప్‌ల వద్ద అందుబాటులో ఉంటుందన్నారు.

గూగుల్‌లో మళ్లీ తొలగింపులు

వాషింగ్టన్ : గూగుల్ మాతృసంస్థ అల్ఫాబెట్ మరోమారు ఉద్యోగుల తొలగింపునకు పాల్పడింది. ఆర్థిక మాంద్యం భయాలతో ఉద్వాసనలు కొనసాగుతున్నాయి. నియామకాల విభాగంలోని వందలాది మందిపై వేటు వేసింది. వీరిలో చాలా మంది గ్లోబల్ రిక్రూట్‌మెంట్ బృందం నుంచి ఉన్నారని రాయిటర్స్ వెల్లడించింది. కొత్తగా నియామకాలను కూడా తగ్గించినట్లు పేర్కొంది. ఉద్వాసనకు గురైన ఉద్యోగులకు ఇ-మెయిల్ ద్వారా సమాచారం ఇచ్చినట్లు తెలిపింది. అల్ఫాబెట్ ప్రస్తుత ఏడాదిలో ఇప్పటి వరకు దాదాపు 12 వేల మంది లేదా 6 శాతం మంది ఉద్యోగులను ఇంటికి పంపించింది.

ర్యాలీని అడ్డుకుంటుటున్న పోలీసులు

నాయకులను బలవంతంగా అరెస్టు చేస్తున్న పోలీసులు

'రాయబార ర్యాలీ' అడ్డగింత

- పలువురు భవన నిర్మాణ కార్మికుల అరెస్టు, విడుదల

ప్రజాశక్తి- తుని(కాకినాడ జిల్లా)

సంక్షేమం పథకాలను పునరుద్ధరించాలని, 2019 నుంచి పెండింగులో ఉన్న క్లెయిమ్‌లు పరిష్కరించాలని కోరుతూ భవన నిర్మాణ కార్మికులు చేపట్టిన రాయబార ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కాకినాడ జిల్లా తునిలో రాజా గ్రౌండ్ నుంచి మంత్రి దాడిశెట్టి రాజా ఇంటికి వరకు భవన నిర్మాణ కార్మికులు ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీని పోలీసులు ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. పలువురు సిఐటియు, భవన నిర్మాణ సంఘం కార్మికులను అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కొంత మందిని ముందస్తుగా గృహనిర్బంధం చేశారు. కాకినాడ జిల్లా నలుమూలల నుంచి తునికి బయలుదేరిన భవన నిర్మాణ రంగ కార్మికులను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసుల వలయాన్ని ఛేదించుకుని తుని రాజా గ్రౌండ్ వద్దకు చేరుకున్న కార్మికులు ర్యాలీగా మంత్రి దాడిశెట్టి రాజా ఇంటికి బయలుదేరడంతో సిఐ సన్యాసిరావు ఆధ్వర్యంలో పోలీసులు లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టేందుకు ప్రయత్నించారు. పోలీసులను తోసుకుంటూ మంత్రి ఇంటికి వెళ్లేందుకు ప్రయత్నించగా అరెస్టులు చేసి తుని టౌన్, రూరల్, కోటనందూరు, తొండంగి పోలీస్‌స్టేషన్లకు తరలించారు. సంక్షేమం పథకాలను పునరుద్ధరించాలని, పెండింగులో ఉన్న క్లెయిమ్‌లు పరిష్కరించాలని, ఇతర రాష్ట్రాల్లో అమలుచేస్తున్న అన్ని పథకాలను అమలు చేయాలని నినదించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జీ, నాయకులు షేక్ పద్మ, భవన నిర్మాణ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రొంగల ఈశ్వరరావు, నాయకులు దారపురెడ్డి క్రాంతి, మేడిశెట్టి వెంకటరమణ, మాగాపు నాగు తదితరులను పోలీస్ స్టేషన్లకు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. పిఠాపురంలో సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు కరణం విశ్వనాథం, కుంచె చిన్న గృహనిర్బంధం చేశారు. పలువురు నాయకులను అరెస్టు చేశారు.

కేంద్రానికి ఎల్ఐసి రూ.1831 కోట్ల డివిడెండ్

- మంత్రి సీతారామన్‌కు అందించిన సంస్థ

న్యూఢిల్లీ : దేశంలోనే దిగ్గజ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) కేంద్ర ప్రభుత్వానికి రూ.1831.09 కోట్ల డివిడెండ్‌ను ప్రకటించింది. ఈ మొత్తానికి విలువ చేసే చెక్కును గురువారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు ఎల్ఐసి ఉన్నతాధికారులు అందించారు. మంత్రిని కలిసిన వారిలో ఎల్ఐసి మేనేజింగ్ డైరెక్టర్లు ఎం జగన్నాథ్, తబ్లేష్ పాండే, సత్‌పాల్ బానూ, ఆర్ దొరైస్వామీ, నార్తర్న్ జోన్ జిఎం జిపిఎస్ బజాజ్, ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి ఎంపి తంగారియా ఉన్నారు. కేంద్రానికి ఈ మొత్తం డివిడెండ్ అందించడానికి ఆగస్టు 22న ఎల్ఐసి వార్షిక సాధారణ సమావేశంలో వాటాదారులు ఆమోదం తెలిపారని ఆ సంస్థ పేర్కొంది. 1956లో రూ.5 కోట్ల మూలధనంతో సంస్థ ప్రస్థానం మొదలయ్యిందని ఎల్ఐసి గుర్తు చేసింది. 2023 మార్చి ముగింపు నాటికి రూ.45,50,571.73 కోట్ల ఆస్తులకు చేరిందని పేర్కొంది. గడిచిన రెండు దశాబ్దాలుగా అనేక ప్రయివేటు రంగ బీమా సంస్థలు వచ్చినప్పటికీ.. ఇప్పటికీ ఎల్ఐసినే మార్కెట్ లీడర్‌గా ఉందని తెలిపింది.

20న కళామందిర్ ఐపిఒ

- ఇష్యూ ధరల శ్రేణి రూ.201-222

హైదరాబాద్ : సాయి సిల్క్స్ (కళామందిర్) అక్టోబర్ 20న ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపిఒ)కు రానుంది. ఈ ఇష్యూ ద్వారా రూ.1,201 కోట్ల నిధులను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. రూ.2 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ ధరల శ్రేణిని రూ.210-222గా నిర్ణయించింది. సెప్టెంబర్ 22న ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ ముగిస్తుందని ఆ సంస్థ వ్యవస్థాపకులు, ఎండి ప్రసాద్ చాలవాడి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ భరద్వాజ్ రాచమడుగు తెలిపారు. గురువారం వారు వర్చ్యువల్‌గా మీడియాతో మాట్లాడుతూ.. కనీసం 67 (ఒక లాట్) షేర్లకు బిడ్లు దాఖలు చేయాల్సి ఉంటుందన్నారు. పబ్లిక్ ఇష్యూలో ఉన్న షేర్లలో సగానికి పైగా 'అర్హతగల సంస్థాగత మదుపర్ల క్యూఐబిల కోసం కేటాయించామన్నారు. మరో 15 శాతం సంస్థాగతయేతర మదుపర్లకు, 35 శాతం రిటైల్ మదుపర్లకు రిజర్వ్ చేసినట్లు వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తోన్న ఈ గ్రూపులో కళామందిర్, వరమహాలక్ష్మీ సిల్క్స్, కెఎల్‌ఎం ఫ్యాషన్ మాల్ తదితర 54 స్టోర్లను కలిగి ఉంది.

ఎన్‌బిఎఫ్‌సిల్లో ఎల్ఐసి హౌజింగ్ ఫైనాన్స్ టాప్

న్యూఢిల్లీ : రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) తాజాగా బ్యాంకింగేతర విత్త సంస్థ (ఎన్‌బిఎఫ్‌సి)ల విభజనలో ఎల్ఐసి సబ్సిడరీ సంస్థ ఎల్ఐసి హౌజింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎల్ఐసిహెచ్ఎఫ్ఎల్) టాప్‌లో ఉంది. ఎగువ స్థాయి (అప్పర్ లేయర్) ఎన్‌బిఎఫ్‌సిలుగా 15 సంస్థలను ఆర్‌బిఐ గుర్తించింది. బడా ఎన్‌బిఎఫ్‌సిల జాబితాలో ఎల్ఐసి హౌజింగ్ ఫైనాన్స్ అగ్రస్థానంలో ఉంది. ఆ తర్వాత స్థానాల్లో బజాజ్ ఫైనాన్స్, శ్రీరామ్ ఫైనాన్స్, టాటా సన్స్, ఎల్‌అండ్‌టి ఫైనాన్స్ కంపెనీలున్నాయి. ఎన్‌బిఎఫ్‌సిలకు సంబంధించి 2021 అక్టోబర్ నాలుగు కేటగిరీలుగా, వివిధ దశల నియంత్రణ విధానాన్ని ఆర్‌బిఐ ప్రవేశపెట్టింది. ఆర్థిక వ్యవస్థలో రిస్కును తగ్గించడానికి.. వీటిపై అధికంగా నిఘా ఉంచడానికి ఈ విధానాన్ని అవలంబిస్తుంది. ఈ క్రమంలోనే అగ్రశ్రేణి, అప్పర్ లేయర్, మిడిల్ లేయర్, బేస్ లేయర్ అని ఎన్‌బిఎఫ్‌సిలను విభజించింది.

IFC Imax Fertilizers & Chemicals Pvt. Ltd.,

In Pursuance to the order No. 2900 (E) dated 24th October 2015, Issued by Department of Agriculture and Co-operation. Ministry of Agriculture. govt. of India. **Imax Fertilizers & Chemicals Pvt. Ltd.** hereby notifies that it intends to introduce and sell commercially its new 100 Percent water Soluble mixture of fertilizers as per the specifications given below.

List of the Products

100% Water soluble mixture fertilizers

S.No.	BRAND/TRADE NAME	PRODUCT COMPOSITION	
1	Imax	19:19:19	NPK
2	Imax	20:20:20	NPK
3	Imax	13:40:13	NPK
4	Imax	16:08:24	NPK
5	Imax	15:15:30	NPK
6	Imax	20:10:10	NPK
7	Imax	12:30:15	NPK
8	Imax	28:28:00	NPK
9	Imax	00:60:20	NPK
10	Imax	12:36:12	NPK
11	Imax ISOL Grade-1	21:12:16:02	NPKS
12	Imax ISOL Grade-2	14:05:32:02	NPKS
13	Imax ISOL Flower Plus	09:27:18:7.5	NPKS
14	Imax ISTAR	12:00:35:01:03	NPK Zn B
15	Icon TOP	15:25:10:08	NPKS
16	Imax ISOL Grade-3	16:08:34:02	NPKS
17	Icon	08:14:27:04	NPKS
18	Imax	10:28:16:03:02	NPK Mg OS
19	Imax ISOL Fruit Special	00:44:29:02	NPKS

In all grades mentioned above. (A) Moisture is Maximum 0.5 per cent. By Weight, (B) Total Chloride is less than 0.5 percent. By weight, (e) Matter insoluble in water is less than 0.5 per cent. By weight, (f) Lead is less than 0.003 per Cent. By weight, (g) Cadmium is less 0.0025 per cent. By weight, (h) Arsenic is less than 0.01 per cent By weight.

Regd. Corp. Office & Sale Point
#E-18, Industrial Estate, CTM Road, Madanapalli, Annamayya Dist - 517 325.A.P. India. Ph : 9440435252
email : info@imaxfertilizersandchemicals.com
Visit us : www.imaxfertilizersandchemicals.com

ఫారం బి
బహిరంగ ప్రకటన
(ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డు ఆఫ్ ఇండియా
(లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 12)

న్యూక్లియస్ శాటిలైట్ కమ్యూనికేషన్ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వాటాదారులు శ్రద్ధ వహించుట కొరకు

క్ర.సం.	వివరాలు	వివరాలు
1.	కార్పొరేట్ డెటార్ పేరు	**న్యూక్లియస్ శాటిలైట్ కమ్యూనికేషన్ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్**
2.	కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేది	11/06/1997
3.	కార్పొరేట్ డెటార్ క్రింద ఇన్‌కార్పొరేటెడ్/ నమోదిత అథారిటీ	రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్-చెన్నై
4.	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నెంబరు /లిమిటెడ్ లయబిలిటీ గుర్తింపు నెంబరు	U74999TN1997PTC038400
5.	కార్పొరేట్ డెటార్ యొక్క నమోదిత కార్యాలయం & ప్రధాన కార్యాలయం (ఏదైనా) చిరునామా	రిజిష్టర్డు ఆఫీసు: నెం.11, ఇందిరా ఫౌండేషన్, క్రిష్ణమ్మ రోడ్, నుంగంబక్కం, చెన్నై-600034 ఫ్యాక్టరీ చిరునామా: నెం.465, సిట్రస్ డ్రైవ్, శ్రీసిటీ, మోపురుపల్లి, వరదయ్యపాలెం, చిత్తూరు, ఆంధ్రప్రదేశ్-517541
6.	ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ యొక్క ముగింపు తేది	11.07.2023 (తేది.13.06.2023నాటి ఉత్తర్వు ఆధారంగా గౌరవ ఎన్సీఎల్టీచే మంజూరైన పొడగించిన సిఐఆర్‌పి కాలవ్యవధి ముగింపు)
7.	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి లిక్విడేషన్ ప్రారంభ తేది	12.09.2023 (ఉత్తర్వు కాపీ 14.09.2023న ఎన్సీఎల్టీ పోర్టల్‌లో అందుబాటులోఉంది)
8.	లిక్విడేటర్‌గా వ్యవహరిసుతన్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ యొక్క పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు.	శ్రీ.రామక్రిష్ణన్ సదాశివన్ IBBI/IPA-001/IP-P00108/2017-18/10215 06.11.2023 వరకు చెల్లుతుంది
9.	బోర్డులో నమోదు చేయబడినట్లుగా లిక్విడేటర్ చిరునామా మరియు ఇ-మెయిల్	లిక్విడేటర్ చిరునామా: న్యూ నెం.28, పాత నెం.22, మోనోడ్ స్ట్రీట్, పురాసవల్కమ్, చెన్నై-600007 Reg mail ID - sadasivanr@gmail.com
10.	లిక్విడేటర్‌తో సంప్రదించుటకు ఉపయోగించు చిరునామా మరియు ఇ-మెయిల్	సంప్రదించు చిరునామా: న్యూ నెం.28, పాత నెం.22, మోనోడ్ స్ట్రీట్, పురాసవల్కమ్, చెన్నై-600007 Reg mail ID : nucleussatellitecomm@gmail.com
11.	క్లెయింలు దాఖలుచేయుటకు ఆఖరి తేది	12/10/2023

ఇందుమూలముగా ప్రకటన ఇవ్వడమేమనగా **12.09.2023**న **న్యూక్లియస్ శాటిలైట్ కమ్యూనికేషన్ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్** యొక్క లిక్విడేషన్ ప్రారంభమైనదిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, చెన్నై బెంచ్ వారు ఆదేశించింది. ఉత్తర్వు కాపీ 14.09.2023న ఎన్సీఎల్టీ పోర్టల్‌లో అందుబాటులో కలవు) .

న్యూక్లియస్ శాటిలైట్ కమ్యూనికేషన్ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్ యొక్క వాటాదారులను వారి క్లెయింల ధృవీకరణలు 12-10-2023న లేదా ముందుగా ఐటం నెం.10కి ఎదురుగా పేర్కొన్న చిరునామాలో లిక్విడేటర్‌కు దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.

ఫైనాన్షియల్ క్రెడిటర్లు రుజువులతో వారి క్లెయింలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే దాఖలుచేయాలి. అందరు ఇతర క్రెడిటర్లు రుజువులతో క్లెయింలను నేరుగా, పోస్టు ద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానం ద్వారా దాఖలుచేయాలి.

గమనిక: క్లెయిమ్ ఫారమ్‌లను ఈ లింక్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు https:// Ibbl.gov.in/ en/ home/ downloads తప్పుడు లేదా తప్పు త్రోవపట్టించు క్లెయింలు దాఖలుచేసినచో జరిమానా విధించబడును.

లిక్విడేషన్ ప్రక్రియ సమయంలో ఒక వాటాదారు తన క్లెయిమ్‌లను సమర్పించనట్లయితే, ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 కింద కార్పొరేట్ ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్‌లో సదరు వాటాదారు సమర్పించిన క్లెయిమ్‌లు సెక్షన్ 38 కింద సమర్పించినట్లుగా పరిగణించబడతాయి.

సం/- రామక్రిష్ణన్ సదాశివన్
న్యూక్లియస్ శాటిలైట్ కమ్యూనికేషన్ (మద్రాస్) ప్రైవేట్ లిమిటెడ్ యొక్క లిక్విడేటర్
IP Registration Number: IBBI/IPA-001/IP-P00108/2017-18/10215
AFA No: AA1/10215/02/061123/104726 valid till 06-11-2023.
తేది: 15.09.2023, ప్రదేశం: చెన్నై

సంపాదకీయం

యాపిల్ రైతుకు దెబ్బ

దేశంలో యాపిల్ పంట కోతకు వస్తున్న సమయంలో అమెరికా నుంచి దిగుమతి చేసుకునే యాపిల్స్‌పై సుంకంలో 20 శాతాన్ని తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం చేసిన నిర్ణయం రైతాంగాన్ని తీవ్రంగా దెబ్బ తీస్తుంది. వాషింగ్టన్ యాపిల్స్‌పై 2019 నుంచి అమల్లో ఉన్న 70 శాతం సుంకంలో 20 శాతం తగ్గిస్తున్నట్లు ఈ ఏడాది జూన్‌లో అమెరికా పర్యటన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించగా న్యూఢిల్లీలో జరిగిన జి-20 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా మోడీ-బైడెన్ ద్వైపాక్షిక సమావేశానికి ముందు ఈ నిర్ణయం ఈ నెల 5 నుంచి అమల్లోకి వచ్చింది. యాపిల్స్, వాల్‌నట్స్ (అక్రోటు), బఠానీలు, ఇతర పప్పుదినుసుల వంటి అనేక అమెరికా ఉత్పత్తులపై సుంకంలో కోత విధించారు. ఉక్కు, అల్యూమినియం వంటి వస్తువులపై దిగుమతి సుంకాలను 2019లో అమెరికా సుమారు 25 శాతం పెంచిన దానికి ప్రతిగా భారత్ అమెరికా నుంచి దిగుమతి అయ్యే యాపిల్స్ వంటి వాటిపై సుంకాలను పెంచింది. దీంతో భారత్‌కు అమెరికా నుంచి యాపిల్స్ దిగుమతులు భారీగా తగ్గాయి. 2018-19లో అమెరికా నుంచి సుమారు 145 మిలియన్ డాలర్ల విలువైన యాపిల్స్ దిగుమతి కాగా, 2022-23 నాటికి 5.27 మిలియన్ డాలర్లకు పడిపోయింది. మొత్తం పరిణామ క్రమాన్ని పరిశీలిస్తే అమెరికాను సంతృప్తిపర్చడానికే ఈ నిర్ణయం జరిగిందని విదితమవుతోంది. మోడీ సర్కారు దేశీయ రైతుల ప్రయోజనాలను పణంగా పెట్టి అమెరికాకు చెందిన కార్పొరేట్ కంపెనీలకు లబ్ధి చేకూర్చడమే పరమావధిగా వ్యవహరించడం దారుణం.

ఇప్పటికే పంట సాగు వ్యయం పెరగడం, అననుకూల వాతావరణ పరిస్థితులు, తెగుళ్లు సోకడం, సరైన మద్దతు ధర లేక, దళారుల దోపిడీ వంటి వాటితో జమ్ముకాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని యాపిల్ రైతులు విలవిలలాడుతున్నారు. తీరా పంట చేతికొచ్చే సమయంలోనే వాషింగ్టన్ యాపిల్స్ కూడా భారతీయ మార్కెట్లోకి తక్కువ ధరకు లభిస్తే దేశీయ యాపిల్స్ పరిస్థితి ఏమిటి? యాపిల్ సాగులో అధునాతన సాంకేతికతను వినియోగించడంతోపాటు అక్కడి ప్రభుత్వాలు రాయితీలివ్వడంవల్ల అమెరికాలో యాపిల్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుంది. అలాంటి కార్పొరేట్లతో మన దేశంలోని సన్న చిన్నకారు రైతాంగం ఎలా పోటీ పడగలరు? ఇక దిగుమతి సుంకాన్ని సైతం తగ్గిస్తే ఇంకేమైనా ఉందా? కేవలం జమ్ముకాశ్మీర్ యాపిల్ పంట, ప్యాకింగ్, ఎగుమతులపై ఆధారపడి సుమారు 30 లక్షల మంది ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి పొందుతున్నారు. 'భారత దేశపు యాపిల్ బుట్ట'గా పేరుగాంచిన జమ్ముకాశ్మీర్ గత ఏడాది సుమారు 21 లక్షల టన్నుల యాపిల్ పళ్లను ఉత్పత్తి చేసింది. ఇది దేశ ఉత్పత్తిలో 70 శాతానికంటే ఎక్కువ. యాపిల్స్‌తో జమ్ముకాశ్మీర్ సుమారు 14 వేల కోట్ల రూపాయల ఆదాయాన్ని ఆర్జించింది. ఇంత కీలకమైన పంట విషయంలో భారత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మూలంగా జమ్ముకాశ్మీర్ ప్రజలకు తీవ్ర ఆగ్రహం, ఆవేదన కలగడం సహజం. 'అమెరికా, ఇతర దేశాలను సంతోషపెట్టడానికే కేంద్ర ప్రభుత్వం కాశ్మీర్ ప్రజలకు కష్టాలను కలిగిస్తోంది, వేదనలకు గురిచేస్తోంది' అని అక్కడి ప్రజలు భావించి మరింతగా పరాయీకరణ చెందుతారు.

మోడీ సర్కారు చేస్తున్న నిర్ణయాలవల్ల కేవలం యాపిల్ రైతులేగాక వాల్‌నట్స్, బాదం తదితర సుగంధ ద్రవ్యాలు పండించేవారూ దెబ్బ తింటారు. ఇప్పటికే జీడి రైతులు కష్టాల్లో ఉన్నారు. తాజాగా కొబ్బరి రైతాంగం కూడా ఇబ్బందులు పడుతున్నారు. నయా ఉదారవాద ఆర్థిక విధానాలను దేశంలో ప్రవేశపెట్టిన ఆనాటి పి.వి-మన్మోహన్ ప్రభుత్వం డంకెల్ ప్రతిపాదనల పేరిట ఎగుమతి ఆధారిత వ్యవసాయ విధానాలను అనుసరించాలని చెప్పింది. పర్యవసానంగా ఈ 30 సంవత్సరాల్లో వ్యవసాయ రంగం కునారిల్లుతోంది. ఆనాటికంటే నేటి మోడీ సర్కారు మరింత తీవ్రంగా ఆ విధానాలను అమలు చేయడంతో మన పంటల ఎగుమతి సంగతి అటుంచి విదేశీ వ్యవసాయోత్పత్తులు మన మార్కెట్లను ముంచెత్తడంతో భారతీయ రైతు దివాళా తీస్తున్నాడు. కాబట్టి దేశీయ వ్యవసాయం, రైతాంగం నిలబడాలంటే ఈ విధానాలు, వాటిని రుద్దుతున్న మోడీ సర్కారు పోవాలి. ఆ దిశగా సాగే ఉద్యమాలే అందరికీ దిక్సూచి!

మహనీయుల మాట

రాజకీయ పరమైన స్వాతంత్ర్యం ఎంత వున్నా, అది ఆకలితో అలమటించేవారిని సంతోష పెట్టలేదు.

- వి.ఐ.లెనిన్

విశ్లేషణ

భారత దేశ సమగ్రతను దెబ్బతీసే పన్నాగం

'ఏక కాలంలో ఎన్నికలు' అంటూ ప్రభుత్వం ప్రతిపాదించిన ఎజెండా 'ఏకత్వాని'కి సంబంధించిన మిగిలిన అన్ని ఆలోచనల కన్నా చాలా వేగంగా ముందుకు సాగుతోంది. ఇందులో మరింత కేంద్రీకరణ ధోరణి గోచరిస్తోంది. 2024లో తదుపరి సార్వత్రిక ఎన్నికలు ముంచుకొస్తున్న నేపథ్యంలో లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించాలంటూ కొత్త పల్లవి మొదలెట్టారు. 1999 నుండి అనేక కమిటీలు ఈ ప్రతిపాదనను పరిశీలించాయి. ప్రతి ఐదేళ్ళకోసారి ఏక కాలంలో ఎన్నికలు నిర్వహిస్తూ, దాన్ని శాశ్వతం చేయడానికి ఊపునిచ్చే ఆలోచనలు గత దశాబ్ద కాలం నుండి వస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ తరచుగా ఈ ఆలోచన గురించి మాట్లాడుతున్నారు. అయితే, మాజీ రాష్ట్రపతి నేతృత్వంలో ఉన్నత స్థాయిలో ఒక కమిటీని వేయడం బహుశా ఇదే మొదటిసారి. మాజీ రాష్ట్రపతిని ఈ కమిటీకి నియమించడమనేది అసాధారణ నియామకమే. అయితే, కమిటీ చేసిన సిఫార్సుకు ఒక చట్టబద్ధత ముద్ర వేయడానికి ఈ నియామకం ఉద్దేశించినట్లు కనిపిస్తోంది.

ప్రచారం వెనక దాగిన వాస్తవం



సి. రామ్ మనోహర్ రెడ్డి

'ఒకే దేశం' అంటూ 2014 నుండి కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల్లో ఈ ప్రతిపాదన అత్యంత కీలకమైనది. ఇది అమలు చేసినట్లైతే, న్యూఢిల్లీ లోనే మరింతగా అధికారాలు కేంద్రీకృతమవుతాయి. అధికారంలో వున్న జాతీయ పార్టీల పట్టు మరింత బలోపేతమవుతుంది. ప్రాంతీయ పార్టీల ప్రాముఖ్యత కుదించబడుతుంది. ఏక కాలంలో ఎన్నికల వ్యవస్థను క్రోడీకరించడానికి, అమలులోకి తీసుకురావడానికి వెనుకగల తక్షణ రాజకీయ ప్రయోజనం ఇదే.

ఎన్నికల వ్యయాన్ని ఆదా చేయడం, ఎన్నికల సమయంలో పాలనా యంత్రాంగం పని తీరుకు ఆటంకం కలగకుండా నివారించడం అన్న ముసుగు చాటున ఈ ఆలోచనను అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఎక్కడో అక్కడ ఏడాది పొడుగునా ఎన్నికలు జరుగుతుంటాయని, దానివల్ల కఠోర శ్రమకు, సుపరిపాలనకు ఆటంకం కలుగుతోందని, పైగా ఈ ఎన్నికల వ్యయాన్ని మనం భరించలేకపోతున్నామని చేస్తున్న వాదన పైకి చాలా సరళమైనదిగానే కనిపిస్తోంది. పైగా అధికార యంత్రాంగం పని తీరుతో, పట్టించుకోని ప్రభుత్వ వైఖరి పట్ల అసంతృప్తిగా వున్న ఒక వర్గం ఓటర్లను ఉద్దేశించి చేసే వాదనగా ఇది వుంది. అయితే, ఇటువంటి వ్యవస్థను ప్రవేశపెట్టడం వల్ల తలెత్తే ప్రతికూల పర్యవసానాలు, తప్పుడు హేతువులు ఈ రెండింటినీ ఎత్తి చూపిస్తూ స్వతంత్ర వ్యాఖ్యాతలు చేసే విశ్లేషణ గణనీయమైన భాగంగా వుంది. ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వ వ్యయ భారమనేది ఇటువంటి మార్పు తీసుకువచ్చేంత పెద్దదిగా అయితే లేదు. ఎన్నికల ముందు పాలనకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అడ్డురావాల్సిన అవసరం లేదు. నిజానికి ప్రతి ఏటా ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నపుడు పాలన ప్రభావితం అవుతుంది. అయితే, ఇది కేంద్రంలో అధికారంలో వున్న పార్టీ ఎప్పుడూ ఎన్నికలలో మునిగి తేలుతుంటేనే జరుగుతుంది. కేంద్రంలో అధికారంలో వున్న పాలక పార్టీ లేదా సంకీర్ణం జాతీయ స్థాయిలో నిర్ణయాలు తీసుకుంటే వాటి ప్రభావం ఏదో ఒక రాష్ట్రంలో వుంటుందనే భయంతో నిర్ణయాలు తీసుకోవడానికి తిరస్కరించినపుడు, ఆ పాలనకు ఆటంకం కలుగుతుంది. పైగా మున్సిపల్ ఎన్నికల నుండి ప్రతీ ఎన్నికను కూడా తప్పనిసరిగా గెలవాల్సిన ఎన్నికగానే పాలక పార్టీ చూస్తున్నపుడు, పార్టీ సీనియర్ కార్యకర్తలందరినీ ఎన్నికల ప్రచారంపైనే ఎక్కువగా దృష్టి పెట్టాలని కోరినపుడు ఈ సమస్య మరింత పెద్దదిగా మారుతుంది (ఈ ఆలోచనపై విస్తృతంగా జరిగిన చర్చలో 14వ ఆర్థిక సంఘం చైర్మన్ వై.వి.రెడ్డి ఈ అంశాన్ని ఐదేళ్ల క్రితమే ప్రస్తావించారు. ఎన్నికలను ప్రభుత్వాలు తమ పాలనకు జవాబుదారీగా చూసేందుకు ఉద్దేశించబడ్డాయి. అయినా అవి తరచుగా జరుగుతున్నపుడు తమ పాలనకు ఆటంకం కలిగించాయంటూ వారు తప్పుబడతారు.).

సమాఖ్యవాదానికి భిన్నమైనది

లోక్‌సభతో కాకుండా అసెంబ్లీ ఎన్నికలు విడిగా నిర్వహించినపుడు రాష్ట్రాల్లో పోలింగ్ శాతం తక్కువగా వుందని 1971, 2004 మధ్య నమోదైన ఓటింగ్ శాతంపై నిర్వహించిన ఒక అధ్యయనంలో వెల్లడైంది. ఆ అధ్యయనం వివరాలను సాక్ష్యాధారంగా చూపిస్తూ ఏక కాలంలో ఎన్నికలు నిర్వహించడం చట్టపరంగా తప్పనిసరి అంటూ ఒక వాదన తెర పైకి వస్తోంది. అయితే, ఏక కాలంలో ఎన్నికల ఆలోచనను హేతుబద్ధం చేసే వాదన మాత్రమే ఇది. అధికంగా ప్రజలు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొనడమన్నది స్వాగతించదగ్గ పరిణామమే, కానీ దాన్ని ఇతర మార్గాల ద్వారా పెంచడానికి చూడాలి తప్ప రాజ్యాంగ అంగాలను తలకిందులు చేసే చర్యలతో కాదు.

అనేకమంది మేధావులు, వ్యాఖ్యాతలు కూడా ఇదే అంశాన్ని ఏదో ఒక రకంగా ఎత్తిచూపారు. ప్రభుత్వాన్ని గద్దె దించాలంటే చట్టసభ యొక్క రాజ్యాంగ నిబంధనలు, నియమాలకు పెద్దఎత్తున రాజ్యాంగ మార్పులు చేయాల్సిన అవసరం వుంది. ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాల కాల పరిమితిని కుదించడం లేదా పొడిగించడమన్నది మొదటి దఫా చేయాలి. ఆ తర్వాత, ఏక కాలంలో ఎన్నికల నిర్వహణ అనేది శాశ్వత అంశంగా చేయాలి. అంటే నిర్దిష్టమైన కాల పరిమితితో కూడిన ప్రభుత్వాలు వుండాల్సిన అవసరముంది. లేదా అవిశ్వాస తీర్మానాలకు కాలం చెల్లినట్లు భావించాల్సి వుంది. లేదా ప్రభుత్వాలను గద్దె దించే భారీ మెజారిటీలు వుండాలి. లేదా రాష్ట్రపతి, గవర్నర్ల చేతుల్లో మరిన్ని అధికారాలు వుండాలి. లేదా ఈ గణనీయమైన మార్పులన్నింటి సమాహారంగా వుండాలి. ఈ మార్పులు అమల్లోకి వస్తే రాజ్యాంగం మౌలిక స్వరూపం మారుతుంది. పైగా ఇదంతా రాష్ట్ర ప్రభుత్వాల ప్రాధాన్యతను తగ్గిస్తుంది. సమాఖ్యవాదం ఆలోచనకు పెద్ద ఎత్తున ఎదురు దెబ్బ తగులుతుంది. మరోపక్క న్యూఢిల్లీలో అధికార కేంద్రీకరణ పెరుగుతుంది.

> **'ఒక దేశం, ఒక పన్ను', ఒక దేశం ఒక రేషన్ కార్డు' ఇలా ఏకత్వాన్ని విధించే ఇటువంటి ఎజెండాల కన్నా 'ఒక దేశం, ఒక ఎన్నిక' అన్న ఎజెండా చాలా ముందుకు సాగుతోంది. దీన్ని అమలు చేసినట్లైతే, కేంద్ర ప్రభుత్వ చేతుల్లో పాలనాపరమైన, రాజకీయ పరమైన అధికారాల కేంద్రీకరణ శాశ్వతంగా అనేక రెట్లు పెరుగుతుంది. తదనుగుణంగా రాష్ట్రాలు బలహీనపడతాయి.**

> **భిన్న రకాల ప్రజలు, కమ్యూనిటీలు, సాంప్రదాయాలు, భాషలు కలిగిన ఈ నేలలోని వైవిధ్యతలోనే ఏకత్వం వుందన్నది...గతంలో అందరినీ సమైక్యపరిచే సందేశంగా వుంది. కానీ, ఇప్పుడు ఏకత్వంతో ఐక్యతను మోపడమన్నది లక్ష్యంగా వుంది. భారతదేశం యొక్క విశిష్టమైన వైవిధ్యత లక్షణాన్ని తుడిచిపెట్టేందుకు సజాతీయత అన్న ముద్ర వేస్తున్నారు.**

వైవిధ్యతను రూపుమాపేందుకే...

ఒకే ఒక ప్రభుత్వం, ఒక రాజకీయ పార్టీ, ఒక నేత మాత్రమే భారతదేశాన్ని మార్చగలరనే సందేశంతో కూడిన రాజకీయ ప్రాజెక్టులో భాగమే "ఒక దేశం, ఒక పన్ను" ఎజెండా.

భిన్నత్వంలో భారతదేశ బలాన్ని నిరాకరించే విస్తృతమైన సైద్ధాంతిక ఎజెండా ఇందులో వుంది. దీనికి బదులుగా ప్రబలంగా వున్న ఒక మతంతో ఒక దేశం, ఒక ప్రబలమైన భాష లేదా ఒక మతం, ఒక భాషతో ఒక దేశంగా-పూర్తి సజాతీయతతో కూడిన దేశంగా పరిగణిస్తోంది. భిన్న రకాల ప్రజలు, కమ్యూనిటీలు, సాంప్రదాయాలు, భాషలు కలిగిన ఈ నేలలోని వైవిధ్యతలోనే ఏకత్వం వుందన్నది...గతంలో అందరినీ సమైక్యపరిచే సందేశంగా వుంది. కానీ, ఇప్పుడు ఏకత్వంతో ఐక్యతను మోపడమన్నది లక్ష్యంగా వుంది. భారతదేశం యొక్క విశిష్టమైన వైవిధ్యత లక్షణాన్ని తుడిచిపెట్టేందుకు సజాతీయత అన్న ముద్ర వేస్తున్నారు.

వందేళ్ళ నాటి సైద్ధాంతిక కార్యక్రమం వున్న రాజకీయ పార్టీకైనా కూడా ఇదేమీ పూర్తి చేయగలిగే సులభమైన పని కాదు. అయితే, వేలాది ఏళ్ల చరిత్ర కలిగిన ఒక నాగరికత స్వభావాన్ని పార్లమెంట్‌లో తనకున్న సంపూర్ణ మెజారిటీతో ఏదో ఒక ప్రభుత్వం కొద్ది పదవీ కాలాల్లో మార్చివేయలేదు. అయితే, ఇది ప్రయత్నించడం కోసం కాదు.

'ఒక దేశం, ఒక పన్ను', ఒక దేశం ఒక రేషన్ కార్డు' ఇలా ఏకత్వాన్ని విధించే ఇటువంటి ఎజెండాల కన్నా 'ఒక దేశం, ఒక ఎన్నిక' అన్న ఎజెండా చాలా ముందుకు సాగుతోంది. దీన్ని అమలు చేసినట్లైతే, కేంద్ర ప్రభుత్వ చేతుల్లో పాలనాపరమైన, రాజకీయ పరమైన అధికారాల కేంద్రీకరణ శాశ్వతంగా అనేక రెట్లు పెరుగుతుంది. తదనుగుణంగా రాష్ట్రాలు బలహీనపడతాయి.

గత పక్షం రోజులుగా ముమ్మర రాజకీయ కార్యకలాపాలు చోటుచేసుకుంటున్న క్రమంలో మనం వున్నాం. ప్రభుత్వం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఆ సమావేశాల ఎజెండా ఏమిటనేది ఇప్పటి వరకు నిర్ణయించలేదు (వ్యాసం రాసే సమయానికి). ఇది, చర్చ జరగకుండా చట్టాన్ని రూపొందించడానికి మాత్రమే ఆసక్తిని చూపే ప్రభుత్వం ఏర్పాటు చేసిన అసాధారణ సమావేశం కానుంది. 'భారత్' గురించి మనం పదే పదే నినాదాలు వింటున్నాం. ఇప్పుడు ఇండియా, భారత్ అంటున్నాం, ఇకనుండి అధికారికంగా భారత్ అని మాత్రమే పిలుస్తారో లేదో తెలియదు. 2014 నుండి పదే పదే చెప్పుకుంటూ వస్తున్న ఏక కాల ఎన్నికల నిర్వహణకు కొత్త ఊపునివ్వడం కోసం జరుగుతున్నదే ఇదంతా. ఏక కాల ఎన్నికల నిర్వహణపై ఉన్నత స్థాయి కమిటీ ఎప్పుడు, ఏమని సిఫార్సు చేస్తుంది? ఆ కమిటీ ప్రస్తావనాంశాలు ఏమిటో, పాలక పార్టీ కోసం ఏం సిద్ధం చేస్తోందో కూడా మనం ఊహించ లేము (ప్రతిపక్షాల నుండి ఒకే ఒక్క సభ్యుడు వున్నారు. ముందస్తు చర్చలు, సంప్రదింపు లు లేకుండా ఆకస్మికంగా ప్రకటించడంతో ఆ కమిటీకి దూరంగా వుండడం తప్ప ఆ సభ్యుడు చేసేదేమీ లేదు).

చివరి మాట...

ఇటువంటి రాజ్యాంగ విధ్వంసాన్ని మనం ఎలా ఎదుర్కొనాలి? పార్లమెంట్‌ను తటస్థీకరించారు, న్యాయ వ్యవస్థకు వెన్నెముక లేకుండా పోయింది. మీడియా విధేయతతో వుంటోంది. నాగరిక సమాజం నీరసంగా తయారైంది - వంటివేవీ కూడా ప్రభుత్వ ఆలోచనలను, ప్రణాళికలను సమర్థవంతంగా ప్రతిఘటించలేవు. 'ఒకే దేశం' అన్న ఈ ఆలోచనతో కలిసి జీవించాలనుకుంటున్నారా? లేదా? అనేది నిర్ణయించగలిగే శక్తిసామర్థ్యాలు ఇక కేవలం ఓటర్లుకు మాత్రమే వున్నాయి.

(వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్. హిందూ సౌజన్యంతో)

★

కామన్‌సెన్స్

భగవద్గీత, మనుస్మృతులలో సనాతన సారాంశం!

నేటి మన ఆధునిక ఆలోచనల ప్రకారం వర్ణ వ్యవస్థ, కుల వ్యవస్థ ఎందుకూ పనికిరానివి. మానవత్వాన్ని, ఈ దేశ రాజ్యాంగాన్ని దృష్టిలో పెట్టుకుని మసలుకోవాల్సిందే తప్ప - ఏవో కల్పిత పాత్రలతో మనువాదులు చెప్పించిన వర్ణ వ్యవస్థ, వర్ణ సంకరం, జన్మ, పునర్జన్మ, దేవుడి మహిమ వంటి మాటలకు ఎలాంటి విలువా, అర్థమూ లేదు. వైదిక మత ప్రబోధకులు కుట్ర పూరితంగా అల్లుకున్న మతగ్రంథాలు ప్రామాణికం కావు. హిందూ మతమనే కాదు, ప్రపంచంలోని అన్ని మతాలూ అబద్ధాలే చెప్పాయి. కనుక, వాటన్నింటినీ పక్కకు నెట్టేసి, మానవత్వం నిలుపుకునే దిశలో ఆధునికులమైన మనం, సంయమనంతో ప్రయాణించాల్సి ఉంది.

వర్ణ వ్యవస్థను, కుల వ్యవస్థను తనే సృజించానని ఓ కల్పిత పాత్ర అయిన కృష్ణుడితో చెప్పించి, మనువాదులు చేతులు దులుపుకున్నారు. మనుషుల్ని విడగొట్టే ప్రక్రియ భగవద్గీతతో ప్రారంభించి, దాన్ని స్థిరపరిచి, మనుస్మృతిలో వివక్షను తారాస్థాయికి తీసుకెళ్ళారు. వివరంగా విశ్లేషించుకుంటూ ఉంటే, అంతా కళ్ళ ముందే కదలాడుతుంది. అయితే ఇక్కడ దోషులెవరో స్పష్టంగా తెలుస్తూనే ఉంది. తెలిసినా తెలియనట్టే ఉండటం - దోషులను శిక్షించకుండా వదిలేయడం తెలివిగల పనులేం కావుగదా?

డా॥ దేవరాజు మహారాజు

మనుస్మృతి రెండవ అధ్యాయం 30వ శ్లోకంలో పది, పన్నెండు రోజుల పిల్లలకు నామకరణం చేయాలని ఉంది. ఇంకా ముందుకు వెళ్ళి 31, 32 శ్లోకాలలో ఎవరికి ఎలాంటి పేరు పెట్టాలో సూచించడం జరిగింది. ఉదాహరణకు బ్రాహ్మణ పిల్లలకు ఉన్నతమైన పేర్లు పెట్టాలనీ-శూద్రులకు హీనమైన పేర్లు పెట్టాలనీ అందులో రాసి ఉంది. ఆ పేర్లతో వారు జీవితాంతం దీనుల్లాగా, దాసుల్లాగానే బతకాలి. మధ్యలో కొంత వ్యతిరేకత వచ్చినందువల్ల 'వర్ణం జన్మతో కాదు కర్మతో వస్తుంది' అని కొత్త పాట పాడారు. ఇదే నిజమైతే బ్రాహ్మణులు పెట్టుకునే పేర్లు, శూద్రులను పెట్టుకోనిచ్చారా? లేదు కదా? అలాగే దాసులాంటి శూద్రుల పేర్లు బ్రాహ్మణార్యులు ఎందుకు పెట్టుకోలేదూ? జన్మతో కాదు చేసే కర్మతో ఉచ్చం, నీచం ఏర్పడతాయని ఇంకా కతలెందుకు చెప్తారూ? అంబేద్కర్ చదివినంత చదువు బ్రాహ్మణుల్లో ఎవరూ చదవలేదు. ఆయన చేసిన గొప్ప పనులు ఏ బ్రాహ్మణుడూ చేయలేదు. కర్మతో వర్ణం మారుతుందంటే, అంబేద్కర్ తన కర్మ ఫలితంతో ఉన్నత వర్ణంవాడు కావాలి కదా? కాలేదు ఎందుకూ? విసిగి వేసారి ఆయన హిందూ ధర్మమే వద్దనుకుని, ఆరులక్షల మందితో బౌద్ధం స్వీకరించాడు-మళ్ళీ అది వేరే విషయం.



> **వర్ణ వ్యవస్థను రూపొందించడమే కాదు, శతాబ్దాలుగా దాన్ని పరిరక్షించుకునే పనిలో బ్రాహ్మణార్యులు పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. అందుకే మన దేశంలో ఒక వ్యక్తి పేరును పూర్తిగా విశ్లేషించుకుంటే అతడి కులం, వర్ణం అన్నీ అర్థమవుతాయి. అలా అర్థమయ్యే విధంగా మనువాదులు డిజైన్ చేశారు.**

మనుస్మృతి పదవ అధ్యాయంలో 5-6-66-67-68 శ్లోక్లాలలో వివక్షకు సంబంధించి మరిన్ని విషయాలున్నాయి. బ్రాహ్మణుడు శూద్రజాతికి చెందిన అమ్మాయిని పెండ్లి చేసుకుంటే, పుట్టిన పిల్లవాడు బ్రాహ్మణుడే అవుతాడు. ఒక శూద్రుడు గనక బ్రాహ్మణ స్త్రీ పెళ్లి చేసుకుంటే పుట్టిన పిల్లలు శూద్రులే అవుతారు-ఈ మాత్రం దానికి వర్ణం జన్మతో వస్తుందని ఓ సారి, కర్మతో వస్తుందని మరోసారి చెప్పడం ఎందుకూ? అయినా మహిళలందరినీ శూద్రులుగా పరిగణించిన మనుధర్మ శాస్త్రం చిన్న లాజిక్ మరిచిపోయింది. ప్రపంచ మానవులందరూ స్త్రీలకు పుట్టినవారే. అంటే శూద్రులకు పుట్టినవారే. శూద్రుల పిల్లలు శూద్రులే అవుతారు కదా? అలాంటప్పుడు అందరూ సమానమే. వారి శాస్త్ర ప్రకారం అందరూ శూద్రులే. ఏమైతేనేం? తేడాల్లేవ్. ఇక నిచ్చెన మెట్ల వర్ణ వ్యవస్థ ఎక్కడుంటుందీ? మరో విషయం మను ధర్మ శాస్త్రాన్ని వివిధ భాషల్లోకి అనువదించిన మహనీయులందరూ బ్రాహ్మణార్యులే-అన్నది మనం గమనించుకోవాలి!

ఇంకా మరికొన్ని వివరాలు చూద్దాం! శూద్రుల పిల్లలకు ఉపనయనం చేసుకునే అర్హత ఉండదు. ఈ కాలంలో ఎవరైనా చేసుకుంటున్నారంటే వారు తమని తాము అగ్రవర్ణం స్థాయికి తీసుకుపోతున్నారని-పరాయీకరణ చెందుతున్నారనీ అర్థం.

మాంగల్య బ్రాహ్మణస్య సాక్షత్రియస్య బలావితమ్/వైశ్యస్య ధన సూచంక్తు శూద్రస్యతో జుగుప్సితమ్-అంటే మంగళ కరమైన పేరు బ్రాహ్మణుడికి, వీరత్వాన్ని సూచించే పేరు క్షత్రియుడికి, ధనసూచికతో వైశ్యుడికి పేర్లు ఉండాలి. శూద్రుడికి నిందా పూర్వకమైన జుగుప్సాకరమైన పేరుండాలి అని అర్థం.

శర్మ వద బ్రాహ్మణస్య స్థాయోద్యజో రక్ష సమవీతమ్/వైశ్యస్య పుష్టి సంయుక్త శూద్రస్య ప్రేశ్య సంయుతమ్- అంటే గోపీనాథ్ శర్మ వంటి పేరు బ్రాహ్మణుడికి, రఘువీర్ సింహ్ వంటి పేరు క్షత్రియుడికి, ఘన్‌శ్యామ్ గుప్త వంటి పేరు వైశ్యుడికీ ఉండాలి. శూద్రుడికి బలరామ్ దాసు వంటి పేరు పెట్టాలి. మొదటి పేరు బలరామ అని పెట్టుకున్నా చివరకు వాడు దాసుడని లేదా బంటు అని స్పష్టంగా తెలిసే విధంగా పేరుండాలి.

వర్ణ వ్యవస్థను రూపొందించడమే కాదు, శతాబ్దాలుగా దాన్ని పరిరక్షించుకునే పనిలో బ్రాహ్మణార్యులు పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. అందుకే మన దేశంలో ఒక వ్యక్తి పేరును పూర్తిగా విశ్లేషించుకుంటే అతడి కులం, వర్ణం అన్నీ అర్థమవుతాయి. అలా అర్థమయ్యే విధంగా మనువాదులు డిజైన్ చేశారు.

ఆధునిక విజ్ఞాన శాస్త్రం, గణితం, చరిత్ర అందరికీ అందుబాటులోకి వచ్చిన తర్వాత పరిస్థితులు మారుతూ వచ్చాయి. వేదం, పురాణాలు మనుస్మృత భాషా ప్రావీణ్యం, పంచాంగం, జ్యోతిషం, వాస్తు వంటి విషయాలు తెలిసిన వారికి గౌరవమిచ్చారు. కానీ, అది మాత్రమే జ్ఞానం కాదు. అనే విషయం సామాన్య పౌరులు గ్రహిస్తూ వచ్చారు. ఇంకా కొందరు గ్రహించే దశలో ఉన్నారు. గతాన్ని అధ్యయనం చేయడం వల్ల కుట్రలన్నీ వెల్లడయ్యాయి. కుతంత్రాలు బయటపడ్డాయి. మత మౌఢ్యం లోంచి బయటపడి స్వేచ్ఛాలోచనలో జనం విశ్వమానవులుగా ఎదుగుతున్నారు. తాము ఏ కులానికీ ఏ మతానికీ కట్టుబడి లేమని అధికారికంగా "నో కాస్ట్-నో రెలిజియన్" సర్టిఫికెట్లు తీసుకుని మానవ జాతి అంతా ఒక్కటే అని చాటి చెపుతున్నారు.

గతంలో జరిగిన పొరపాట్లను ఎత్తి చూపాలన్నదే-ఈ ప్రయత్నం! తప్పితే, ఒక వర్గం వారిని విమర్శించాలని కాదు. శతాబ్దాల క్రితం జరిగిన పొరపాట్లను సరి చేసుకుందామని చెప్పడం తప్ప, సమకాలీనంలో మన జనాభాలో భాగమైన బ్రాహ్మణవర్గం మీద ఉక్రోషం వెళ్ళగక్కడం కాదు. శతాబ్దాల క్రితం జరిగిన పొరపాట్లకు సమకాలీనంలోని వారు ఏ విధంగానూ బాధ్యులు కారు కదా? అయితే అవే పాత పద్ధతులు వర్ధిల్లాలని తాపత్రయ పడేవారు కొంచెం వారి 'మైండ్ సెట్' మార్చుకుంటే బావుంటుంది.

ఒక శూన్యానికి 'దైవం' అని పేరు పెట్టి, దాన్ని జనానికి మత్తు మందులాగా అలవాటు చేసి ఆ తర్వాత "ఈ భూమి మీద దైవ స్వరూపులు మరెవరో కాదు, బ్రాహ్మణులే" అని తమ గురించి తామే ప్రకటించుకున్నారు కదా? అంటే ఈ శూన్యంలో తమను తాము ప్రతిష్ఠించుకున్నారు. సామాన్య జనం నమ్మి పూజారిని అపర పరమాత్మ స్వరూపుడనుకున్నారు. దైవస్తుతిలో ఎవరైనా ఓ కీర్తన పాడితే ఇక ఏకంగా అతణ్ణి దైవ స్వరూపుడన్నారు. అతను చనిపోలేదు-దైవంలో ఐక్యమై పోయాడు అని అన్నారు. ఇన్నిన్ని అభూత కల్పనల మధ్య సామాన్య జనం ఆలోచించలేక, మొదడ్లు మొద్దుబారిపోయి, తరతరాలుగా వాస్తవాలు గ్రహించలేకపోయారు.

భ్రమలు తొలగాలంటే జీవ పరిణామం, జన్యుశాస్త్రం, ఖగోళశాస్త్రం గురించి కొంత ప్రాథమిక పరిజ్ఞానమైనా తెలుసుకోవాలి. తెలుసుకుంటే ఇంకా పెంచుకోవాలి. కొందరు గౌరవనీయులైన మూర్ఖులుంటారు. అశాస్త్రీయమైన విషయాలకు శాస్త్రీయ వివరణలివ్వాలని ప్రయత్నిస్తుంటారు. వారిని నిర్దాక్షిణ్యంగా పక్కకు తొలగించుకుంటూ-మానవ జాతి అంతా ఒక్కటే-అందరిదీ ఒకే స్థాయి అని ఎలుగెత్తి చాటుకుంటూ ప్రగతి పథంలోకి కదలాలి-మానవవాదులుగా గెలవాలి! మానవవాద ప్రపంచానికి రూపకల్పన చేయాలి!!

/ వ్యాసకర్త కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు గ్రహీత, విశ్రాంత బయాలజీ ప్రొఫెసర్ /

నివాళి



బహుభాషా కోవిదుడు రోణంకి

(నేడు రోణంకి అప్పలస్వామి 114వ జయంతి)

రచయితగా, బోధకుడిగా, అనువాదకుడిగా, సాహితీ విమర్శకుడిగా, అభ్యుదయవాదిగా ఆచార్య రోణంకి అప్పలస్వామి చేసిన పయనం తరతరాలకు తరగని స్ఫూర్తిని పంచింది. 'రోణంకి' 1909 సెప్టెంబరు 15వ తేదీన శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం సమీపాన ఇజ్జువరం గ్రామంలో జన్మించారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఎ(ఆంగ్లం) పట్టా పొంది జీవన పయనంలో భాగంగా విజయనగరం ఎం.ఆర్ కళాశాలలో ఆంగ్ల బోధకుడిగా 1934లో కెరీర్ ప్రారంభించారు. అధ్యాపకునిగా కొనసాగుతూనే ప్రపంచంలోని పలు భాషలు అధ్యయనం చేసేందుకు ఆసక్తి చూపేవారు. ఫ్రెంచ్, స్పానిష్, గ్రీకు, హిబ్రూ, ఇటాలియన్ వంటి యూరోపియన్ భాషలను అధ్యయనం చేయటమేకాక అందులో అనువాదం చేసేటంతటి ప్రావీణ్యాన్ని సంపాదించారు. హిందీ, ఒడియా, కన్నడం, బెంగాలీ వంటి భాషల్లో సైతం అనర్గళంగా మాట్లాడే శక్తి సొంతం చేసుకున్నారు. తెలుగులో పాండిత్యం, ఆంగ్లంలో మంచి ప్రావీణ్యం పొందిన ఆచార్య రోణంకి...వివిధ భాషల్లో ఉత్తమ రచనలను అనువదించి గొప్ప అనువాదకునిగా ఖ్యాతిగాంచారు. అల్లసాని పెద్దన, క్షేత్రయ్య రచనలను ఆంగ్లీకరించారు. మేకియవెల్లి ఇటాలియన్ భాషలో రాసిన 'ప్రిన్స్' గ్రంథాన్ని, 'రాజనీతి' పేరుతో తెలుగులోకి సరళంగా అనువదించారు. ఈ పుస్తకం భారతీయ భాషలన్నింటిలోకి కేంద్ర సాహిత్య అకాడమీచే అనువాదం కావడం విశేషం. జాతీయ ఉపన్యాకుడిగానూ విశిష్టత పొందారు. 1987 మార్చిలో మరణించారు. ఆచార్య అప్పలస్వామి రచనలు, ప్రసంగాలు నేటి తరానికి తెలియజేసే బాధ్యతను సాహితీ సంస్థలు, ప్రభుత్వాలు తీసుకోవాలని ఆయన అభిమానుల విజ్ఞప్తి.

- డా॥ గుంట లీలావరప్రసాదరావు, అసిస్టెంట్ ప్రొ॥డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం, సెల్ : 8309519615

డిఎస్‌సి-98 క్వాలిఫైడ్ అభ్యర్థులందరికీ ఉద్యోగాలివ్వాలి : కెవిపిఎస్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు డిఎస్‌సి-98 క్వాలిఫైడ్ అభ్యర్థులందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంద్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. సిఎం సామాజిక న్యాయం అంటూనే డిఎస్‌సి-98లో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మహిళలు, వికలాంగులకు రిజర్వేషన్‌ల ప్రక్రియ అమలు చేయలేదన్నారు. గురువారం విజయవాడలోని ధర్నా చౌక్‌లో 98 డిఎస్‌సి పోరాట కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజు గురువారానికి చేరుకున్నాయి. రెండో రోజు దీక్షలను అంద్ర మాల్యాద్రి ప్రారంభించారు. పోరాట కమిటీ నాయకులు రత్నబాబు మాట్లాడుతూ.. మిగిలిపోయిన అభ్యర్థులు అటు ఉద్యోగాలు రాకపోవడం వల్ల దుర్భర జీవితం గడుపుతున్నారని పేర్కొన్నారు. వి మేరీ సుహాసిని మాట్లాడుతా.. అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్నామని, తక్షణం పోస్టింగులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండో రోజు దీక్షలో నాయకులు పి రమేష్, రత్నబాబు, సుశీల, శ్రీనివాస ప్రసాద్, నర్సింగరావు, చంద్రశేఖరరావు తదితరులు పాల్గొన్నారు.

మా దేశానికి రండి!

- పుతిన్‌ను ఆహ్వానించిన ఉత్తరకొరియా అధ్యక్షుడు

మాస్కో : రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను తమ దేశంలో పర్యటించాల్సిందిగా ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ గురువారం ఆహ్వానించారు. పుతిన్‌తో జరిగిన సమావేశంలో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలను మరో ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాయని కిమ్ పేర్కొన్నారు. ప్రత్యేక రైలులో మంగళవారం రష్యాకు చేరుకున్న కిమ్ ఆ దేశంలో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. కిమ్ ఆహ్వానాన్ని పుతిన్ అంగీకరించారని కెపిఎస్ఎ పేర్కొంది. రష్యా, ఉత్తరకొరియాల మధ్య స్నేహం, చారిత్రక సాంప్రదాయాలను స్థిరంగా కొనసాగించాలన్న సంకల్పాన్ని పుతిన్ వ్యక్తంచేశారని కిమ్ తెలిపారు.

ముంబయిలో భారీ వర్షాలు

- రన్‌వేపై రెండు ముక్కలైన విమానం

ముంబయి: ముంబయిలో గురువారం నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నెల 18 వరకూ నగరంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. గురువారం వర్షాల కారణంగా ముంబయి అంతర్జాతీయ విమానాశ్రయంలో ప్రమాదం చోటుచేసుకుంది. విశాఖపట్నం నుంచి ముంబయికి బయల్దేరిన విఎస్ఆర్ వెంచర్స్‌కు చెందిన ఓ ప్రైవేటు విమానం ఇక్కడ ల్యాండ్ అవుతుండగా.. ప్రమాదవశాత్తు రన్‌వేపై జారి పక్కకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలు కాగా.. ఎనిమిది మందికి గాయాలయ్యాయి. వారందరిని ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమయంలో విమానంలో ఆరుగురు ప్రయాణికులు, ఇద్దరు సిబ్బంది ఉన్నారు.

ముంబయిలో ప్రస్తుతం భారీ వర్షాలు కురుస్తున్నాయని, 700 మీటర్లకు మించి కనిపించడం లేదని డిజిసిఎ వెల్లడించింది. రన్‌వే 27పై ఈ ప్రమాదం చోటుచేసుకోవడంతో కొద్దిసేపు మూసేశారు. దీంతో ఆ సమయంలో ముంబయిలో దిగాల్సిన ఐదు విస్తారా విమానాలను ఇతర ప్రాంతాలకు మళ్లించారు. సహాయక చర్యల అనంతరం.. డిజిసిఎ, ఎటిసి అనుమతితో రన్‌వే కార్యకలాపాలను పునరుద్ధరించారు. ఈ ప్రమాదానికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

గత వారం రోజులుగా ముంబయిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఒడిషా సముద్ర తీరంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గురువారం నుంచి ముంబయిలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ నెల 18 వరకూ ముంబయి, సమీప జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

రైల్వే కాంట్రాక్టు కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలి

- సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు

ప్రజాశక్తి- అమరావతి బ్యూరో

విజయవాడ రైల్వే స్టేషన్‌లో పారిశుధ్యం, వాటర్ ఫిల్లింగ్ తదితర విభాగాల్లో గత 15 ఏళ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. రక్షక్, పద్మావతి కాంట్రాక్టు సంస్థలు చట్ట వ్యతిరేకంగా కార్మికులను పనుల్లోంచి తొలగించడం సరైంది కాదన్నారు. ఈ మేరకు తొలగించబడిన కాంట్రాక్టు కార్మికుల నిరసన పోరాటాలు 60వ రోజుకు చేరిన సందర్భంగా గురువారం రైల్వే డిఆర్ఎం కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎవి నాగేశ్వరరావుతోపాటు రైల్వే కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వివిఎల్ నరసింహులు మాట్లాడారు. కార్మికులను అకారణంగా, చట్ట వ్యతిరేకంగా పనుల్లోంచి తొలగించారన్నారు. కాంట్రాక్టు కార్మికులను నిలుపుదల చేస్తే ప్రిన్సిపల్ ఎంప్లాయర్‌గా పనులు కల్పించాల్సిన బాధ్యత రైల్వే అధికారులదేనన్నారు. కార్మికుల తొలగింపు కాంట్రాక్టరు ఇష్టమని రైల్వే అధికారులు తప్పించుకోవడం తగదని అన్నారు. తక్షణం తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అధికారులు చట్టపరమైన బాధ్యతలను సక్రమంగా నిర్వహించాలని, లేనిపక్షంలో చట్టపరమైన చర్యలకు గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నారాయణ, చౌదరి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఇది చారిత్రాత్మక ఘట్టం

- మంత్రి బొత్స సత్యనారాయణ

ప్రజాశక్తి-విజయనగరం

రాష్ట్రంలో ఒకేసారి ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రారంభిస్తుండటం చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గురువారం సాయంత్రం ఆయన పరిశీలించారు. ముందుగా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఆవిష్కరించనున్న మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహాన్ని, శిలా ఫలకాన్ని పరిశీలించారు. స్కిల్ ల్యాబ్, భయోకెమిస్ట్రి ల్యాబ్, హిస్టాలజి ల్యాబ్, లెక్చర్ హాల్స్ సందర్శించి, పలు మార్పులు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ం తమ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి పెట్టి, వాటికే అధిక ప్రాధాన్యతనిస్తోందని స్పష్టం చేశారు. టిటిడి మాజీ చైర్మన్ వె వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం ఒకేసారి 17 ప్రభుత్వ వైద్య కళాశాలల నిర్మాణాన్ని తలపెట్టిందని చెప్పారు. వీటిలో ప్రస్తుతం ఐదు కళాశాలను ప్రారంభిస్తున్నామని, వచ్చే ఏడాది మరో 5, ఆ మరుసటి ఏడాది మిగిలిన ఏడింటిని పూర్తిచేసే విధంగా కార్యాచరణ రూపొందించామని తెలిపారు. ఈ ఐదు వైద్య కళాశాలల్లో ఇప్పటికే ప్రవేశాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య, డిసిఎంఎస్ చైర్పర్సన్ డాక్టర్ అవనాపు భావన, వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణ బాబు, ఎపిఎంఎస్ఐడిసి ఎమ్‌డి మురళీధర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి, ఎస్‌పి దీపిక, జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

కవితకు మరోసారి ఇడి నోటీసు

- నేడు విచారణకు రావాలని పిలుపు

న్యూఢిల్లీ : ఢిల్లీ మద్యం కుంభకోణం కేసు మరోసారి చర్చనీయాంశమవుతోంది. గత కొద్ది రోజులుగా స్తబ్దతగా ఉన్న ఈ కేసు తెరపైకి వచ్చింది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న బిఆర్ఎస్ ఎమ్మెల్సీ, సిఎం కెసిఆర్ కుమార్తె కల్వకుంట కవితకు తాజాగా ఇడి నోటీసు జారీచేసింది.

శుక్రవారం విచారణకు హాజరుకావాలంటూ నోటీసులో పేర్కొంది. కవితను అరెస్టు చేస్తారని గతంలోనే వార్తలొచ్చాయి. అరెస్టు జరగకపోవడంతో బిఆర్ఎస్, బిజెపి ఒక్కటేనని ఆరోపణలకు తావిచ్చింది. ఈ తరుణంలో ఉన్నట్టుండి కవితకు నోటీసులు ఇవ్వడం మరోసారి చర్చకు దారి తీసింది. సౌత్ గ్రూప్‌లో ఉన్నవాళ్లంతా అప్రూవర్లుగా మారిపోయారు. దీంతో ఈ కేసు మళ్లీ మొదటికొచ్చింది. ఇందులో భాగంగానే కవితకు ఇడి మళ్లీ నోటీసులు ఇచ్చిందన్న చర్చ నడుస్తున్నది.

చారిత్రక వస్తువులను జిల్లా మెజిస్ట్రేట్‌కు సమర్పించండి : వారణాసి కోర్టు

న్యూఢిల్లీ : జ్ఞానవాపి మసీదు ప్రాంగణంలో సైంటిఫిక్ సర్వే సందర్భంగా దొరికిన చారిత్రక వస్తువులను భద్రపరచాలని వారణాసి జిల్లా కోర్టు భారత పురావస్తు శాఖ (ఎఎస్ఐ)ని ఆదేశించింది. భద్రపరిచిన వస్తువులను జిల్లా మేజిస్ట్రేట్‌కు సమర్పించాలని తెలిపింది. మసీదు ప్రాంగణాన్ని రిజర్వ్ చేయడంతో పాటు, ఎఎస్ఐ సర్వే సమయంలో సేకరించిన చారిత్రక సాక్ష్యాలను భద్రపరిచేందుకు ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని హిందూ కమ్యూనిటీ కోర్టును కోరింది. సర్వే కోసం మసీదు ప్రాంగణంలో యంత్రాలు, ఇతర సామగ్రిని వినియోగించకూడదని ముస్లిం కమ్యూనిటీ అభ్యంతరం వ్యక్తం చేసింది. జ్ఞానవాపి మసీదులో ఎఎస్ఐ సర్వే చేపట్టేందుకు ఆగస్టులో అలహాబాద్ హైకోర్టు అనుమతించిన సంగతి తెలిసిందే. సర్వేను పూర్తి చేసేందుకు ఎఎస్ఐకి మరో నాలుగు వారాల అదనపు సమయాన్ని కోర్టు గతవారం మంజూరు చేసింది. ఈ ఏడాది అక్టోబర్ 6లోగా నివేదికను సమర్పించాలని ఆదేశించింది.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governerpet, Vijayawada-520002 (A.P.)

E PROCUREMENT TENDER NOTICE

NIT No. MAU61-ADMNOIS(APWS)/1/2022-IS, Dated: 04.09.2023

Name of Work: "Engaging an agency towards maintenance for Happy Nest Website and related services (https://happynest.live/) for the period of 1year." - **Estimate Contract Value: Rs.9,84,000/- (Excl. of all taxes).** The bid can be downloaded on AP e-procurement portal from **15.09.2023 to 30.09.2023 up to 14.00 Hrs. Due date for submission of Bid 30.09.2023 up to 15.00 Hrs, Technical bid opening 30.09.2023 @16.00Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in**

Sd/- COMMISSIONER, APCRDA, Vijayawada.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా & పారిశుధ్య శాఖ

నెం.06/2023-2024, **టెండరు నోటీసు** తేది: 12.09.2023

ఉపకార్యపాలక ఇంజనీర్, గ్రా.నీ.స మరియు పా.ఉపవిభాగం-2, గుంటూరు వారి కార్యాలయము పరిధిలో జెజెఎమ్ నిధుల నుండి జగనన్న హౌసింగ్ కాలనీ పనులకు టెండర్లు పిలువబడుచున్నవి. 26 పనుల విలువ: రూ.68.00 లక్షలు. టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరి తేది: 19.09.2023, సా.5గం. వరకు. ఇతర వివరాలను ఈ కార్యాలయములో పొందగలరు.

సం/-ఉపకార్యపాలక ఇంజనీరు,
DIPRNo.10916/CL/ADVT/1/1/2021-22 గ్రా.నీ.స & పా. ఉపవిభాగం-2, గుంటూరు

బ్యాంక్ ఆఫ్ ఇండియా
Bank of India
Relationship beyond banking
గాంధీనగర్ బ్రాంచి, డోర్ నెం.24-7-13, నంబూరివారి స్ట్రీట్, గాంధీనగర్, విజయవాడ-52003. ఫోన్: 0866-2440409

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ దిగువ పార్టీలు జ్యూవెల్ / గోల్డ్ లోన్‌ను పొంది మరియు ఎన్ని నోటీసులు ఇచ్చినప్పటికీ నిర్ణీత సమయంలోగా విడిపించుకోవడంలో విఫలమయ్యారు. ఒకవేళ మీరు తాకట్టుపెట్టిన ఆభరణములు **ది.30.09.2023, మ॥ 2-00 గంటలలోపు** లోగా విడిపించుకోవడంలో విఫలమైతే, వారి యొక్క ఆభరణములను **ది.30.09.2023, సా॥ 3-00 గంటలకు** మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలంపాటలో పాల్గొనువారు ధరావత్తు రూ.10,000/- **మ॥ 2-00 గంటలలోపు** చెల్లించవలెను.

వ.నెం.	రుణగ్రహీత యొక్క పేరు	లోన్ అకౌంట్ నెంబరు	గరిష్ఠ బరువు	నికర బరువు
1	వెంకట మురళీకృష్ణ చలువాది	864477610003030	105 గ్రా॥	14.000 గ్రా॥
		864477610002502	15.90 గ్రా॥	14.000 గ్రా॥

ముఖ్య నియమ నిబంధనలు : 1) పైన తెలిపిన ఋణగ్రహీతలకు గతంలో జారీచేసిన నోటీసుకు (అవి ఏ కారణము చేతనైనను తిరిగి వచ్చిననూ) దీనినే ఆఖరి నోటీసుగా భావించవలసినది. **2)** ఒకవేళ ఋణగ్రహీత మరణించినచో వారి వారసులకు కూడా ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. **3)** ధరావత్తును బ్యాంకు వారు వేలం తేది మధ్యాహ్నం 2.00 గం॥ల వరకు మాత్రమే స్వీకరించబడును. **4)** విజయవంతమైన పాటదారుడు వేలం తేదీ సాయంత్రం 4.00 లోగా ధరావత్తు మినహా మిగిలిన పాట మొత్తమును చెల్లించి నగలను స్వంత బాధ్యత వహించి పొందవలెను. **5)** నగల నాణ్యతను పాటకు ముందుగానే పాటదారుడు సరి చూసుకోవలెను. అందుకు బ్యాంక్ బాధ్యత వహించజాలదు. **6)** ఏవిధమైన ముందస్తు ప్రకటన లేకుండగనే వేలంను పాక్షికముగా గానీ పూర్తిగా గాని రద్దు చేయు అధికారము బ్యాంక్‌కు కలదు. **7)** పాటదారుడు సరైన ఫోటో మరియు చిరునామా ఋజువులను ప్రాథమికముగా దాఖలు చేయుట తప్పనిసరి. **8)** ఆభరణాలు ''ఎక్కడ ఉన్నాయో అలాగే'' షరతుల క్రింద మరియు బిడ్డర్ యొక్క ఏకైక రిస్క్ మరియు బాధ్యతతో వేలం వేయబడతాయి. తదుపరి వివరముల కొరకు పైన పేర్కొన్న చిరునామాలో బ్రాంచ్ మేనేజర్‌ను సంప్రదించగలరు.

తేది: 14-09-2023, ప్రదేశం: విజయవాడ సం/- శాఖాధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం : నం.171, డా॥అనిబిసెంట్ రోడ్డు, వర్లీ, ముంబై-400018
కార్పొరేట్ కార్యాలయం : నం.27/ఎ, దెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600 032
శాఖా కార్యాలయం : 2వ అంతస్తు, టి-19 టవర్స్, కర్బల మైదాన్ రాణిగంజ్, హైదరాబాద్-500024
శాఖా కార్యాలయం : డో.నం.54-20-10/1ఎ, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురు, రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్డు, విజయవాడ-520008.

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

దిగువ రుణగ్రహీత/లు సెక్యూర్డ్ క్రెడిటార్ నుండి వారి ద్వారా రుణాల సౌకర్యాలు అసలు మరియు వడ్డీ తిరిగిచెల్లించుటలో విఫలమైనారు మరియు రుణాలు నాన్-ఫర్‌ఫార్మింగ్ అస్సెట్స్ (ఎన్‌పిఎ) గా వర్గీకరించబడినాయి. వారి చివరిగా తెలిసిన చిరునామాల మీద సెక్షన్ 13 (2) యొక్క సెక్యూరిటీజైషన్ అండ్ రీ-కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 క్రింద నోటీసు జారీచేయబడింది, అయినప్పటికీ ఇది తీసుకొనబడలేదు మరియు కావునా పబ్లిక్ నోటీసు ద్వారా వారు ఇక్కడ గమనించవలసిందిగా కోరుతున్నాము.

క్ర.సం.1 : రుణగ్రహీత(లు)/హామీదారు(లు) పేరు : 1. మెసెర్స్. శ్రీ పద్మజా ట్రేడర్స్, దీని ప్రొప్రైటర్. శ్రీ. శ్రీరామ్ చెరుకూరి, తండ్రి. కమప్రసాద్ చెరుకూరి, వయసు సుమారు 37 సం॥లు. ద్వారా ప్రాతినిధ్యం, 2. మెసెర్స్.కార్తిక ఏజెన్సీస్, దీని ప్రొప్రైటర్. శ్రీమతి. షణ్ముకి సింధు చెరుకూరి, భర్త. శ్రీరామ్ చెరుకూరి, వయసు సుమారు 36 సం॥లు. ద్వారా ప్రాతినిధ్యం, ఇరువురి నివాసం : ఫ్లాట్ -2, మూడవ అంతస్తు, కీర్తి రెసిడెన్సీ, గోవర్ధనగిరి నగర్, తాడేపల్లి గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522 501. ఇక్కడ కూడా : ఫేస్ 1 మరియు 2, ప్లాట్ నం.325/ఎడి, నం.8/28/159/ఎ, ఆటో నగర్, గుంటూరు-522001. 3. శ్రీ.చెరుకూరి కమప్రసాద్, తండ్రి. గాంధీ చౌదరి, వయసు సుమారు 62 సం॥లు. 4. శ్రీమతి. చెరుకూరి పద్మజా, భర్త. చెరుకూరి కమప్రసాద్, వయసు సుమారు 61 సం॥లు. 5. మెసెర్స్. పద్మజా ట్రేడర్స్, దీని ప్రొప్రైటర్. శ్రీ.చెరుకూరి కమప్రసాద్ ద్వారా ప్రాతినిధ్యం, ఇరువురి నివాసం : 8-21-8/3, సీతారామ నగర్ 3వ లైన్, గుంటూరు, కొత్తపేట (గుంటూరు), ఆంధ్రప్రదేశ్-522001. ఇక్కడ కూడా : ఫేస్ 1 మరియు 2, ప్లాట్ నం.325/ఎడి, నం.8/28/159/ఎ, ఆటో నగర్, గుంటూరు-522001. మా విజయవాడ శాఖ లోన్ ఎకౌంట్ నం.: **ATVJVI00966**, డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం : 25.08.2023, రూ.4,67,40,686.48/-.

ఆస్తి షెడ్యూల్ : ఆస్తి-1 : గుంటూరు జిల్లా, గుంటూరు ఎస్ఆర్ఓ పరిధిలోని గుంటూరు లో ఉన్న ఎ.ఆర్.సి.సి. రూఫ్ గ్రౌండ్, ఒకటవ మరియు 2వ అంతస్తుల నిర్మాణ పరిధిలో 293.1/2 చ.గ.లు. లేదా 245.83 చ.మీ.లు. అందులో గుంటూరు గ్రామం యొక్క డో.నం.438లో టి.పి.నం.12 ప్రకారం బేరింగ్ ప్లాట్ నం.లు. 45 మరియు 46 భాగాలు, పాత మూల్యాంకనం నం.17416/బి, ప్రస్తుత మూల్యాంకనం నం.58920 ఉన్న హద్దులు : డో.నం.8-21-8/3. తూర్పు: 40.0" వెడల్పు బజార్, దక్షిణం: పటిమల్ల ఊర్మిళ కు చెందిన స్థలం, పడమర: బొడ్డపాటి ఇందిరాదేవికి చెందిన స్థలం, ఉత్తరం: లగడసాని లింగయ్యకు చెందిన స్థలం.

క్ర.సం.2 : రుణగ్రహీత/సహ రుణగ్రహీత పేరు మరియు చిరునామా : 1. మెసెర్స్. శ్రీ.వరలక్ష్మి ఏజెన్సీస్, దీని ప్రొప్రైటర్. శ్రీ.సప్ప వీర వెంకట సత్యనారాయణ ద్వారా ప్రాతినిధ్యం, కార్యాలయం : డో.నం.16/330/3, వెంకటేశ్వర థియేటర్ ఎదురు, సత్యనారాయణపురం, గుడివాడ, ఆంధ్రప్రదేశ్-521 301. 2. శ్రీ.సప్ప వీర వెంకట సత్యనారాయణ, తండ్రి. సప్ప కోటేశ్వరరావు, వయసు సుమారు 50 సం॥లు. 3. శ్రీమతి. సప్ప శైమల, భర్త. సప్ప వీర వెంకట సత్యనారాయణ, వయసు సుమారు 50 సం॥లు. ఇరువురి నివాసం : నం.15/228-1, కొత్తపల్లి వారి వీధి, వయసు సుమారు 50 సం॥లు., ఇరువురి నివాసం : నం.15/228-1, కొత్తపల్లి వారి వీధి, దుంపలబడి బజార్, సత్యనారాయణపురం, గుడివాడ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-521 301. మా విజయవాడ శాఖ లోన్ ఎకౌంట్ నం., డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం : 26.08.2023, రూ.11,33,50,440.33/-.

ఆస్తి షెడ్యూల్ : ఆస్తి-1 : కృష్ణాజిల్లా యొక్క గుడివాడ ఎస్.ఆర్.ఓ. పరిధిలోని గుడివాడ మున్సిపాలిటీ పరిధిలో వార్డు నం.16 లో ఉన్న మూల్యాంకనం నం.1068014486, బేరింగ్ డో.నం.16/330-3, ఆర్.ఎస్.నం.134/2లో ఎ.ఆర్.సి.సి. రూఫ్ భవనం కలిగి ఉన్న గ్రౌండ్+3 అప్పర్ ఫ్లోర్స్ నిర్మాణ పరిధిలో 150.0 చ.గ.లు. లేదా 125.41 చ.మీ.లు. ఉన్న హద్దులు : హద్దులు : తూర్పు: కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సరిహద్దు గోడ : 37.6 అ.లు., దక్షిణం: మున్సిపల్ బజార్ : 33.6 అ.లు., పడమర: నారెడ్ల ఝాన్సీ ఆస్తి : 38.6 అ.లు., ఉత్తరం: సంగిరెడ్డి దుర్గారావు ఆస్తి : 38.6 అ.లు. ఆస్తి-2 : షాప్ నం.1- తేది 16.102012న రిజిస్టర్ చేయబడిన సేల్ డీడ్ వైడ్ దీని డాక్.నం.6193/2012 ద్వారా శ్రీమతి. సప్పా శ్యామల, భర్త. వీర వెంకట సత్యనారాయణకు చెందిన అవిభక్త వాటా విస్తీర్ణం 15.0 చ.గ.లు. బయట 2797.7/9 చ.గ.లు. తో ప్లింత్ ఏరియా 510.0 చ.అ.లు. తో పాటు అన్నీ ఇతర ఉమ్మడి ఉపకరణాలు బేరింగ్ డో.నం.16/330-1-షాప్ నం.1, మూల్యాంకనం నం.1068020075, ఆర్.ఎస్.నం.189/2, 1వ ప్రతి : షాప్ నం.1 కొరకు అవిభక్త వాటా పరిధిలో 15.0 చ.గ.లు. బయట 2797.7/9 చ.గ.లు., హద్దులు : తూర్పు: మున్సిపల్ బజార్, దక్షిణం: మున్సిపల్ బజార్, పడమర: దసిక జగన్నాథం, వురిటి నగ్గిహకు చెందిన [illegible]

[illegible]

క్ర.సం.3 : [illegible] **ATVJVI00926**, [illegible] 26.08.2023, [illegible]

[illegible]

తేది : 15.09.2023 అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ/హైదరాబాద్ హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్

సుప్రీంకోర్టుకు వివరాలిస్తాం

- అత్యవసర ఔషధ ధరల నియంత్రణ విధానంపై కేంద్రం

న్యూఢిల్లీ : అత్యవసర, ప్రాణాలను రక్షించే ఔషధాల ధరల నియంత్రణకు అనుసరించే విధానాన్ని సుప్రీంకోర్టులో సమర్పించేందుకు కేంద్రప్రభుత్వం అంగీకరించింది. ఈ మేరకు తాజా అఫిడవిట్‌ను దాఖలు చేస్తామని కేంద్ర ప్రభుత్వం తరపున అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య బాటి ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనానికి తెలిపారు. ఆల్ ఇండియా డ్రగ్ యాక్షన్ నెట్‌వర్క్ తరపున సీనియర్ న్యాయవాది కొలిన్ గొన్సాల్వేస్ దాఖలు చేసిన పిటిషన్ విచారణను అక్టోబర్ 4కు సుప్రీంకోర్టు ధర్మాసనం వాయిదా వేసింది. ఔషధ ధరల నియంత్రణ విధానం 2013ను సవరిస్తూ గత ఏడాది నవంబర్‌లో కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అత్యవసర, ప్రాణాలను రక్షించే ఔషధాల ధరలను సవరించింది. కొన్ని అత్యవసర ఔషధాల ధరల నియంత్రణను ప్రభుత్వ నియంత్రణ సంస్థ అయిన నేషనల్ ఫార్మాస్యూటికల్ ప్రైసింగ్ అథారిటీ నుంచి కేంద్రం తప్పించింది. దీనిని వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా డ్రగ్ యాక్షన్ నెట్‌వర్క్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. కొన్ని నెలలుగా సుప్రీంకోర్టు ఈ పిటీషన్‌ను విచారిస్తుంది.

నన్నయలో అద్విక టెక్ ప్రారంభం

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో అద్విక 23 యూని వర్సిటీ టెక్నికల్ ఫెస్టివల్ ప్రోగ్రామ్‌ను ఘనంగా నిర్వహించారు. రెం డు రోజుల అద్విక 23 ప్రోగ్రా మ్‌ను గురువారం యూని వర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో ప్రారంభించారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని పలు విశ్వ విద్యాలయ ప్రాంగణాల నుం చి సుమారు 1200 మంది విద్యార్థులు పాల్గొ న్నారు. అద్విక ప్రోగ్రామ్‌కు యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావు కన్వీ నర్‌గా, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి బి.లక్ష్మీ కోకన్వీనర్‌గా వ్యవహరించారు.

ఈ సందర్భంగా విసి ఆచార్య కె.పద్మరాజు, రిజిస్ట్రార్ ఆచార్య జి. సుధాకర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థులలో సజనాత్మకతను పెంచడానికి ఇటువంటి ఫెస్టివల్స్ దోహదపడ తాయన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందుం టున్నారని, ఇంజనీరింగ్ రంగంలో ఉన్న అవకాశాలును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టెక్నాలజీ సమర్థవంతంగా ఉపయోగించుకుంటే ఉన్నత స్థానా లకు చేరుకుంటామన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థు లు ప్రదర్శించిన ఫ్లాష్ మాబ్ డాన్స్ అందరినీ ఆకట్టుకుంది.

కేంద్ర మంత్రి నెం.1 అవినీతిపరుడు

- కైలాష్ మేఘ్వాల్ ఆరోపణ
- సస్పెండ్ చేసిన బిజెపి

న్యూఢిల్లీ : రాజస్థాన్ సీనియర్ నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి వసుంధర రాజె విధేయుడు కైలాష్ మేఘ్వాల్ (89)ను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బిజెపి సస్పెండ్ చేసింది. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ నెంబర్ 1 అవినీతిపరుడని, ఆయన్ని కేంద్ర క్యాబినెట్ నుంచి తప్పించాలని మేఘ్వాల్ ప్రధాని నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు. కైలాష్ గతంలో రాజస్థాన్ శాసనసభ స్పీకర్‌గా పనిచేశారు. రాష్ట్రంలోని చురా జిల్లాలో అధికారిగా పనిచేసినప్పుడు అర్జున్ కోట్లాది రూపాయలను ముడుపులుగా పుచ్చుకున్నాడని గత నెలలో ఆరోపించారు. రాజస్థాన్ శాసనసభకు డిసెంబర్‌లో ఎన్నికలు జరగనున్నాయని, పార్టీలో కింది స్థాయి నుంచి పై స్థాయి వరకూ అంతర్గత కుమ్ములాటలు జరుగుతున్నాయని కైలాష్ తెలిపారు. అర్జున్ వ్యవహారంపై ఇప్పటికే ప్రధాని మోడీకి లేఖ రాశానని, ఆయన లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయాల్సిందిగా ఎన్నికల కమిషన్‌ను కూడా కోరతానని చెప్పారు. రాబోయే శాసనసభ ఎన్నికలలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని, బిజెపి అభ్యర్థిని వేలాది ఓట్ల మెజారిటీతో ఓడిస్తానని తెలిపారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని పరి రక్షించాలి

- ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకోవడానికి విద్యార్థులు పెద్ద ఎత్తున పోరాడాలని ఎమ్మెల్సీ ఇళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కాకినాడ జిల్లావ్యాప్తంగా నిర్వహించిన విద్యార్థి సంగ్రామ సైకిల్ యాత్ర ముగింపు సభ కాకినాడ మెక్లారిన్ స్కూల్ ఆవరణలో గురువారం నిర్వహించారు. 7 రోజులపాటు 200 కిలోమీటర్లు ఈ యాత్ర సాగింది. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పి.వరహాలు అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఎంఎల్‌సి ఐవి మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల నుంచి యూని వర్సిటీ స్థాయి వరకు అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలను తిరోగమన దిశలో నడిపిస్తోందన్నారు. విద్యారంగం ప్రయివేటీకరణకు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పూనుకుంటోందని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లు, కళాశాలల్లోని సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణంలో పలు ప్రాంతంలోని విద్యాసంస్థలను సందర్శించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఎ.అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్యాన్లు లేవని, ఇంతవరకు పాఠ్యపుస్తకాలు అందలేదని తెలిపారు. జిఒ 77ను ప్రవేశపెట్టి పీజీ విద్యార్థులకు విద్యాదీవెన లేకుండా చేశారని, దీంతో పేదలు ఉన్నత చదువులకు వెళ్లకుండా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేశారన్నారు. జిఒలు 107, 108 ద్వారా వైద్య విద్యను ప్రయివేటుపరం చేస్తున్నారని విమర్శించారు. సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, నాడు-నేడు ద్వారా మరమ్మతులకు నిధులు కేటాయించాలని, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు రూ.3 వేలకు పెంచాలని, సన్న బియ్యం సరఫరా చేయాలని, పీజీ విద్యార్థులకు విద్యా దీవెన అందించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాల ని, ఖాళీ పోస్టులను భర్తీ చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు శ్రీకాంత్, వాసు, కృప, సాహిత్, లోవరాజు, సిద్ధు, చిన్ని, వెంకటేష్, అరుణ్, గోపాల్, సంజయ్, ఆద్యర్శ, పవన్, నాని, పావని, విశాలాక్షి, హేమ, అభిషేక్, తేజ పాల్గొన్నారు.

పోలవరం కాలువ గట్టును తవ్వేస్తున్న మట్టిమాఫియా

ప్రజాశక్తి - ఉంగుటూరు (ఏలూరు జిల్లా)

ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలంలోని కైకరం, చేబ్రోలు గ్రామాల్లో గ్రావెల్, కంకర గుట్టలను అక్రమంగా నిల్వ చేస్తున్నారు. గ్రావెల్ అవసరమైనవారు అనుమతులున్న క్వారీల ద్వారా కొనుక్కోవాల్సి ఉంది. ఇప్పుడు మట్టి మాఫియా రూటు మార్చింది. శని, ఆదివారాల్లో రాత్రిళ్లు పోలవరం కాలువ గట్టు నేలను, కంకర గుట్టలను తవ్వేసి భారీ వాహనాలతో ఖాళీ ప్రాంతాల్లో నిల్వ చేసి అమ్ముకుంటున్నారు. ఎలాంటి మైనింగ్, చెస్‌లు లేకుండా కంకర నిల్వలు, అమ్మకాలు సాగిస్తున్నారు. నిబంధలనకు విరుద్ధమైనా సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పోలవరం కాలువ గట్టు నేలలో నాణ్యమైన కంకర లభ్యమౌతుంది. దీనికి మంచి గిరాకీ, ధర ఉంటుంది. ఈ క్రమంలో రాత్రిళ్లు కాలువ గట్టు నేలను తవ్వేసి కంకరను తరలించి భారీ ఎత్తున కొండల్లా నిల్వలు ఉంచి సొమ్ము చేసుకుంటున్నారు.

పర్యాటక ఎక్స్‌లెన్స్ అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరం

ఈనెల 27న ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకొని ట్రావెల్ అండ్ టూరిజం ఇండస్ట్రీలోని వివిధ రంగాలలో ఉత్తమ సేవలు అందించి ప్రతిభ కనబర్చిన వారికి ఎక్సలెన్సు అవార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా పర్యాటక అండ్ సాంస్కతిక శాఖాధికారి పి.ఎన్.వి. లక్ష్మీనారాయణ కోరారు. దరఖాస్తు ఫారం, వివరాణాత్మక మార్గదర్శకాలను వెబ్ సైట్ www.aptourism.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 19 సాయంత్రం 5 గంటల లోపు పోస్టు ద్వారా ముఖ్య కార్యనిర్వహణాధికారి, ఎపి టూరిజం అథారిటీ, 5వ అంతస్తు, స్టాలిన్ కార్పొరేట్, ఆటోనగర్, విజయవాడ. 520007 నకు అందేలా సమర్పించాలని ఒక ప్రకటనలో కోరారు.

భారత ప్రభుత్వము, మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
సత్యమేవ జయతే
రికవరీ ఆఫీసర్-II కార్యాలయం: 31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం - 530020. ఇ-మెయిల్ ఐడి: ro2.drtvpatnam@gmail.com. ఫోన్: 0891-2957045

ప్రొక్లమేషన్ ఆఫ్ సేల్ - కమ్ - ఇ-వేలం అమ్మకపు నోటీసు
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క రెండవ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
RP/360/2019 in OA/91/2018

(1) కెనరా బ్యాంక్, చంద్రమౌళీ నగర్ బ్రాంచ్, గుంటూరు (ఎఆర్ఎమ్‌బి, విజయవాడ ద్వారా) వర్సెస్ M/s. **ముఖేష్ రైస్ ఇండస్ట్రీస్ మరియు ఇతరుల** మధ్యనున్న **ఒ.ఎ. నెం.91/2018 నకు** సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు ఋణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సెక్షన్ 19(22) పరిధిలోని **గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం** వారిచే రికవరీ సర్టిఫికెట్ **06.03.2020 తేదిన** జారీచేయబడినది & దానిని అమలు పరచు నిమిత్తం క్రింద సంతకందారునికి పంపటమైనది.

(2) రికవరీ సర్టిఫికెట్‌లో సూచించిన **రూ.2,18,93,038.16/- (అక్షరాల రెండు కోట్ల పద్దెనిమిది లక్షల తొంభై మూడు వేల ముప్పై ఎనిమిది రూపాయలు మరియు పదహారు పైసలు)** తో తేది. 17.11.2017 నుండి 13% చొప్పున నెలవారి తదుపరి వడ్డీ, ఖర్చులు వగైరా ఈ క్రింది సర్టిఫికెట్ డెటార్స్ నుండి వసూలు చేయుటకు **ఆర్.పి.నెం.360/2019** నందలి తీర్మానములు అమలుపరచుటకు క్రింది సంతకందారు చర్యలు చేపట్టినారు.

(CD-1) M/s. **ముఖేష్ రైస్ ఇండస్ట్రీస్, ప్రొప్రయిటర్: శ్రీమతి దళవాయి నాగమల్లేశ్వరి,** బొండారు వీరయ్య వీధి, కమ్మ శేషయ్య గ్రౌండ్స్, సూర్యదేవర ఎస్టేట్, ఏటూకూరు రోడ్డు, గుంటూరు-522003.

(CD-2) **శ్రీమతి దళవాయి నాగమల్లేశ్వరి, భర్త: సుబ్బారావు,** డి.నెం 3/7, విద్యానగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్.

(3) తేది 06.05.2023 నాటికి బకాయి రూ. 4,26,26,863.66 (తేది 06.05.2023 వరకు వడ్డీ లెక్కించబడినది) + భవిష్య వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు వగైరాలు పొందుటకు రికవరీ ప్రొసీడింగ్స్ ప్రారంభించడమైనది.

(4) సర్టిఫికెట్ డెటార్స్‌కి చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింద తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరచిన వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, సమయం, బిడ్ ఫామ్ దాఖలు చేయు ఆఖరి తేది, రిజర్వు ధర, బయానా, బిడ్ పెంచు మొత్తం మొ॥నవి ప్రతి ఐటమ్ / షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్లు సమర్పించుటకు చివరి తేది: 18.10.2023, సా॥ 4 గం.ల వరకు **వేలం తేది: 20.10.2023**

షెడ్యూలు	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర	ధరావత్తు సొమ్ము	బిడ్ పెంపుదల	వేలం సమయం*
షెడ్యూల్-ఎ	290.4 చ॥గ॥ ఖాళీ స్థలం	రూ.22,50,000/-	రూ.2,25,000/-	రూ.20,000/-	ఉ॥ 11.00 గం.ల నుండి మ॥ 12.00 గం.లవరకు
షెడ్యూల్-సి	70 చ॥గ॥ ఖాళీ స్థలం	రూ.18,90,000/-	రూ.1,89,000/-	రూ.20,000/-	

* ఇ-వేలం సమయం - ఆటో ఎక్స్‌టెన్షన్ పద్ధతిలో ప్రతి సారి 5 నిమిషములు పొడిగించబడుతుంది అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినచో వేలం 5 నిమిషములు పొడిగించబడుతుంది.

(5) సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా **ఆన్‌లైన్ ఇ-వేలం** నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. **సర్వీస్ ప్రొవైడర్ వివరములు: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్,** సంప్రదించవలసిన వ్యక్తి పేరు: **శ్రీ ధరణి కృష్ణ, ఫోన్: 9948182222,** ఇ-మెయిల్: **andhra@c1india.com**

(6) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొన్నవారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ **https://www.bankeauctions.com** ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారమ్‌లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

(7) ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ.ఎమ్.డి. సొమ్ము ఆర్.టి.జి.ఎస్. / నెఫ్ట్ / ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా **కెనరా బ్యాంక్, ఎఆర్ఎమ్ బ్రాంచ్, విజయవాడ వారి అకౌంట్ నెం. 209272434, IFSC Code:CNRB0006682** వారికి క్రెడిట్ చేయవలెను మరియు బిడ్ ఫారమ్‌లు పైన తెలిపిన టేబుల్ నందు గల ఆఖరితేదీలోగా సమర్పించవలెను మరియు పూర్తిచేసిన బిడ్ ఫారమ్స్‌ను, ఆథార్ కార్డు, పాన్‌కార్డు కాపీ, ఐడి ప్రూఫ్, ప్లాట్ నెంబరు, అడ్రస్ ప్రూఫ్ మరియు ఇఎమ్‌డి డిపాజిట్ ప్రూఫ్ మొదలగునవి దిగువ సంతకందారునికి రిజిష్టర్డు పోస్టు / స్పీడ్ పోస్టు / కొరియర్ ద్వారా **19.10.2023 సాయంత్రం 4 గంటల** లోపు అందేటట్లు పంపవలెను. పోస్టల్ ఆలస్యమునకు బాధ్యత వహించబడదు.

(8) వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు వేలం నియమ నిబంధనలు, విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, షెడ్యూలు ఆస్తి వివరాలు తెలుసుకొనుటకు **శ్రీ కారుమంచి కుమార్, ఛీఫ్ మేనేజర్ (మొబైల్ నెం.8331011695),** ఇ-మెయిల్ ఐడి:**armvij@canarabank.com** వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. ఔత్సాహిక బిడ్డర్లు బిడ్ సమర్పించేముందు స్వయంగా ఆస్తి ఎన్‌కంబరెన్సు సర్టిఫికెట్‌లు మరియు ఆస్తి టైటిల్ గురించి పరీక్షించుకొని తృప్తి చెంది వేలంలో పాల్గొనవలెను. దిగువ సంతకందారు ధృవీకరించిన విజయవంతమైన బిడ్డర్‌కు ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ డాక్యుమెంట్లను బ్రాంచ్ హెడ్ గారు అందచేస్తారు.

షెడ్యూలు ఆస్తి వివరములు

షెడ్యూల్ "ఎ": గుంటూరు జిల్లా, గుంటూరు ఎస్ఆర్ఒ(ఆర్ఒ), గుంటూరు రాజీవ్ గాంధీనగర్, 10వ లేన్, క్రొత్త గుంటూరు రైల్వే స్టేషన్ ఎదురుగా, సమీప డోర్ నెం. 7-4-710/1, డి.నెం. 393/BA గల **290.4 చ॥గ॥ ఖాళీ స్థలం. హద్దులు:** తూర్పు: రైల్వే రోడ్డు, ఉత్తరం: రోడ్డు, పడమర: శ్రీమర్తి వెంకటేశ్వర్లు, దక్షిణం: వి. వెంకట సుభేష్.

షెడ్యూల్ "సి": గుంటూరు జిల్లా, గుంటూరు ఎస్ఆర్ఒ(ఆర్ఒ), అరండల్ పేట, డొంకరోడ్డు, 10వ లేన్, పాములపాటి హైట్స్ ప్రక్కన, బ్లాక్ నెం. 12, క్రొత్తవార్డు నెం. 5, టి.ఎస్.నెం. 714, డి.నెం. 169, డోర్ నెం. 7-16-157 గల **70 చ॥గ॥ ఖాళీ స్థలం. హద్దులు:** తూర్పు: పాములపాటి హైట్స్‌అపార్ట్‌మెంట్, ఉత్తరం: పాములపాటి హైట్స్‌అపార్ట్‌మెంట్, పడమర: పి. వెంకటరమణ, దక్షిణం: డొంక రోడ్డు.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద తేది.30-08-2023 న జారీచేయడమైనది)

సం/- బి.ఎన్.ఎస్.వి.ఎస్.కె. బంగార్రాజు, రికవరీ ఆఫీసర్-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

లక్ష్యానికి దూరంగా ఆయుష్మాన్ భారత్

- సవాలక్ష నిబంధనలతో పథకానికి తూట్లు
- అర్హత ఉన్నా అవరోధాలు
- పేదలకు లభించని బీమా ధీమా
- అవినీతిని ఎండగట్టిన కాగ్

న్యూఢిల్లీ : దేశంలో ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి ఆరోగ్య రక్షణ కల్పించేందుకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఐదేళ్ల క్రితం ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ (ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన-పిఎం జెఎవై) ఆశించిన లక్ష్యాలను చేరుకోవడంలో విఫలమైంది. 2011 సామాజిక-ఆర్థిక కులగణన (ఎస్ఇసిసి) ఆధారంగా దేశ జనాభాలో 40 శాతం మందిని ఈ పథకానికి అర్హులుగా గుర్తించారు. ఈ పథకం అద్వితీయ విజయాన్ని సాధించిందని, అందరికీ ఆరోగ్యం అందించాలన్న లక్ష్యానికి చేరువగా దేశాన్ని తీసుకుపోయిందని బిజెపి శ్రేణులు గొప్పలు చెప్పుకున్నాయి. వాస్తవ పరిస్థితి మాత్రం ఇందుకు భిన్నంగా కన్పిస్తోంది.

ఆయుష్మాన్ భారత్ కార్డు ఉన్న వారిని ఆస్పత్రులలో చేర్చుకునేందుకు కొన్ని యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయి. బిల్లుల చెల్లింపులో నెలల తరబడి జాప్యం జరుగుతోందని వాటి వాదన. ఒకవేళ ఏ ఆస్పత్రి అయినా దయతలచి చేర్చుకున్నప్పటికీ బిల్లుల విషయానికి వచ్చేసరికి పేచీ పెడుతున్నాయి. ఉదాహరణకు ముంబయికి చెందిన ఓ వ్యక్తికి రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రమైన గాయం కావడంతో ఆయనను ఆస్పత్రిలో చేర్చారు. తొలుత ఆయుష్మాన్ భారత్ కింద ఆయనను చేర్చుకునేందుకు నిరాకరించినా చివరికి అంగీకరించి శస్త్రచికిత్స చేశారు. దురదృష్టవశాత్తూ ఆపరేషన్ విజయవంతం కాకపోవడంతో ఆయన చనిపోయారు. ఆస్పత్రి బిల్లు మూడు లక్షల రూపాయలు కట్టి తీరాల్సిందేనని యాజమాన్యం ఒత్తిడి తెచ్చింది. మోడీ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఐదు లక్షల రూపాయల బీమా సొమ్ము నుంచి దానిని మినహాయించుకోవాలని కుటుంబసభ్యులు ఎంతగా వేడుకున్నా వినలేదు. చివరికి వారు గ్రామంలోని తమ భూమిని తనఖా పెట్టి, వచ్చిన సొమ్ముతో ఆస్పత్రి బిల్లు చెల్లించారు. ఇది కేవలం ఓ ఉదాహరణ మాత్రమే. ప్రైవేటు ఆస్పత్రులకు వెళితే ఇలాంటి ఉదంతాలు కోకొల్లలు.

ఆది నుంచీ అడ్డంకులే

ఆయుష్మాన్ భారత్ పథకం సమాజంలోని అట్టడుగు వర్గాల వారి కోసమే ఉద్దేశించినప్పటికీ దాని రూపకల్పనలో అనేక అంశాలను విస్మరించారు. ఫలితంగా అర్హత ఉన్న వారికి కూడా అవరోధాలు ఎదురవుతున్నాయి. ఈ పథకంలో పేరు నమోదు చేసుకోవడంతోనే సమస్యలు మొదలవుతున్నాయి. ముందుగా ఆధార్, రేషన్, శ్రమకార్డు నుండి ఎన్‌టైటిల్ లెటర్ వంటి పత్రాలు అవసరమవుతాయి. ఆధార్, రేషన్ కార్డులలో ఉన్న పేరు, ఎస్ఇసిసి జాబితాలోని పేరు ఒకేలా ఉంటేనే రిజిస్ట్రేషన్ జరుగుతుంది. ప్రధాని మోడీ ఉచిత ఆరోగ్య బీమా పథకంలో చేరడానికి ఇవి తొలి అవరోధాలు. పథకంలో చేరడానికి ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని అధికారులు చెబుతున్నప్పటికీ వాస్తవానికి అది ఉచితంగా జరగడం లేదు. ఆయుష్మాన్ భారత్ కార్డు వస్తుందో లేదో తెలియకపోయినా పేరు నమోదు చేసుకోవడానికే వంద నుండి రెండు వందల రూపాయల ముడుపు సమర్పించుకోవాల్సి వస్తోంది.

లబ్దిదారుల జాబితాలో సంపన్నులు

పేదలలో పేదలైన నిరుపేదలకు ఈ పథకంలో చోటు లేకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. మరోవైపు సంపన్నులు, ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వారు అధికారులను ప్రసన్నం చేసుకొని లబ్దిదారులుగా చేరిపోతున్నారు. ఈ సంవత్సరం ఆగస్ట్ నాటికి దేశంలోని 24 కోట్ల మందిని ఆయుష్మాన్ భారత్ పథకంలో చేర్చి వారికి కార్డులు జారీ చేశారు. అంటే పథకాన్ని ప్రారంభించిన ఐదు సంవత్సరాల తర్వాత కూడా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన వారిగా గుర్తించిన వారిలో 58% శాతం మందిని ఈ పథకంలో చేర్చలేదు. 2019-21 కాలానికి సంబంధించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే ప్రకారం...ప్రభుత్వ నిధులతో నడుస్తున్న ఆరోగ్య బీమా పథకాలలో లబ్ది పొందుతున్న కుటుంబాలలో (కుటుంబసభ్యులలో కనీసం ఒకరైనా లబ్దిదారుగా ఉంటే చాలు) మూడింట ఒక వంతు మాత్రమే పేద కుటుంబాలు కాగా మిగిలినవి సంపన్న కుటుంబాలే. అంటే పేదలకు అందాల్సిన ప్రయోజనాలను సంపన్నులు దొడ్డిదారిన సొంతం చేసుకుంటున్నారన్న మాట.

నిజమైన లబ్దిదారులకు మొండిచేయి చూపుతూ, ధనిక కుటుంబాల ప్రలోభాలకు లోనై వారిని పథకంలో చేరుస్తుండడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుకారిపోతోంది. దీనికి అధికార యంత్రాంగమే కారణం. లబ్దిదారుల ఎంపిక సరిగా జరగకపోవడంతో పాటు ఎంపికైన వారి విషయంలో కూడా సరైన శ్రద్ధ కనబరచడం లేదు. పైగా బీమా కంపెనీలు తమ మాయాజాలంలో ప్రభుత్వ ఖజానాను కొల్లగొడుతున్నాయి. ఆయుష్మాన్ భారత్ పథకంలో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని ఇటీవల కాగ్ ఎండగట్టింది. గత ఐదు సంవత్సరాలలో ఈ పథకానికి బడ్జెటరీ కేటాయింపులు 360% పెరిగాయి. అయినా పేదలకు అవసరమైన ఆరోగ్య రక్షణ లభించడం లేదు.

ప్రమాదానికి గురైన ప్రాంతంలో బొకే, జాహ్నవి చిత్రం

భారతీయ విద్యార్థిని మృతి

పూర్తిస్థాయి విచారణకు బైడెన్ సర్కారు హామీ

వాషింగ్టన్ : అమెరికాలో పోలీస్ పెట్రోలింగ్ వాహనం ఢీకొని భారతీయ విద్యార్థి మరణించిన ఘటనపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈ ప్రమాదంపై చులకనగా మాట్లాడిన పోలీసు అధికారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత ఎంబసీ అమెరికా ప్రభుత్వాన్ని కోరింది. అమెరికాలోని సియాటిల్‌లో జనవరి 23న పోలీస్ పెట్రోలింగ్ వాహనం మితిమీరిన వేగంతో పాటు, రాంగ్ రూట్‌లో వచ్చి ఢీ కొనడంతో తెలుగు విద్యార్థిని జాహ్నవి కందుల మృతి చెందారు. ఈ ప్రమాదం గురించి ఒక పోలీసు అధికారి చులకనగా మాట్లాడినప్పుడు అతని బాడీ కెమెరాలో నమోదైన వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. ఆ పోలీసు అధికారి నవ్వుతూ 'లేదు, ఓ రెగ్యులర్ పర్సన్. యా, జస్ట్ 1100 డాలర్ల చెక్ రాయండి' అని వ్యాఖ్యానించాడు. ఈ ప్రమాదంపైనా, పోలీసు అధికారిపైనా సాధారణ ప్రజలతోపాటు అమెరికా చట్ట సభ్యులు కూడా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అమెరికాలోని భారత రాయబారి తరంజిత్‌సింగ్ కూడా ఈ ప్రమాద అంశాన్ని వాషింగ్టన్‌లో అత్యున్నత స్థాయిలో లేవనెత్తారు. దీంతో జాహ్నవి కందుల మృతిపై త్వరితగతిన విచారణ పూర్తి చేస్తామని, బాధ్యులైన పోలీసు అధికారుల్ని న్యాయస్థానం ముందు నిలబెడతామని అమెరికా ప్రభుత్వం భారత్‌కు హామీ ఇచ్చింది.

మితిమీరిన వేగంతో ఢీకొన్న పోలీసు వాహనం

జనవరి 23న ప్రమాద సమయంలో పోలీసు వాహన వేగం గంటకు 119 కి.మీలుగా ఉందని, మితిమీరిన వేగంతో ఢీకొనడంతో ఆమె దాదాపు 100 అడుగుల దూరం ఎగిరిపడినట్లు అమెరికాకు చెందిన ఒక వార్తాసంస్థ సోమవారం తెలిపింది. ఓ డ్రగ్స్ కేసు దర్యాప్తునకు బయల్దేరిన పోలీసు అధికారి కెవిన్ దేవ్ ప్రమాద సమయంలో గంటకు 119 కి.మీల వేగంతో ప్రయాణించినట్లు సియాటిల్ పోలీసు విభాగం ఒక నివేదికలో తెలిపింది. పెట్రోలింగ్ వాహనం మూడింతల వేగంతో ప్రయాణిస్తుండ టంతో ఆమెకు ప్రమాదాన్ని గుర్తించే, తప్పించుకునే సమయం కూడా లభించలేదని పోలీసులను ఉటంకిస్తూ మరో వార్తాసంస్థ తెలిపింది. తీవ్ర గాయాలపాలైన ఆమెను హార్బర్‌వ్యూ మెడికల్ సెంటర్‌కు తరలించగా.. అప్పటికే మరణించారు. నార్త్‌ఈస్టర్న్ యూనివర్సిటీ సియాటిల్ క్యాంపస్ లో చదువుతోన్న, కర్నూలు జిల్లా ఆదోనికి చెందిన కందుల జాహ్నవి(23).. ఈ డిసెంబర్‌లో మాస్టర్స్ పట్టా పొందాల్సింది. జనవరి 23న కళాశాల నుంచి ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డు దాటుతుండగా పోలీసు వాహనం ఢీకొని ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై సియాటిల్ నగరానికి చెందిన ఓ పోలీసు అధికారి చులకనగా మాట్లాడారు. కెవిన్ దేవ్ తప్పు చేసి ఉండవచ్చునని, అయితే దీనిపై నేర విచారణ అవసరం లేదని చులకనగా మాట్లాడారు.

అమెరికా పోలీసు అధికారిపై చర్యలకు సిఫార్సు కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ మంత్రికి సిఎం జగన్ లేఖ

అమెరికాలో మృతిచెందిన కందుల జాహ్నవి విషయం లో అమానవీయంగా మాట్లాడిన అమెరికా పోలీసు అధికారిపై చర్యలకు సిఫార్సు చేయాలని కేంద్ర విదేశీ వ్యవహారాలశాఖ మంత్రి జయశంకర్‌ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు గురువారం లేఖ రాశారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న ఏపి ప్రభుత్వం వెంటనే ఆమె కుటుంబాన్ని, తెలుగు అసోసియేషన్‌ను సంప్రదించి మృతదేహాన్ని కర్నూలు జిల్లాలో ఆమె స్వగ్రామానికి తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లూ చేసిందని తెలిపారు. అయితే జాహ్నవి మరణంపై దర్యాప్తు చేస్తున్న ఒక పోలీసు అధికారి ఆమె మరణాన్ని అపహాస్యం చేస్తున్నట్లు వచ్చిన వీడియోను కూడా అందరూ గమనించే ఉంటారని, ఆ వీడియోలో ఒక అమాయక విద్యార్థి జీవితాన్ని తక్కువ చేసి మాట్లాడారని పేర్కొన్నారు. ఆ వీడియోలో ఒక అమాయక విద్యార్థి జీవితాన్ని తక్కు వ చేసి మాట్లాడారని పేర్కొన్నారు. తప్పుచేసిన పోలీసులపై కఠిన చర్యలకు సిఫార్సు చేయాలని, భారతీ యులకు విశ్వాసం, భరోసా కల్గించేలా చర్యలు ఉండాలని తెలిపారు. ఈ విషయంలో వ్యక్తిగత జోక్యం చేసు కోవాలని అభ్యర్థిస్తున్నట్లు వివరించారు. ఈ దురదృష్టకర పరిస్థితిపై సమగ్ర దర్యాప్తు జరపాలని కోరారు.

అనంత్‌నాగ్ జిల్లాలో ఉగ్రవాదులను చుట్టుముట్టిన బలగాలు..!

శ్రీనగర్: దక్షిణ కశ్మీర్‌లోని అనంత్‌నగర్ జిల్లా కోకెర్‌నాగ్‌లో భద్రతా బలగాలు గురువారం సైతం ఆపరేషన్ చేపట్టాయి. సంఘటనా స్థలం వద్ద ఉగ్రవాదులు దాక్కున్నారనే సమాచారం మేరకు.. అధికారులు పారా కమాండోలను రంగంలోకి దింపారు. ఉజైర్ ఖాన్ సహా మరో ఇద్దరు ఉగ్రవాదులను దాక్కోగా చుట్టుముట్టినట్లు పోలీసులు తెలిపారు. ఉగ్రవాదులిద్దరికి లష్కరే తోయిబాతో సంబంధాలున్నాయని పేర్కొన్నారు. సంఘటనా స్థలంలో ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. అయితే, నిన్న జరిగిన ఎదురుకాల్పుల్లో కర్నల్ మన్‌ప్రీత్ సింగ్, మేజర్ ఆశిష్, జమ్మూ కశ్మీర్ పోలీస్ విభాగానికి చెందిన హుమాయున్ భట్ కాల్పుల్లో తీవ్రంగా గాయపడ్డారు. తీవ్ర గాయాలకు గురైన ముగ్గురు అధికారులు వీరమరణం పొందారు. అయితే, ఉజైర్‌ఖాన్ కోకెర్‌నాగ్‌లోని నాగమ్ గ్రామ నివాసి. అతను జూన్ 2022లో ఉగ్రవాద సంస్థలో చేరగా.. లష్కరే తోయిబాతో సంబంధాలున్నాయి.

భారత్‌లో బియ్యం ఉత్పత్తి తగ్గుదల

- గతేడాదితో పోల్చితే దాదాపు 3 శాతం పడిపోవచ్చు
- యుఎస్‌డిఎ అంచనా

న్యూఢిల్లీ: గతేడాదితో పోల్చితే భారత్‌లో బియ్యం ఉత్పత్తి తగ్గొచ్చని అమెరికా వ్యవసాయ శాఖ (యుఎస్‌డిఎ) అంచనా వేసింది. భారత్‌లో బియ్యం ఉత్పత్తి 2.94 శాతం పడిపోయి నాలుగు మిలియన్ మెట్రిక్ టన్నులు తగ్గవచ్చని వివరించింది. 2022-2023కి దిగుబడి 136 మిలియన్ మెట్రిక్ టన్నులు కాగా, 2023-2024 సెప్టెంబర్‌లో యుఎస్‌డిఎ అంచనా దిగుబడి 132 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉన్నది. ఆగస్టు దిగుబడి 134 మిలియన్ మెట్రిక్ టన్నులుగా ఉన్నది. 2023-2024 దిగుబడిలో ఖరీఫ్, రబీ ఉత్పత్తి రెండూ ఉన్నాయి. వేసవి నెలల్లో ఉత్పత్తి చేయబడిన బియ్యం కూడా ఉన్నాయని అంచనాపై ఒక వార్త సంస్త తన నివేదికలో పేర్కొన్నది.

యుఎస్‌డిఎ అంచనా ప్రకారం.. భారత్‌లో వరి పండించే ప్రాంతం 47.0 మిలియన్ హెక్టార్లు. ఇది గత నెల నుంచి మారలేదు. గత సంవత్సరంతో పోలిస్తే ఒక శాతం తగ్గటం గమనార్హం.దిగుబడి (కఠినమైన ప్రాతిపదికన) హెక్టారుకు 4.21 టన్నులకు చేరుతుందని అంచనా. 2023 నైరుతి రుతుపవనాలు ఎనిమిదేళ్లలో కనిష్ట స్థాయికి చేరుకోనున్నాయి. సెప్టెంబరు 1 నాటికి భారతదేశానికి, వర్షపాతం లోటు దీర్ఘకాలిక సగటు కంటే కనీసం 8 శాతం తక్కువగా ఉన్నదని నివేదిక పేర్కొన్నది. ఈ రుతుపవనాలలో చాలా వరకు వర్షపాతం అసమానంగా ఉన్నది. ఆగస్టు అత్యంత పొడి నెలలలో ఒకటిగా నమోదు కావటం గమనార్హం. "ఉత్తర ప్రదేశ్, బీహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, పంజాబ్, హర్యానా వంటి రాష్ట్రాలతో కూడిన తూర్పున ఉన్న ఇండో గంగా మైదానం ఆందోళన కలిగించే ప్రాంతాలు" అని నివేదిక పేర్కొన్నది.

విహెచ్‌పి నాయకుడు మణియన్ అరెస్టు

అంబేద్కర్, తిరువళ్లువర్‌లను కించపరిచినందుకు ఎఫ్ఐఆర్

చెన్నై: భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్, తమిళ తత్వవేత్త తిరువళ్లువర్‌లను కించపరుస్తూ ప్రసంగించిన విహెచ్‌పి తమిళనాడు మాజీ ఉపాధ్యక్షుడు ఆర్‌బివిఎస్ మణియన్‌ను చెన్నై పోలీసులు గురువారం అరెస్టు చేశారు. గత సోమవారం టి.నగర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సనాతన ధర్మం గురించి మణియన్ మాట్లాడుతూ అంబేద్కర్, తిరువళ్లువర్‌లను తీవ్రంగా విమర్శించారు. ఈ ప్రసంగం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ప్రసంగంలో షెడ్యూల్డ్ కులాల ప్రజలకు కించపరిచారని, రెండు సమూహాల మధ్య ద్వేషాన్ని పెంచేందుకు ప్రయత్నించారని పేర్కొంటూ చిరుతైగల్ కచ్చి కార్యకర్త సెల్వం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం ప్రకారం వివిధ సెక్షన్ల కింద మణియన్‌పై కేసు నమోదు చేశారు. టి.నగర్‌లోని రాజంబాల్ వీధిలోని ఆయన నివాసంలో మణియన్‌ను అరెస్టు చేసి, సైదాపేట కోర్టులో మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు.

సర్దుబాటు ధోరణి అనివార్యం: గుటెరస్

18నుండి జనరల్ అసెంబ్లీ సమావేశాలు

ఐక్యరాజ్య సమితి : ప్రతి ఒక్కరి ప్రయోజనాల దృష్ట్యా అంతర్జాతీయంగా రాజీ, సర్దుబాటు ధోరణి అనివార్యమని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ పేర్కొన్నారు. ఈ నెల 18 నుండి ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశానికి ప్రపంచ నేతలు, ప్రతినిధులు తరలి రానున్నారు. "ఈ సమయంలో ప్రపంచ నేతలకు నేను చేసే విజ్ఞప్తి ఒక్కటే, ఉదాసీనంగా లేదా నిష్క్రియాపరంగా వుండాల్సిన సమయం కాదిది, ఎవరికి వారు తమ వైఖరే నెగ్గాలని భీష్మించుకుకూర్చొనే సమయమూ కాదు, వాస్తవిక, ఆచరణాత్మకమైన పరిష్కార మార్గాల కోసం అందరూ కలిసి ఒక చోటకు రావాల్సిన సమయమిది.

షట్లర్లందరూ ఇంటికే..

మహిళల డబుల్స్‌లోనూ ఓటమే

కౌలూన్(హాంకాంగ్): హాంకాంగ్ ఓపెన్ సూపర్-500 బ్యాడ్మింటన్ టోర్నీలో భారత షట్లర్ల పోరాటం ముగిసింది. సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో తొలిరౌండ్‌లోనే అందరూ నిష్క్రమించగా.. ప్రి క్వార్టర్స్‌కు చేరిన మహిళల డబుల్స్ రెండు జోడీలు గురువారం పరాజయం పాలయ్యాయి. తానీషా క్రాస్టో- అశ్విని పొన్నప్ప, గాయత్రి గోపీచంద్-ట్రీసా జోలీ జంటలు వరుససెట్లలో ఓడారు. తొలి మ్యాచ్‌లో గాయత్రి-ట్రీసా జోలీ 8-21, 14-21తో మలేషియాకు చెందిన రమాధంతి-రహాయు చేతిలో కేవలం 36నిమిషాల్లోనే ఓడారు. ఇక తానీషా-అశ్విని జోడీ 18-21, 7-21తో జపాన్‌కు చెందిన మట్సుమోటో-నగహారా చేతిలో కేవలం 38 నిమిషాల్లోనే పరాజయాన్ని చవిచూశారు.

ఆసియా క్రీడలకు 191మంది అథ్లెట్లతో ఉత్తర కొరియా

హాంగ్జూ: 2020 కరోనా వైరస్ వ్యాప్తి నుంచి క్రీడలకు దూరంగా ఉంటున్న ఉత్తర కొరియా మనసు మార్చుకుంది. వచ్చే వారం నుంచి చైనా వేదికగా జరిగే ఆసియా క్రీడల్లో ప్రాతినిధ్యం వహించనున్నట్లు, 191మంది అథ్లెట్లతో కూడిన జట్టును పంపనున్నట్లు నిర్వాహకులకు తెలియజేసింది. ఈ మేరకు నిర్వాహకులకు ఆటగాళ్ల జాబితాతో కూడిన లేఖను పంపింది. ఆ లేఖలో అథ్లెటిక్స్, జిమ్నాస్టిక్స్, బాస్కెట్‌బాల్, ఫుట్‌బాల్, వెయిట్‌లిఫ్టింగ్‌తో సహా పలు క్రీడాంశాల్లో తమ అథ్లెట్లు ప్రాతినిధ్యం వహించనున్నట్లు తెలిపింది. 2020లో కరోనా వ్యాప్తి నుంచి ఉత్తర కొరియా సరిహద్దులను మూసివేసింది. ఈ క్రమంలో 2021 ఒలింపిక్స్‌కూ తమ అథ్లెట్లను పంపలేదు. దీంతో అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ 2022 బీజింగ్ వింటర్ ఒలింపిక్స్‌లో ఉత్తర కొరియా జట్టుపై నిషేధం విధించింది. గత నెలలో కజకిస్తాన్ వేదికగా జరిగిన టైక్వాండో పోటీల్లో ఉత్తర కొరియా జట్టు ప్రాతినిధ్యం వహించడంతో సరిహద్దు పరిమితులను సడ లించినట్లు తెలిసింది. సెప్టెంబర్ 19న జరిగే ఫుట్ బాల్ పోటీలో ఉత్తర కొరియా జట్టు తైవాన్‌తో తలప డనుంది. ఇక ఆసియా క్రీడలు ఈనెల 23నుంచి చైనాలోని హాంగ్జూ వేదికగా ప్రారంభం కానున్నాయి.

కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్
CanFinHomes Ltd (Sponsor: CANARA BANK) HOME LOANS • DEPOSITS Translating Dreams into Reality
బ్రాంచి చిరునామా : 40-5-19/17, 1వ అంతస్తు, సిద్ధార్థ కాలేజి బస్టాప్ దగ్గర, మొగల్‌రాజపురం, విజయవాడ - 520010. సెల్ : 7625079119
Email: vijaywada@canfinhomes.com. CIN:L8511OKA1987PLC008699
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 (నెం. 54 యొక్క 2002) లోని సెక్షన్ 13 (2) క్రింద
డిమాండ్ నోటీసు
వీరికి, 1) **శ్రీమతి కృష్ణవేణి తోట** (అప్లికెంట్) భర్త : లేటు తోట శివకుమార్, 14-69, 1వ అంతస్తు, సాయి అపార్ట్‌మెంట్స్, ధనేకుల భూషయ్య వీధి, యనమలకుదురు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520007 మరియు ఇతర చట్టపరమైన వారసులపై.
మీరు, దివంగత తోట శివకుమార్ తో కలిసి మా శాఖనుండి గృహ రుణాలను దిగువ ఆస్తులు తనఖా ఉంచి పొందియున్నారు. **కెన్‌ఫిన్ హోమ్స్ లిమిటెడ్** వారికి నెం.లు 1 & 2 లవారు **రూ. 16,89,680/-** (అక్షరాలా పదహారు లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందల ఎనభై రూపాయలు మాత్రమే) బకాయి అయినవారు ది. 01/09/2023 నుండి తదుపరి భవిష్య వడ్డీని కాంట్రాక్టు రేటు ప్రకారం సదరు సొమ్ముపై చెల్లించవలసియున్నది.
తనఖా ఆస్తి యొక్క వివరములు:
షెడ్యూల్ - ఎ : కృష్ణా జిల్లా, విజయవాడ రూరల్ మండలం, పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామం & పంచాయితీ, ఆర్.ఎస్.నెం. 80/1 వద్ద అవిభక్త వాటా 33.8 చ॥గ॥లు కలిపి మొత్తం 338.83 చ॥గ॥ల విస్తీర్ణంలో గల సాయి బాలాజీ టవర్స్ గ్రూప్ హౌస్ నందు 670 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 70 చ॥అ॥ల కామన్ ఏరియా, 70 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియాతో ఫస్ట్ ఫ్లోర్ నందు ఫ్లాట్ నెం. ఎఫ్ఎఫ్ -3. **ఫ్లాట్‌కి హద్దులు : తూర్పు :** మెట్లు మరియు కామన్ కారిడార్, **పడమర :** శూన్యాకాశము, **దక్షిణం :** శూన్యాకాశము, **ఉత్తరం :** శూన్యాకాశము. **స్థలమునకు హద్దులు : తూర్పు :** 32 అ॥ వెడల్పు పంచాయితీ రోడ్డు, **పడమర :** చుండూరి పుష్పావతి గారి ఆస్తి, **దక్షిణం :** శ్రీ సాయి అంబిక టవర్స్, **ఉత్తరం :** నల్లూరి రంగ గారి ఆస్తి,
పైన తెలిపిన సదరు యాక్టు ప్రకారం, ఋణగ్రహీత ఆఖరిసారి తెలిపిన చిరునామా వద్ద దిగువ సంతకందారు ద్వారా ఈ నోటీసులు అతికింపచేసినారు. మీలో నెం. 1 & 2 లను SARFAESI యాక్ట్, 2002లోని సెక్షన్ 13 (2) క్రింద రిజిస్టర్డ్ డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ రెండు నోటీసులు మీకు బట్వాడా కాకుండానే తిరిగి వచ్చినవి. కావున ఈ ప్రకటన ప్రచురించడమైనది. అయినప్పటికీ సదరు సెక్షన్‌లోని నిబంధనలను ఉల్లంఘించినందున మీ ఖాతాను ఎన్‌హెచ్‌బి సూచనలను అనుసరించి **తేది : 29-08-2023 న నిరర్థక ఆస్తులుగా** వర్గీకరించడమైనది. కావున ఇందుమూలముగా మీకు తెలుపడమేమనగా పైన తెలిపిన మొత్తమును ది. 01-09-2023 నుండి ఒప్పంద రేటు ప్రకారం వడ్డీతో ఈ నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది. విఫలమైనట్లయితే సర్ఫేసి యాక్ట్ క్రింద పైన తెలిపిన సెక్యూరిటీ పై ఈ క్రింద సంతకందారు తగిన చర్యలు తీసుకోనుటకు ఉపక్రమించెదరు. ఇంకా తెలుపునది ఏమనగా ఋణగ్రహీత / హామీదారులు సెక్యూర్డు ఆస్తులను విడిపించుకొనుటకు గల కాలపరిమితి గురించి సెక్షన్ 13లోని సబ్ సెక్షన్ (8) నందు గల నియమములు పరిశీలించవలసినదిగా కోరడమైనది.
తేది : 14-09-2023, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, కెన్ ఫిన్ హోమ్స్ లిమిటెడ్

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
BHARATMALA ROAD TO PROSPERITY
బహిరంగ ప్రకటన
జాతీయ రహదారి నిర్మాణము కొరకు భూమి సేకరణ యొక్క నష్టపరిహార చెల్లింపు మరియు స్వాధీనపరచుట కొరకు భూమి యజమానులు / అందు ఆసక్తి కలిగిన వ్యక్తులు కొరకు ప్రకటన.
ఇందుకు సంబంధించి ఈ క్రింది వార్తా పత్రికలలో ప్రచురించబడిన అంశములు భూమి యజమానులు / ఆసక్తికల వ్యక్తులు అందరిని గమనించవలసినదిగా కోరటమైనది.
* అవార్డు ప్రకటన : నందిగామ మండలం, నందిగామ గ్రామంలో ఆర్.ఎస్. నెం.430/2బి వగైరా నందలి విస్తీర్ణం 5180 చ.మీటర్లు ప్రస్తుతం ఉన్న 2-లేన్ల నందిగామ బైపాస్ కిమీ.220.700 నుండి కిమీ.226.600 వరకు (డిజైన్ చైనేజ్ కిమీ.220.700 నుండి కిమీ.227.480 వరకు). 6 లేనింగ్ కొరకు భూమి సేకరణ నిమిత్తం CALA & జాయింట్ కలెక్టర్, NTR జిల్లా, విజయవాడ వారిచే ఆమోదించిన అవార్డు నెం.04/2023, తేదీ: 22.05.2023.
* వారిని నష్టపరిహార మొత్తం 60 దినములు లోగా పొందవలసినదిగా కోరటమైనది. మరియు
* సంబంధిత భూమిని క్రింది సంతకందారునికి స్వాధీనపరచవలసినదిగా భూమి యజమానులకు అభ్యర్థన.

వ.నెం	ప్రచురించిన వార్తా పత్రిక పేరు	వార్తాపత్రిక తేది
1	హాన్స్ ఇండియా (ఇంగ్లీషు)	14.07.2023
2	ప్రజాశక్తి (తెలుగు)	14.07.2023

నిర్ణీత కాలం 60 దినములు 11.09.2023 న ముగిసినది.
తమ బ్యాంకు ఖాతాల వివరములు దాఖలు పరచిన సంబంధిత భూమి యజమానులకు నష్టపరిహార మొత్తం జమ చేయబడినది. తదనంతరం, ఈ వ్యవధిలో ఈ కార్యాలయంను సంప్రదించిన వారికి కూడా చెల్లింపులు జరిగాయి. మిగిలిన భూమి యజమానులకు నష్టపరిహార మొత్తము చెల్లింపులు చేయుటకు సంబంధించి, వారిని ఈ కార్యాలయంను త్వరితగతిన సంప్రదించి తేదీ **14-07-2023** న బహిరంగ ప్రకటననుసరించి కార్యాలయం నందు ఇప్పటికీ ఉంచిన నష్టపరిహార మొత్తమును పొందవలసినదిగా కోరుచున్నాము.
తదనుగుణంగా, భూమి యజమానులు / ఆసక్తికల వ్యక్తులు సంబంధిత సేకరణ భూమిని క్రింది సంతకం దారునికి వెంటనే స్వాధీనపరచవలసినదిగా సూచించటమైనది, అట్లుచేయనిచో 1956 NH చట్టం విభాగం 3E ఉప విభాగం (2) ననుసరించి సదరు భూమి పోలీసులు సహాయంతో స్వాధీనత చేపట్టబడుతుంది.
సం/- డా. పి. సంపత్ కుమార్, I.A.S.,
కాంపిటెంట్ అథారిటీ, భూసేకరణ & జాయింట్ కలెక్టర్, ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ.
తేదీ : 14-09-2023

ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్
IKF FINANCE
రిజిస్టర్డు ఆఫీసు: 40-1-144, కార్పొరేట్ సెంటర్, ఎం.జి.రోడ్, విజయవాడ-520 010.
Email ID of the Bank: auctions@ikffinapp.com, Phone No.: 0866-2474644.
స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన
అనుబంధం-4-ఎ (రూల్ 6(2) & 8(6)కు నియమాలను చూడండి)
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 6(2) & 8(6)కు నియమాలతో చదువబడే, ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఇందుమూలంగా సర్వజనులకు మరియు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు హామీదారులకు ప్రకటన ఇవ్వడమేమనగా, దిగువ వివరించిన స్థిరాస్తులు **ది ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్**కు తాకట్టు/చార్జ్‌చేయబడినవి, ఏదైతే, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిచేత భౌతికంగా స్వాధీనంచేసుకోబడినవి. పట్టికలో పేర్కొన్నట్లుగా రుణగ్రహీతలు& హామీదారుల నుండి ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు మిగతా బకాయిలను రికవరీచేయుట కొరకు వాటిని ఇ-వేలంలో **"ఏది ఎక్కడ ఎలా ఉన్నది, అది అక్కడ అలాగే ఉంటుంది"** ప్రాతిపదికన విక్రయించబడుతాయి. రుణగ్రహీతలు మరియు హామీదారులు, బకాయి మొత్తాలు, స్థిరాస్తి సంక్షిప్త వివరణ మరియు దానిపై తెలిసిన రుణభారాలు, స్వాధీనం రకం, రిజర్వుధర మరియు ధరావత్తు డిపాజిట్ మరియు వేలం తేది& సమయం యొక్క వివరాలు కూడా దిగువ ఇవ్వబడినవి:
రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదారులు/తాకట్టుదారు పేరు: 1) శ్రీ రవి హైదరాబాద్ స్కిన్ సిటీ, ప్రతినిధియైన దీని **ప్రొప్రైటర్ డా॥ మొగిలి రవి బాబు, (2) డా॥ మొగిలి రవి బాబు, తండ్రి ఎం. వెంకటయ్య, ప్రొప్రైటర్ డా॥ రవి హైదరాబాద్ స్కిన్ సిటీ, (3) పూల శ్యామల, భర్త డా॥ మొగిలి రవి బాబు, క్ర.సం.1 నుండి 3 వారి నివాసం:** డోర్ నం.51-1-6, ఓల్డ్ బ్యాంక్ రోడ్, కొత్తపేట, వార్డు నం.9, గుంటూరు మండలం& జిల్లా, ఆం.ప్ర.-522 201. **(4) డా॥ మొగిలి రవి బాబు, తండ్రి ఎం. వెంకటయ్య, ప్రొప్రైటర్ డా॥ రవి హైదరాబాద్ స్కిన్ సిటీ, (5) పూల శ్యామల, భర్త డా॥ మొగిలి రవి బాబు, ఇరువురి నివాసం:** డోర్ నం.16-442/1, గణపతి కాంప్లెక్స్ వెనుక, పిడుగురాళ్ల, గుంటూరు జిల్లా-522413. **(6) పూల శ్యామల, భర్త డా॥ మొగిలి రవి బాబు,** ఫ్లాట్ నం.202, శివం గ్రీన్ వ్యాలి2, భగ్యనగర్, 5వ లేన్, తురకపాలెం రోడ్, గుంటూరు-522006. **(7) డా॥ మొగిలి రవి బాబు, తండ్రి ఎం. వెంకటయ్య, ప్రొప్రైటర్ డా॥ రవి హైదరాబాద్ స్కిన్ సిటీ, (8) పూల శ్యామల, భర్త డా॥ మొగిలి రవి, ఇరువురి నివాసం:** ప్లాట్ నం.179, ఇ.నం.13-4-178, 2వ లైన్, స్వామి థియేటర్ ఎదురుగా, కృష్ణా నగర్, గుంటూరు.
పూర్తి బకాయి: రూ.5,46,64,978/- (రూపాయలు ఐదు కోట్ల నలభై ఆరు వేల అరవై నాలుగు వేల తొమ్మిది వందల డెబ్బై ఎనిమిది మాత్రమే) 14.09.2023 నుండి వర్తించబడు తదుపరి వడ్డీ& ఇతర చార్జీలు.
స్వాధీనతా స్థితి (నిర్మాణాత్మక/భౌతికం): భౌతిక స్వాధీనం.
ఆస్తుల వివరణ
ఐటెం నం.1: పిడిగురాళ్ల జాయింట్ సబ్-రిజిస్ట్రీ పరిధుల్లోని గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల, పిడుగురాళ్ల మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, వార్డు నం.1, డోర్ నం.18-202 సమీపాన గల డోర్ నం.122/1బి,1సి6 లో ఎక.0.27సెంట్లు లేదా 1306.80చ.గ.ల విస్తీర్ణంతో ఖాళీ నివాసిత సైటు యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు:** గడ్డం జ్ఞానయ్య నుండి కొనుగోలుచేసిన సైటు, **దక్షిణం:** పులి లింగయ్య సైటు, **పడమర:** గడ్డం మరియ దాసు నుండి కొనుగోలుచేసిన సైటు, **ఉత్తరం:** శ్రావనం కోటేశ్వర రావు సైటు.
ఐటెం నం.2: పిడిగురాళ్ల జాయింట్ సబ్-రిజిస్ట్రీ పరిధుల్లోని గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల, పిడుగురాళ్ల మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, వార్డు నం.1, డోర్ నం.18-202 సమీపాన గల డోర్ నం.122/1బి,1సి4 మరియు 122/1బి,1సి5 లో ఎక.0.23సెంట్లు లేదా 1113.20చ.గ.ల విస్తీర్ణంతో ఖాళీ నివాసిత సైటు యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు:** గడ్డం జ్ఞానయ్య నుండి కొనుగోలుచేసిన సైటు, **దక్షిణం:** గుండా పూర్ణయ్య సైటు, **పడమర:** గడ్డం మరియ దాస్ నుండి కొనుగోలుచేసిన సైటు, **ఉత్తరం:** వెలిసాల కోటయ్య సైటు.
ఐటెం నం.3: పిడిగురాళ్ల జాయింట్ సబ్-రిజిస్ట్రీ పరిధుల్లోని గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల, పిడుగురాళ్ల మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, వార్డు నం.1, డోర్ నం.18-202 సమీపాన గల డోర్ నం.122/1బి,1సి6 లో ఎక.0.27సెంట్లు లేదా 1306.80చ.గ.ల విస్తీర్ణంతో ఖాళీ నివాసిత సైటు యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు:** కొలుకుపల్లి కృష్ణయ్య సైటు, **దక్షిణం:** జి. దాచినేరి వెంకట్రాయుడు సైటు, **పడమర:** గడ్డం నాగేశ్వరావు నుండి కొనుగోలుచేసిన సైటు, **ఉత్తరం:** పాసెం కమలమ్మ& ఇతరుల సైటు.
ఐటెం నం.4: పిడిగురాళ్ల జాయింట్ సబ్-రిజిస్ట్రీ పరిధుల్లోని గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల, పిడుగురాళ్ల మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, వార్డు నం.1, డోర్ నం.18-202 సమీపాన గల డోర్ నం.122/1బి,1సి4 & 122/1బి,1సి5 లో ఎక.0.23సెంట్లు లేదా 1113.20చ.గ.ల విస్తీర్ణంతో ఖాళీ నివాసిత సైటు యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు:** వెన్ను మరియదాసు సైటు, **దక్షిణం:** చింతల జానకి సైటు, **పడమర:** గడ్డం నాగేశ్వరావు నుండి కొనుగోలుచేసిన సైటు, **ఉత్తరం:** చింతల అరమ లింగేశ్వర రావు సైటు.
ఐటెం నం.5: పిడిగురాళ్ల జాయింట్ సబ్-రిజిస్ట్రీ పరిధుల్లోని గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల, పిడుగురాళ్ల మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, వార్డు నం.1, డోర్ నం.18-202 సమీపాన గల డోర్ నం.122/1బి,1సి6 లో ఎక.0.27సెంట్లు లేదా 1306.80చ.గ.ల విస్తీర్ణంతో ఖాళీ నివాసిత సైటు యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు:** గడ్డం నాగేశ్వర రావు సైటు, **దక్షిణం:** పులి లింగయ్య సైటు, **పడమర:** వెన్ను మరియదాసు సైటు, **ఉత్తరం:** శ్రావనం కోటేశ్వరరావు సైటు.
ఐటెం నం.6: పిడిగురాళ్ల జాయింట్ సబ్-రిజిస్ట్రీ పరిధుల్లోని గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల, పిడుగురాళ్ల మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, వార్డు నం.1, డోర్ నం.18-202 సమీపాన గల డోర్ నం.122/1బి,1సి4& 122/1బి,1సి5 లో ఎక.0.23సెంట్లు లేదా 1113.20చ.గ.ల విస్తీర్ణంతో ఖాళీ నివాసిత సైటు యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు:** గడ్డం నాగేశ్వర రావు సైటు, **దక్షిణం:** గుండా పూర్ణయ్య సైటు, **పడమర:** కొలుకుపల్లి కృష్ణయ్య సైటు, **ఉత్తరం:** వెలిసాల కోటయ్య సైటు.
ఐటెం నం.7: పిడిగురాళ్ల జాయింట్ సబ్-రిజిస్ట్రీ పరిధుల్లోని గుంటూరు జిల్లా, పిడుగురాళ్ల, పిడుగురాళ్ల మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, వార్డు నం.1, డోర్ నం.18-202 సమీపాన గల డోర్ నం.122/1బి,1సి5 లో ఎక.0.05 3/4సెంట్లు లేదా 278.3చ.గ.ల విస్తీర్ణంతో ఖాళీ నివాసిత సైటు యొక్క మొత్తం భాగం మరియు సరిహద్దులు: **తూర్పు:** తాకట్టుదారు మొగిలి రవి బేబి వద్ద మీ సైటు, **దక్షిణం:** తాకట్టుదారు మొగిలి రవి బేబి వద్ద మీ సైటు, **పడమర:** వన్న రామదాసు సైటు, **ఉత్తరం:** రోడ్డు.
రిజర్వు ధర: రూ.96,00,000/- ధరావత్తు: రూ.9,60,000/- బిడ్ పెంపుదల: రూ..25,000/-
వేలం తేది& సమయం: 30.09.2023 & సమయం: ఉ॥11.00గం.ల నుండి మ॥ 12.00గం.లు.
ధరావత్తు దాఖలుచేయుటకు చివరి తేది: 29.09.2023 సా॥05.00గం.లు.
ధరావత్తు డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు: ఇందు దిగువ పేర్కొన్న వివరణ ఖాతాకు ఆర్‌టిజిఎస్/ఎన్ఇఎఫ్‌టి రూపేనా ధరావత్తును డిపాజిట్‌చేయవలెను: **ఖాతా నం.: 11520200015059, ఐఎఫ్ఎస్‌సి: ఎఫ్‌డిఆర్ఎల్0001152, బ్యాంకు పేరు: ది ఫెడరల్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి: గవర్నర్‌పేట్, విజయవాడ-520 002 నం. ఎల్ఐఇఎన్ ఖాతా (ఆఫీసు ఖాతా)**
సంప్రదించాల్సిన వ్యక్తి& పరిశీలన తేది: శ్రీ డి. శ్రీనివాస రావు, మొబైల్ నం. 9866509585. 18.09.2023 నుండి 23.09.2023 వరకు ఏదేని పనిదినమున ఉ॥ 11.00గం.ల నుండి సా॥ 4.00గం.ల మధ్య.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమాలు& షరతుల కొరకు, దయచేసి **ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్** వెబ్‌సైట్ లో ఇవ్వబడిన లింకుhttp://auctions@ikffinapp.comను పరిశీలించండి.
తేది: 14.09.2023, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, ఐకెఎఫ్ ఫైనాన్స్ లిమిటెడ్

HDFC BANK
హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్
బ్రాంచి: 4వ అంతస్తు, క్రిషె సఫైర్, ఎంఎస్ఆర్ బ్లాక్, హైటెక్ సిటీ మెయిన్ రోడ్, మాధాపూర్, హైదరాబాద్-500081,
CIN L65920MH1994PLC080618 Website: www.hdfcbank.com
డిమాండ్ నోటీసు
ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13(2) క్రింద.
ఏదైతే క్రింది సంతకందారు **హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ (గతంలో హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్**అనునది మార్చి 12, 2023 ఉత్తర్వు ఆధారంగా గౌరవ ఎన్‌సిఎల్‌టి-ముంబయివారిచే ఆమోదిత స్కీమ్ ఆఫ్ అమాల్గమేషన్ యొక్క విర్చ్యూ ద్వారా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్‌తో విలీనమై)**(హెచ్‌డిఎఫ్‌సి)** యొక్క అధీకృత అధికారిగా, ది సెక్యూరిటీ ఇంటెరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటెరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం) యొక్క సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి, సదరు చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసులు జారీచేసి, ఇందు జాబితాలోని రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులను దిగువ ఇచ్చిన వివరాల ప్రకారం, సదరు నోటీసు తేది నుండి 60 రోజుల్లోగా సదరు డిమాండ్ నోటీసుల్లో పేర్కొనబడిన మొత్తాలను చెల్లించవలసిందిగా కోరబడినది. సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల గతంలో తెలిసిన చిరునామాల ఆవరణల వద్ద నోటీసు అతికించుట జరిగింది. సదరు నోటీసుల కాపీలు క్రింది సంతకందారు వద్ద అందుబాటులో ఉంటాయి మరియు సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు అవసరమైనచో, క్రింది సంతకందారు నుండి ఏదేని పనిదినమున పనివేళల్లో సదరు కాపీలను సేకరించవచ్చును.
పై దానిననుసరించి, ఇందుమూలంగా మరోసారి సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులకు ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు ప్రచురించబడిన తేది నుండి 60 రోజుల్లోగా ఇందు దిగువ వారి పేర్లకు ఎదురుగా పేర్కొనబడిన మొత్తాలను కాలం(సి)లో దిగువ పేర్కొనబడిన సదరు తేదీ నుండి చెల్లించు తేదీ/రియలైజేషన్ వరకు సదరు డిమాండ్ నోటీసుల్లో వివరించినట్లు వార్షికానికి 18%తో తదుపరి వడ్డీతోపాటు సదరు రుణగ్రహీతలచే నిర్వహించబడిన ఏవేని రుణ ఒప్పందం మరియు ఇతర పత్రాలు/వ్రాతలుతో చదువుకోగలరు. రుణాన్ని తిరిగి చెల్లించుటకుగాను హామీగా సదరు రుణగ్రహీతలచేత దిగువ సెక్యూర్డ్ అసెట్స్‌ను **హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్** కు తాకట్టుపెట్టబడినవి. సెక్యూర్డ్ అసెట్స్‌ను విడిపించుకొనుటకు అందుబాటులోగల సమయంకు సంబంధించి, చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నియమాలను రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు శ్రద్ధవహించవలసిందిగా కోరబడుచున్నది.

క్ర.సం.	రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల పేరు	పూర్తి బకాయి మొత్తాలు	డిమాండ్ నోటీసు తేది	సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తుల వివరణ
(a)	(b)	(C)	(d)	(e)
1	శ్రీ బి. నాగరత్నం (రుణగ్రహీత)	31 జులై, 2023 నాటికి రూ.29,76,652/- (రూపాయలు ఇరువై తొమ్మిది లక్షల డెబ్బై ఆరు వేల ఆరు వందల యాభై రెండు మాత్రమే)	16-AUG-2023	జిల్లా& రిజిస్ట్రేషన్ జిల్లా: మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, సబ్-డిస్ట్రిక్ట్ ఖుత్బుల్లాపూర్, ఖుత్బుల్లాపూర్ గ్రామం, ఖుత్బుల్లాపూర్ మండలం, ఖుత్బుల్లాపూర్ జిహెచ్ఎంసి సర్కిల్ పరిధి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, పద్మానగర్ ఫేజ్-1 వద్దగల సర్వే నం.109 (బ్లాక్ నం.49 క్రింద కవరైన)లో ప్లాట్ నం.186 పై (500చ.గ.లకుగాను) 41.0చ.గ.లు లేదా 34.276చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగంతోపాటు (ఉమ్మడి ఏరియా& కార్‌పార్కింగ్‌తో కలిపి) 865.0చ.అ.లు లేదా 80.36చ.మీ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న "చందు పారడైజ్" యొక్క ఫ్లాట్ నం.202 (రెండవ అంతస్తులో) మొత్తం మరియు సరిహద్దులు: **ప్లాట్ నం.186కి సరిహద్దులు: ఉత్తరం:** శ్రీ అప్పారావు అడ్వకేట్ ప్లాట్ నం.183కు చెందిన ఇల్లు, **దక్షిణం:** 30'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాటు నం.187, **పడమర:** ప్లాటు నం.185, **ఫ్లాటు నం.202కు సరిహద్దులు: ఉత్తరం:** ఫ్లాటు నం.203, **దక్షిణం:** ఫ్లాటు నం.201 మరియు మెట్లు, **తూర్పు:** కారిడారు, **పడమర:** ఒపెన్ టు స్కై.

ఒకవేళ సదరు రుణగ్రహీతలు చెల్లించు/రియలైజేషన్ తేదీ వరకు వర్తించబడు వార్షికానికి 18% తదుపరి వడ్డీ, ఇన్సిడెంటల్ వ్యయాలు, ఖర్చులు, చార్జీలు మొ॥వాటితో పై చెప్పినట్లు **హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్‌కు** చెల్లించుటలో విఫలం చెందినట్లైతే, **హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్** ఖర్చులు& కన్సిక్వెన్సెస్‌గా సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధుల పూర్తి బాధ్యతపైననే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు వర్తించదు రూల్స్ క్రింద పై సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తుల పై చర్యలు తీసుకొంటుంది.
సదరు రుణగ్రహీతలు/చట్టబద్ధ వారసులు/చట్టబద్ధ ప్రతినిధులు సదరు చట్టం క్రింద **హెచ్‌డిఎఫ్‌సి లిమిటెడ్** యొక్క వ్రాతపూర్వక మందస్తు అనుమతిలేనిదే అమ్మకం, లీజు లేదా ఇతర విధానాల ద్వారా పై చెప్పిన సెక్యూర్డ్ అసెట్స్/ స్థిరాస్తులను బదిలీచేయలేరు. ఈ చట్టం లేదా దాని క్రింద రూపొందించిన రూల్స్ యొక్క నియమాలలో ఎవరైనా ఉల్లంగించినట్లైతే, చట్టం క్రింద ఇవ్వబడినట్లుగా జైలు శిక్ష మరియు/లేదా జరిమానాకు బాధ్యులగుదురు.
తేది: 14.09.2023
ప్రదేశం: హైదరాబాద్
హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్ తరపున
సం/- అధీకృత అధికారి
రిజిస్టర్డు ఆఫీసు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ హౌస్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ ప్యారెల్ (వెస్ట్), ముంబయి-400020.

రబ్బరు రైతులను కాపాడాలి

- స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలి
- సిసిఐ విధించిన రూ.1,788 కోట్ల జరిమానా రైతులకు చెల్లించాలి
- ఎఐకెఎస్ ఆధ్వర్యాన పార్లమెంట్ మార్చ్

రబ్బరు రైతుల పార్లమెంట్ మార్చ్

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

రబ్బరు రైతులను కాపాడాలని, జాతీయ ప్రయోజనాలను కాపాడాలని, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని ఎఐకెఎస్ నేతలు డిమాండ్ చేశారు. రబ్బర్‌ను వ్యవసాయ పంటగా మార్చాలని కోరారు. అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్)కి అనుబంధంగా ఉన్న కేరళ, త్రిపుర, తమిళనాడు, కర్ణాటక నుంచి వందలాది మంది రబ్బరు రైతులు తాము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం గురువారం జంతర్ మంతర్ వద్ద పార్లమెంట్ మార్చ్ చేపట్టారు. ధర్నాలో ఎఐకెఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ ధావలే, విజూకృష్ణన్, ఉపాధ్యక్షులు ఇపి జయరాజన్, హన్నన్ మొల్లా, కోశాధికారి పి కృష్ణప్రసాద్, సంయుక్త కార్యదర్శులు వల్సన్ పనోలి, పబిత్రాకర్, ఎం.విజయకుమార్, రబ్బర్ సబ్ కమిటీ ఉపాధ్యక్షుడు జార్జి మాథ్యూ, కమిటీ సభ్యులు ఎన్ రవి, ఎఐఎడబ్ల్యుయు ప్రధాన కార్యదర్శి బి. వెంకట్, సంయుక్త కార్యదర్శి విక్రమ్ సింగ్ మాట్లాడారు.

బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల విధానాలే రైతుల దుర్భర పరిస్థితులకు కారణమని విమర్శించారు. ఆసియాన్ దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ప్రయత్నాలను బిజెపి ప్రభుత్వం ప్రారంభించగా, 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం సంతకం చేసిందని విమర్శించారు. ఈ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఫలితంగా థాయ్‌లాండ్, మలేషియా, వియత్నాం, ఇతర దేశాల నుంచి సుంకం లేని రబ్బరు దిగుమతులు విపరీతంగా పెరిగాయని అన్నారు. భారతదేశంలోకి సహజ రబ్బరు దిగుమతులు 2005-06లో 45 మెట్రిక్ టన్నుల నుంచి 2022-23 నాటికి 5.28 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగాయని తెలిపారు. దేశంలోనే అత్యధికంగా రబ్బరు ఉత్పత్తి చేసే రాష్ట్రమైన కేరళలోని రబ్బరు రైతులకు ఆసియాన్ ఒప్పందం వల్ల ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ అగ్రనేతలు హామీ ఇచ్చారని కేరళకు చెందిన ఎఐకెఎస్ నాయకులు గుర్తు చేశారు. ఎంఆర్‌ఎఫ్ వంటి టైర్ తయారీ దిగ్గజాలు ఫ్రీ ట్రేడ్ నుంచి లాభపడ్డాయని తెలిపారు. కనీసం కిలోకు రూ.300 చొప్పున సరసమైన ధరను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. మోడీ పాలనలో కార్పొరేట్ అనుకూల విధానాలు ఉత్పత్తి వ్యయాన్ని గణనీయంగా పెంచుతున్నాయని, ప్రస్తుత అతి తక్కువ ధరతో మనుగడ సాగించడం అసాధ్యమని చెప్పారు. రబ్బర్ బోర్డును నిర్వీర్యం చేసి తీవ్ర కార్పొరేట్ నియంత్రణకు బాటలు వేసే పనిలో మోడీ పాలన సాగుతోందని విమర్శించారు. రబ్బర్ (ప్రమోషన్ అండ్ డెవలప్‌మెంట్) బిల్లు-2023 బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ అనుకూల విధానానికి స్పష్టమైన ఉదాహరణ అని పేర్కొన్నారు. టైర్ల బహుళ జాతి కంపెనీలు 2022లో మార్కెట్‌లో అవకతవకలకు పాల్పడినందుకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) రూ.1,788 కోట్ల జరిమానా విధించినప్పుడు ఆయా కంపెనీల తప్పుడు పద్ధతులు స్పష్టంగా వెల్లడయ్యాయని చెప్పారు. రబ్బరు రైతులు, కార్మికుల జీవితాలను పణంగా పెట్టి ఎంఆర్‌ఎఫ్, అపోలో, జెకె, సిఐఎటి, బిర్లా వంటి ప్రముఖ టైర్ కంపెనీలు కోట్లను పోగుచేసుకుంటున్నాయని తెలిపారు. ఎఐకెఎస్ గతంలో డిమాండ్ చేసిన విధంగా సిసిఐ జరిమానా మొత్తాన్ని రబ్బరు రైతులకు చెల్లించాలని ఎఐకెఎస్ నేతలు పునరుద్ఘాటించారు.

బజరంగ్ పునియాకు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు

న్యూఢిల్లీ : క్రిమినల్ పరువునష్టం కేసులో రెజ్లర్ బజరంగ్ పునియాకు వ్యక్తిగత హాజరు నుంచి ఢిల్లీ కోర్టు గురువారం మినహాయింపు ఇచ్చింది. మే 10న జంతర్ మంతర్ వద్ద మహిళా రెజర్లపై మాజీ చీఫ్, బిజెపి ఎంపీ బ్రిజ్‌భూషణ్ వేధింపులను నిరసిస్తూ ఆందోళన చేసిన సమయంలో పునియా తనపై అనుచిత వ్యాఖ్యలు చేసి, పరువునష్టం కలిగించాడని రెజ్లింగ్ కోచ్ నరేష్ దహియా కోర్టును ఆశ్రయించారు. ప్రాక్టీస్ సెషన్, త్వరలో జరిగే ఆసియా క్రీడల కోసం పునియా కిర్గిజిస్థాన్ వెళ్లడంతో ఆయనకు మినహాయింపునిస్తూ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ యశ్‌దీప్ చాహల్ అప్పట్లో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ కేసు విచారణలో ఈ నెల 6న కూడా ఒక రోజు వ్యక్తిగత హాజరు నుంచి పునియాకు మినహాయింపును కోర్టు ఇచ్చింది.

महेश बैंक ESTD. 1978

ANDHRA PRADESH MAHESH CO-OP. URBAN BANK LTD.
(MULTI-STATE SCHEDULED BANK)
Head Office : 8-2-680/1&2, Road No. 12, Banjara Hills, Hyderabad - 500 034 (T.S.)
Tel : 040-24615296/5299, 23437100-103/7105 Fax : 040-24616427
Website : www.apmaheshbank.com E-mail : info@apmaheshbank.com

NOTICE

Notice is hereby given that the 47th Annual General Meeting of the members of **Andhra Pradesh Mahesh Co-operative Urban Bank Ltd.**, will be held on **Saturday, the 30th September, 2023 at 11.00 a.m. at Bank's Head Office, 8-2-680/1&2, Road No.12, Banjara Hills, Hyderabad -500 034, Telangana State** to transact the following business:

AGENDA

1. To consider and adopt the Forty Seventh Annual Report together with the Audited Statement of Accounts and Audit Report for the year 2022-23.
2. To approve appropriation of net profit for the year ended 31st March, 2023.
3. a) To ratify the excess expenditure/provisions incurred over budgeted, during the year 2022-23.
   b) To approve the revised Budget of Income & Expenditure for the year 2023-24.
   c) To approve the Annual Budget of Income & Expenditure for the year 2024-25.
4. To appoint Statutory Auditors to hold office from the conclusion of this Annual General Meeting until conclusion of the next Annual General Meeting and to authorize the Board to fix their remuneration. A letter recommending M/s. Sagar & Associates, Chartered Accountants, Hyderabad for appointment as Statutory Auditors has been forwarded to Reserve Bank of India.
5. To note the position of loans and advances to Directors, their relatives and Companies/Firms in which they are interested, being NIL.
6. To note the list of employees who are relatives of members of the Board or of the Chief Executive Officer, being NIL.
7. To grant Leave of Absence to the members other than those whose names appear in the Attendance Register of the 47th Annual General Meeting.
8. Any other subject with the permission of the Chair.

BY ORDER OF THE BOARD OF DIRECTORS
Sd/-
VIRENDRA K KHANDELWAL
MANAGING DIRECTOR & CEO

Place: Hyderabad
Date: 14-09-2023

NOTE :

1. Members are requested to bring their Identity Card or Membership Number with them.
2. If quorum is not formed within half an hour of the scheduled time, the meeting shall stand adjourned to 12:00 Noon on the same day and the agenda of the meeting shall be transacted at the said venue irrespective of the quorum.
3. If members desire to have information in connection with the accounts, they are requested to address a letter to the Managing Director to reach the Bank on or before 25th September, 2023 so that the required information can be made available.
4. Members who have not en-cashed their Dividend Warrants for previous three years are requested to do so immediately. Please note that Dividend Warrants not en-cashed for three years after being declared, would stand forfeited by the Bank and the proceeds thereof would be transferred to the Bank's Reserve Fund, as per the provisions of Bank's Bye-Law No. 47(iii).

IMPORTANT NOTICE TO MEMBERS :

1. 47th Annual Report of the Bank for the financial year 2022-2023 is available on Bank's Website:www.apmaheshbank.com
2. In terms of section 29 of Multi State Co-operative Societies Act, 2002 & Bye-Law No.7(b), Members are requested to utilize any of the following services for two consecutive years to avoid disqualification.

"Availment of any loan or maintenance of any deposit account or using of any product/services offered by the Bank".

Notice to Members:

1) Members are requested to submit KYC i.e., two photographs, PAN Card and Address proof (Aadhaar/Voter ID/Passport etc.) to the Shares Department, for updating the records.
2) To send important communications/notifications, Members are requested to register their e-mail ID and Mobile Numbers, by sending mail to e-mail **members@apmaheshbank.com** in the undernoted format:

Name	Membership No.	Mobile Number	E-mail ID

కోజికోడ్‌కు కేంద్ర బృందం

- చేరుకున్న మొబైల్ ఎంబిఎస్ఎల్-3 ల్యాబ్
- నిఫాపై కేరళకు సహకరించనున్న నిపుణులు

న్యూఢిల్లీ : నిఫా వైరస్‌కు సంబంధించిన నమూనాలను పరీక్షించడం కోసం కేరళలోని కోజికోడ్‌కు తన మొబైల్ బిఎస్ఎల్-3 ల్యాబరేటరీని పూణేలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ (ఎన్ఐవి) తరలించింది. జంతువుల నుంచి నమూనాలను సేకరించి, పరీక్షలు చేయడంలో సహాయం చేయడానికి పశుసంవర్ధక రంగ నిపుణులను కూడా పంపించింది. కోజికోడ్‌లో రెండు నిఫా మరణాలతోపాటు ఇప్పటి వరకూ ఐదు నిఫా కేసులు వెలుగు చూశాయి. 'దక్షిణాసియాలోని మొట్టమొదటి బయో సేఫ్టీ లెవల్-3 కంటైన్‌మెంట్ మొబైల్ ల్యాబొరేటరీ అయిన ఐసిఎంఆర్ ఎంబిఎస్ఎల్-3 కోజికోడ్‌కు చేరుకుంది. ఇది జిల్లాలో నిఫా పరీక్షలకు, ఇన్‌ఫెక్షన్‌ను గుర్తించడానికి సహాయపడుతుంది' అని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకూ అనుమానిత నిఫా వైరస్ నమూనాలను పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీకి పంపుతున్నారు. తీవ్రమైన అంటువ్యాధులను, ప్రాణాంతకమైన వైరల్ ఇన్‌ఫెక్షన్‌లను పరిశీలించడానికి గత ఏడాది ఫిబ్రవరిలో ఈ మొబైల్ ల్యాబరేటరీని ఏర్పాటు చేశారు. కేరళలో నిఫా కేసులు వెలుగుచూడటంతో పరిస్థితిని సమీక్షించడానికి పూణేలోని ఎన్ఐవిలో కేంద్ర ఆరోగ్య శాఖ సహాయ మంత్రి భారతి ప్రవీణ్ పవార్ సందర్శించి సమీక్ష సమావేశం నిర్వహించారు.

కోజికోడ్ జిల్లా నిఫా వ్యాప్తి గురించి భయపడాల్సిన అవసరం లేదని కేరళ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. ప్రజలు తమ రోజువారీ కార్యక్రమాల కోసం బయటకు వెళ్లేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. నిఫా వైరస్ సోకిన వారి చికిత్సకు అవసరమైన మోనోక్లోనల్ యాంటీబాడీ రాష్ట్రానికి చేరుకుందని కేరళ ఆరోగ్య శాఖ మంత్రి వీణాజార్జ్ తెలిపారు. నిఫా హెచ్చరికలో భాగంగా కోజికోడ్ జిల్లాలోని విద్యాసంస్థలకు శుక్ర, శనివారాల్లో కలెక్టర్ సెలవు ప్రకటించారు. ప్రొఫెషనల్ కాలేజీలతో సహా అన్ని విద్యా సంస్థలకు సెలవు వర్తిస్తుంది.

సనాతన ధర్మాన్ని నాశనం చేస్తున్నారు

- ప్రతిపక్షాలపై మోడీ అక్కసు
- ప్రధాని వ్యాఖ్యలపై మండిపడిన కాంగ్రెస్

భోపాల్ : అహంకారపూరితమైన ప్రతిపక్ష ఇండియా ఫోరం సనాతన ధర్మాన్ని నాశనం చేయాలని ప్రయత్నిస్తోందని ప్రధాని నరేంద్ర మోడీ ఆరోపించారు. మధ్యప్రదేశ్‌లోని బినాలో పారిశ్రామిక ప్రాజెక్టులను గురువారం ప్రారంభించిన అనంతరం జరిగిన కార్యక్రమంలో మోడీ ప్రసంగించారు. 'ఈ రోజు వారు బహిరంగంగా సనాతన ధర్మాన్ని లక్ష్యంగా చేసుకోవడం మొదలు పెట్టారు. రేపు మనపై దాడులు పెంచుతారు. దేశంలోని సనాతనవాదులు, దేశాన్ని ప్రేమించే వారు జాగరూకతతో వ్యవహరించాలి' అని అన్నారు. మధ్యప్రదేశ్‌లో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టులకు కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారని, అనేక రాష్ట్రాల వార్షిక బడ్జెట్ల కేటాయింపుల కంటే ఇది అధికమని ఆయన చెప్పారు. రాష్ట్రాన్ని గతంలో పరిపాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాలు అవినీతి, నేరాలు తప్ప సాధించిందేమీ లేదని అన్నారు. ప్రధాని వ్యాఖ్యలపై కాంగ్రెస్ మండిపడింది. ప్రతిపక్షాలను దూషించడానికి ప్రభుత్వ కార్యక్రమాన్ని వాడుకున్నారని కాంగ్రెస్ నేత జైరాం రమేష్ ఎక్స్‌లో ట్వీట్ చేశారు. జిఎ-ఎన్‌డిఎ (గౌతమ్ అదానీ ఎన్డీఏ)కు మోడీ నేతృత్వం వహిస్తున్నారని అందరికీ తెలిసిన విషయమేనని వ్యాఖ్యానించారు.

महेश बैंक ESTD. 1978

ANDHRA PRADESH MAHESH CO-OPERATIVE URBAN BANK LTD.
(MULTI-STATE SCHEDULED BANK)
Head Office : 8-2-680/1&2, Road No.12, Banjara Hills, Hyderabad - 500 034 (T.S.) India Tel. : 040-24615296 / 5299, 23437100 - 7103 & 7105 Fax : 040 - 24616427
Website : www.apmaheshbank.com E-mail : info@apmaheshbank.com

ABRIDGED

BALANCE SHEET AS AT 31ST MARCH 2023

Particulars	As at 31.03.2023 ₹	As at 31.03.2022 ₹
Capital and Liabilities		
1. Capital	31 94 19 040	33 12 79 720
2. Reserve fund and Other Reserves	420 71 69 377	388 35 95 586
3. Principal / Subsidiary / State Partnership Fund Account	-	-
4. Deposits and Other Accounts	2342 18 43 067	2662 58 64 788
5. Borrowings	-	35 092
6. Bills for collection being bills receivable as per contra	1 04 854	12 51 419
7. Branch Adjustments	-	16 72 973
8. Overdue Interest Reserve (As per Contra)	54 93 27 844	45 12 05 501
9. Interest payable	9 74 34 655	11 09 98 936
10. Other Liabilities	47 47 06 491	47 05 93 114
11. Profit and Loss	21 64 82 426	41 56 08 844
Total	**2928 64 87 754**	**3229 21 05 973**
Property and Assets		
1. Cash	144 21 65 875	184 18 82 681
2. Balances with other Banks	500 89 29 359	370 98 68 436
3. Money at call and Short Notice (TREPS)	75 00 00 000	260 00 00 000
4. Investments	1091 31 84 913	1122 70 37 607
5. Investments out of Principal / Subsidiary /State Partnership Fund Account	-	-
6. Advances	946 32 60 025	1132 05 49 633
7. Interest Receivable		
i. on Investments	41 84 70 477	34 59 96 937
ii. on Loans and Advances (As per Contra)	54 93 27 844	45 12 05 501
8. Bills receivable being Bills for Collection as per contra	1 04 854	12 51 419
9. Branch Adjustments	35 23 271	65 09 966
10. Premises less depreciation	36 35 98 746	37 53 01 282
11. Furniture and Fixtures less depreciation	8 11 26 207	10 13 27 827
12. Capital Work In Progress	2 56 93 170	1 04 98 750
13. Other Assets	26 71 03 013	30 06 75 934
14. Non-Banking Assets acquired in satisfaction of claims	-	-
Total	**2928 64 87 754**	**3229 21 05 973**
Contingent Liabilities	37 82 92 071	31 80 98 612

PROFIT AND LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31ST MARCH 2023

Particulars	Year ended 31.03.2023 ₹	Year ended 31.03.2022 ₹
Income		
1. Interest & Discount	230 50 00 755	265 71 62 711
2. Commissions, exchange and brokerage	30 45 373	73 31 216
3. Profit on Sale of Securities (Net)	10 07 18 582	15 33 62 644
4. Other Receipts	5 77 88 669	10 39 93 802
Total (A)	**246 65 53 379**	**292 18 50 373**
Expenditure		
1. Interest on Deposits, Borrowings.	142 82 27 772	171 62 33 044
2. Salaries, allowances and Provident fund	29 78 03 794	27 65 17 109
3. Directors' and local committee members' fees and allowances	-	-
4. Rent, Taxes and Lighting	7 16 01 532	6 72 43 846
5. Law Charges	13 82 450	28 84 415
6. Postage, telegram and telephone charges	23 97 786	25 72 924
7. Auditor's Fees	10 90 000	15 60 652
8. Depreciation on and repairs to property	5 73 49 041	6 45 81 770
9. Stationery, Printing and Advertisement	97 49 411	1 28 35 309
10. Other Expenditure	31 07 27 690	18 14 82 894
11. Provisions	5 97 27 607	15 54 26 003
12. Income Tax Expense		
i. Current Tax	3 41 62 040	10 59 00 000
ii. Deferred Tax	(2 47 000)	56 38 000
iii. Tax Paid for earlier year	1 93 80 676	-
Total (B)	**229 33 52 799**	**259 28 75 966**
Net Profit/Loss carried to Balance Sheet (A-B)	**17 32 00 580**	**32 89 74 407**

As per our report of even date
For **NATARAJA IYER& CO.,**
Chartered Accountants
(Firm Registration No: 002413S)

Sd/-
N. SUNDER
Partner
Membership Number: 020634
UDIN : 23020634BHANXM7446

Place : Hyderabad
Date : 14-09-2023

for and on behalf of the Board of Directors

Sd/-
VIRENDRA K. KHANDELWAL
MANAGING DIRECTOR & CEO

Sd/-
RAMESH KUMAR BUNG
CHAIRMAN

Sd/-
LAXMINARAYAN RATHI
VICE-CHAIRMAN

INDEPENDENT AUDITOR'S REPORT

To
The Members,
Andhra Pradesh Mahesh Co-operative Urban Bank Ltd.

Report on the Financial Statements

1. We have audited the accompanying financial statements of Andhra Pradesh Mahesh Co-operative Urban bank Ltd. ('the Bank') as at 31st March 2023, which comprise the Balance Sheet as at 31st March 2023, the Profit and Loss Account, and the Cash Flow Statement for the year then ended, and a summary of significant accounting policies and other explanatory information.

   We have audited 28 branches of the 45 branches during the financial year 2022-23 and the observations are reported to the Bank. The total outstanding advances of the 28 branches as at 31st March, 2023 is Rs. 731.99 crores as against the total advances of the Bank of Rs. 946.32 crores as at 31st March 2023 which works out to 77.35% of total advances.

Management's Responsibility for the Financial Statements

2. The Board of Directors (Management) is responsible for the preparation of these financial statements that give a true and fair view of the financial position, financial performance and cash flows of the Bank in accordance with the provisions of The Banking Regulations Act, 1949to the extent applicable to Co-operative banksand The Banking Regulation (Companies) Rules, 1949,The Reserve Bank of India Act, 1934 and guidelines including Accounting Standards, Prudential Norms relating to Advances and Investments in the form of circulars issued from time to time,The Multi-State Co-operative Societies Act, 2002, the Multi-State Co-operative Societies Rules, 2002 (as applicable), the directions of Central Registrar of Co-operative Societies and accounting principles generally accepted in India so far as applicable to Banks. This responsibility includes the design, implementation and maintenance of internal controls relevant to the preparation and presentation of the financial statements that are free from material misstatement, whether due to fraud or error.

Auditor's Responsibility

3. Our responsibility is to express an opinion on these financial statements based on our audit. We conducted our audit in accordance with Standards on Auditing issued by the Institute of Chartered Accountants of India. Those Standards require that we comply with ethical requirements and plan and perform the audit to obtain reasonable assurance about whether the financial statements are free from material misstatements.
4. An audit involves performing procedures to obtain audit evidence about the amounts and disclosures in the financial statements. The procedures selected depend on the auditor's judgement, including the assessment of the risks of material misstatement of the financial statements, whether due to fraud or error. In making those risk assessments, the auditor considers internal control relevant to the Bank's preparation and fair presentation of the financial statements in order to design audit procedures that are appropriate in the circumstances, but not for the purpose of expressing an opinion on effectiveness of the Bank's internal control. An audit also includes evaluating the appropriateness of accounting policies used and the reasonableness of the accounting estimates made by the management, as well as evaluating the overall presentation of the financial statements.
5. We believe that the audit evidence we have obtained is sufficient and appropriate to provide a basis for our audit opinion.

Basis for Qualified Opinion

6. We draw attention to Note no. –20.14 -Notes to Accounts to the financial statements relating to allegations made against the bank including elections to the Board of Directors of the bank held during the year 2020-21, which are pending at different stages in various courts. We are unable to determine whether there would be any impact on the financial statements consequent to the outcome of these cases.

Qualified Opinion

7. In our opinion and to the best of our information and according to the explanations given to us, subject for the effects of the matters described in the basis of qualified opinion above, the aforesaid financial statements together with the Notes thereon give the information required by the Banking regulation Act, 1949, the Multi-State Co-operative Societies Act, 2002 and the Multi-State Co-operative Societies Rules, 2002 and the guidelines issued by Reserve Bank of India and the Central Registrar of Co-operative Societies, in the manner so required and give a true and fair view in conformity with the accounting principles generally accepted in India:
   (a) In the case of the Balance Sheet, of state of affairs of the Bank as at 31st March 2023;
   (b) In the case of Profit and Loss account, of the profit for the year ended on that date;
   (c) In the case of the Cash Flow Statement, of the cash flows for the year ended on that date.

Emphasis of Matter

8. Non-Renewal of operating limits – In terms of RBI guidelines and loan policy, the renewal of limits within the delegated authority of Loan Committee/ Board are renewed by the Managing Director subject to ratification by the Board.
9. Members admitted during the year on availment of loan which are subject to approval by the Board.

Report on Other Legal & Regulatory Requirements

10. The Balance Sheet and the Profit and Loss Account have been drawn up in Forms "A" and "B" respectively of the Third Schedule to the Banking Regulation Act, 1949 and the Multi-State Co-operative Societies Act, 2002, the Multi-State Co-operative Societies Rules, 2002.
11. As required by Section 73(4) of the Multi-State Co-operative Societies Act, 2002, we report that :
    a) We have obtained all the information and explanations, which to the best of our knowledge and belief were necessary for the purpose of our audit and have found to be satisfactory;
    b) In our opinion, proper books of accounts as required by law have been kept by the Bank so far as it appears from our examination of those books and proper returns adequate for the purposes of our audit have been received from the branches not visited by us;
    c) The transactions of the Bank which came to our notice have been within the powers of the Bank;
    d) The Balance Sheet and Profit and Loss Account dealt with by this report, are in agreement with the books of account and the returns;
    e) The accounting standards adopted by the Bank are consistent with those laid down by accounting principles generally accepted in India so far as applicable to Banks.
    f) In our opinion and according to information and explanations given to us, we have not noticed any material impropriety or irregularity in the expenditure or in the realisation of money due to the Bank except for expenses incurred after completion of contracts with consultants and service providers.
    g) The guidelines issued by Reserve Bank of India are generally adhered to. However, there are areas which need to be covered by the system:
       i) Bank continues to use Omni 2.0 for data report generation. At the branch level, for all the branch operations, Omni 3.0 has been implemented. At Head Office level, for all transactions and report generation Omni 2.0 is used. It is informed that the same will be complied during the year 2023-24.
       ii) The system driven asset classification is not adhered to as entries in the Limit Master made are not supported by renewal sanctions or approval of competent authority.
       iii) Lending under Bill Discounting portfolio is not accounted borrower wise. In branch General Ledger all the transactions are put through. Similar to other products, Individual borrowers accounts need to be maintained to record the sanction particulars, monitoring, and identification of NPAs in the product which gets un-noticed in the event of only maintaining General Ledger account.
12. As per the information and explanations given to us and based on our examination of the books of account and other records, we have not come across material instances which need to be reported under Rule 27(3) of the Multi-State Co-operative Societies Rules, 2002.

For **NATARAJA IYER& CO.,**
Chartered Accountants
(Firm Registration No: 002413S)
Sd/-
N. SUNDER
Partner
Membership Number: 020634
UDIN: 23020634BHANXM7446

Place : Hyderabad
Date : 14-09-2023

మీకోసం

గ్లాసు పాలలో చిటికెడు పసుపు వేసి కాచుకొని రోజూ ఉదయాన్నే తాగితే జలుబు, దగ్గు, గొంతు సమస్యలు తగ్గుతాయి.

జీవన సౌరభం

లక్ష్యం ఉండడమే కాదు, దాన్ని వీలైనంత త్వరగా సాధించుకొనే వ్యూహ నైపుణ్యం కూడా ఉండాలి.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య



పిల్లలూ,

ఈ రోజు ప్రఖ్యాత ఇంజినీర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి. ఇంజినీర్‌గా ఆయన చేసిన సేవలకు గుర్తుగా నేడు దేశవ్యాప్తంగా 'ఇంజినీర్స్ డే'ను జరుపుకుంటారు.

మోక్షగుండం విశ్వేశ్వరయ్య సెప్టెంబరు 15, 1861న చిక్క బళ్లాపూర్ సమీపంలోని ముద్దెనహళ్ళిలో జన్మించారు. ఆయన పూర్వీకులు ప్రకాశం జిల్లాకు చెందినవారు. విశ్వేశ్వరయ్య బెంగళూరులో హైస్కూలు విద్య, డిగ్రీ పూర్తి చేశారు. ఆ తర్వాత పుణేలోని కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేశారు.

ఉపకార వేతనంతో ఇంజనీరింగ్ పూర్తి చేసిన విశ్వేశ్వరయ్య, బొంబాయి రాష్ట్ర ప్రభుత్వంలో పబ్లిక్ వర్క్స్ శాఖలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగం సంపాదించారు. ఏడాది వ్యవధిలోనే ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా, తరువాత సుక్కూర్ బ్యారేజ్ నిర్మాణానికి పర్యవేక్షకుడిగా నియమితులయ్యారు. సింధూనది నీరు సుద్నోరుకు చేరేలా చేయడంలో ఆయన కీలకపాత్ర పోషించారు.

1912 నుంచి 1918 వరకూ విశ్వేశ్వరయ్య మైసూర్ సంస్థానానికి దివాన్‌గా పనిచేశారు. మైసూర్ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో కీలకం. కృష్ణరాజసాగర్ డ్యామ్, భద్రావతి ఐరన్ అండ్ స్టీల్ వర్క్స్, మైసూర్ శాండల్ ఆయిల్ అండ్ సోప్ ఫ్యాక్టరీ, యూనివర్శిటీ ఆఫ్ మైసూర్, బ్యాంక్ ఆఫ్ మైసూర్... వంటి ఎన్నో సంస్థల ఏర్పాటులో ఆయన కృషి దాగి ఉంది.

హైదరాబాద్ నగరాన్ని వరదల నుంచి కాపాడేందుకు ఉద్దేశించిన ప్రణాళికను కూడా విశ్వేశ్వరయ్యే రూపొందించారు. మూసీతోపాటు దాని ఉపనదిగా ఉండే ఈసీపై కొన్ని జలాశయాలను నిర్మించాలని ప్రతిపాదిస్తూ ఓ ప్రణాళికను సిద్ధం చేశారు. హైదరాబాద్, ముంబయి నగరాలకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ రూపకల్పన, విశాఖపట్నం పోర్ట్ ఏర్పాటులో ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. తిరుపతి ఘాట్ రోడ్ ఏర్పాటు కోసమూ మోక్షగుండం విశ్వేశ్వరయ్య కృషి చేశారు.

ఒకసారి బ్రిటిష్ కాలంలో భారత్‌లో ఓ రైలు వెళ్తోంది. ఉన్నట్లుండి ఓ బక్కపల్చటి వ్యక్తి లేచి నిలబడి రైలు చైన్ లాగాడు. వేగంగా వెళ్తున్న రైలు కొద్దిసేపట్లోనే ఆగింది. అందరూ అతడి గురించే మాట్లాడుకోసాగారు. అక్కడికొచ్చిన గార్డు, 'చైన్ ఎవరు లాగార'ని ప్రశ్నించాడు. 'నేనే, కొద్ది దూరంలో రైలు పట్టాలు దెబ్బతిన్నాయని నాకనిపిస్తోంది. రైలు సాధారణ వేగంలో వచ్చిన మార్పు, దానితో పాటు శబ్దంలో వచ్చిన మార్పును బట్టి నాకు అలా అనిపించింది' అని ఆ వ్యక్తి వివరణ ఇచ్చాడు. రైలు గార్డు పట్టాలపై కొద్ది దూరం నడిచి వెళ్లి అక్కడి దృశ్యాన్ని చూసి ఆశ్చర్యపోయాడు. పట్టాలు రెండూ దూరం దూరంగా పడి ఉన్నాయి. నట్లు, బోల్టులు దేనికవి విడిపోయి ఉన్నాయి. ఆ చైన్ లాగింది ఎవరో కాదు; మోక్షగుండం విశ్వేశ్వరయ్య. ఆయన ఎంతటి గొప్ప ఇంజినీరో చెప్పటానికి ఈ సంఘటన ఒక ఉదాహరణ.

1955లో విశ్వేశ్వరయ్యకు భారత ప్రభుత్వం 'భారతరత్న' పురస్కారాన్ని ప్రదానం చేసింది. ఇండియన్ ఇరిగేషన్ కమిషన్‌లో చేరిన విశ్వేశ్వరయ్య దేశ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారు. జలాశయాల నిర్మాతగా, ఆర్థికవేత్తగా శాశ్వత కీర్తిని గడించారు. ఆయన పేరు మీద ఎన్నో సంస్థలు ఏర్పాటయ్యాయి. భారతదేశంలోని ఎనిమిది విశ్వవిద్యాలయాలు ఆయనను గౌరవ డాక్టరేట్లతో సత్కరించాయి.

నేను గీసిన బొమ్మ

ఎం చైతన్య,
7వ తరగతి,
శ్రీ సాయి శ్రీనివాస హైస్కూలు,
ఉంగటూరు మండలం,
పెద్దావుటపల్లి,
కృష్ణాజిల్లా.

పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

అప్రమత్తతతో డెంగీకి చెక్!

వర్షాకాలంలో ఎక్కువగా వ్యాప్తి చెందే రోగాల్లో డెంగీ జ్వరం ఒకటి. ఇది నూటికి 99 శాతం మందికి పెద్దగా ఇబ్బంది పెట్టకుండానే తగ్గిపోతుందనీ, మరికొందరికైతే అసలు వచ్చినా తెలియకుండానే తగ్గిపోతుందని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు. ఒక్క శాతం మందిలోనే తీవ్రంగా పరిణమిస్తుంది. దోమ కుట్టాక 3-14 రోజుల్లో ఎప్పుడైనా డెంగీ ఇన్‌ఫెక్షన్ రావొచ్చు. ప్లేట్‌లెట్లు తగ్గటం, రక్తం చిక్కపడటం, రక్తస్రావం వంటి సమస్యలకు దారితీస్తుంది. సకాలంలో, సరైన చికిత్స తీసుకుంటే సమస్య నుంచి బయటపడొచ్చు. దోమలు కుట్టకుండా చూసుకుంటే అసలు డెంగీ బారినపడకుండానే కాపాడుకోవచ్చు.



ఎలా వ్యాప్తి చెందుతుందంటే...

'ఎడిస్ ఈజిప్టి' దోమ కుట్టడం ద్వారానే డెంగీ ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది. నిల్వ ఉన్న నీటిలోనే ఎడిస్ దోమలు గుడ్లు పెట్టి సంతానోత్పత్తి చేస్తాయి. నీరు నిల్వ ఉన్న చోట ఈ దోమలు ఎక్కువగా పెరుగుతాయి. అందుకే ఇంటి పరిసరాలు, చుట్టు పక్కల నీరు నిల్వ ఉండే వాటిని గుర్తించి తొలగించాలి. పూలకుండీలు, బక్కెట్లు, పాత వస్తువులు, పక్కన పడేసి టైర్లు, వినియోగించని ఎయిర్ కూలర్లు ఇలాంటి ఏవైనా ఉంటే వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త పడాలి. దోమలు కుట్టకుండా నివారించేందుకు చర్మానికి రాసుకునేందుకు రిపెలెంట్స్ (క్రీమ్స్, స్ప్రేలు) అందుబాటులో ఉన్నాయి. అయితే, ఈ రిపెలెంట్లను పిల్లల కళ్లు, నోరు, అరచేతులకు రాయకూడదు. వాటికి తగలకుండా చూసుకోవాలి.

నాలుగు రకాల వైరస్‌లు

డెంగ్యూ వైరస్‌లలో నాలుగు రకాలున్నాయి. ఒక రకం వైరస్‌తో ఒకసారే డెంగ్యూ వస్తుంది. అయితే ఇతర రకాల వైరస్‌లతో రావొచ్చు. అంటే ఒకరికి జీవితంలో గరిష్టంగా నాలుగుసార్లు డెంగీ వచ్చే అవకాశముంటుందని అనుకోవచ్చు. రెండోసారి, మూడోసారి మరో రకం వైరస్‌తో జ్వరం వస్తే మాత్రం చాలా తీవ్రంగా ఉంటుంది. డెంగ్యూ జ్వరంలో అందరికీ ప్లేట్‌లెట్లు ఎక్కించాల్సిన అవసరం లేదు. ప్లేట్‌లెట్ల సంఖ్య లక్ష కన్నా తగ్గినప్పుడు డాక్టర్ల పర్యవేక్షణలో ఉండాలి. 50 వేల కన్నా పడిపోతే ఆసుపత్రిలో చేర్చి, నిశితంగా పరిశీలిస్తుండాలి. ప్లేట్‌లెట్లు 20 వేల కన్నా తగ్గి, రక్తస్రావ లక్షణాలు కనిపిస్తుంటే బయటి నుంచి రక్తం ఎక్కించాల్సి వస్తుంది. అదే 10 వేలకు పడిపోతే.. రక్తస్రావం ఉన్నా లేకున్నా ప్లేట్‌లెట్లు ఎక్కించాలి. ఒక మాదిరి డెంగీ జ్వరానికి పారాసిటమాల్ మాత్రలు ఇస్తే సరిపోతుంది. ఓఆర్ఎస్ తరచూ ద్రావణాన్ని తాగించాలి.

- యడవల్లి శ్రీనివాసరావు

పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



పిల్లల్లో అకస్మాత్తుగా జ్వరం, కండరాలు, కీళ్ల నొప్పులు, తలనొప్పి, శరీరంపై దద్దుర్లు ఉంటే వారికి డెంగీ గా భావించొచ్చు. కొన్నిసార్లు పొత్తికడుపు నొప్పి, విరేచనాలు, వికారం లేదా వాంతులు అవుతాయి. పిల్లలకు జ్వరం తగ్గిన తర్వాత మొదటి ఒకటి రెండు రోజుల్లో డెంగీ జ్వరం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని వైద్యనిపుణులు పేర్కొంటున్నారు.

పిల్లల్లో డెంగీ లక్షణాలు

- అతి నిద్ర
- వాంతులు లేదా నోటి ద్రవాలను స్వీకరించడానికి నిరాకరించడం
- పొత్తి కడుపు నొప్పి
- ముక్కు, చిగుళ్ల రక్తస్రావం
- గత 6 గంటల్లో మూత్రం లేకపోవడం.
- చలితోపాటు చెమటలు పట్టడం
- చేతులు, కాళ్లు చల్లబడటం
- చర్మం మసకబారడం

అప్రమత్తంగా ఉండాలి

డెంగీ లక్షణాలు ఉంటే సమీపంలోని హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌గానీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోగానీ పరీక్ష చేయించుకోవాలి. ఈ పరీక్షలో పాజిటివ్ వచ్చినా గానీ దానిని డెంగీ గా నిర్ధారించరాదు. ఆ తరువాత 'ఎలిసా' పరీక్ష చేసిన తర్వాతే నిర్ధారిస్తారు. ఈ టెస్ట్ ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రులన్నింటిలోనూ చేస్తున్నారు.

డెంగీ ప్రబలకుండా ఉండాలంటే– దోమలను నివారించాలి. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలి. విలేజ్ హెల్త్ క్లినిక్‌లో ఎంఎల్‌హెచ్‌పి, ఎఎన్ఎం, ఆశా కార్యకర్త ఉంటారు. జ్వరం వచ్చిన వెంటనే పిహెచ్‌సికి రావాలి. డాక్టరు ద్వారా వైద్య పరీక్షలు చేయించుకుని తగిన మందులను తీసుకోవాలి. గ్రామ పంచాయతీ, మున్సిపల్, నగర పాలక సంస్థల సహాయ సహకారాలతో దోమల పిచికారీ మందులను వాడాలి. దోమలు రాకుండా ఇంటి కిటికీలు, తలుపులకు మెష్‌ను వాడాలి. ఎసిలు, పూలకుండీలు, వాడని పాత సామానులో చేరిన వర్షపు నీటిని ఎప్పటికప్పుడు పారబోయాలి. మురుగుగుంతల్లో ఆయిల్‌బాల్స్ వేయాలి.

- డాక్టర్ ఎం.మౌనిక
వైద్యాధికారి, కోడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం,
8500676699

'జవాన్'కు అల్లు అర్జున్ అభినందనలు

షారుక్ ఖాన్ హీరోగా నటించిన 'జవాన్'పై అల్లు అర్జున్ పొగడ్తలు కురిపించారు. 'మీ కెరీర్‌లోనే ఇది ఉత్తమ చిత్రంగా నిలిచిపోతుంది. మీ స్టైల్‌తో భారతదేశం మొత్తాన్ని ఉర్రూతలూగించారు. మిమ్మల్ని ఇలా చూడడం చాలా ఆనందంగా ఉంది. విజయ్ సేతుపతి ఎప్పటిలానే తన అద్భుతమైన నటనతో అదరగొట్టారు. దీపికా పదుకొణె, నయనతార వారి అందంతో మెరిశారు. అనిరుధ్ తన మ్యూజిక్‌తో ప్రేక్షకులను మైమరపించారు. ప్రత్యేకించి దర్శకుడు అట్లీకి పెద్ద కంగ్రాట్స్. ఇలాంటి కమర్షియల్ సినిమాలతో ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్నారు. మిమ్మల్ని చూసి మేమంతా గర్వపడుతున్నాం' అని అల్లు అర్జున్ ట్వీట్ చేశారు.

సైమా వేడుకలకు ఎన్టీఆర్

దక్షిణాది సినీ ఇండస్ట్రీలో ప్రతిష్ఠాత్మకంగా భావించే 'సైమా' (సౌత్ ఇండియన్ ఇంటర్నేషనల్ మూవీ అవార్డ్స్) 2023 వేడుకలు దుబాయ్‌లోని వరల్డ్ ట్రేడ్ సెంటరులో శుక్ర, శనివారాల్లో జరగనున్నాయి. ఈ వేడుకల్లో పాల్గొనటానికి ఎన్టీఆర్ దుబాయ్‌కు పయనమయ్యారు. తన సతీమణితో కలిసి ఆయన బయల్దేరారు. ఆర్ఆర్ఆర్‌లో నటనకుగానూ ఎన్టీఆర్‌కు ఉత్తమ నటుడిగా అవార్డు రానుందని సమాచారం. ఆ సినిమాలో ఆయన కొమరం భీం పాత్రలో నటించిన విషయం తెలిసిందే!

నలుగురు కోలివుడ్ హీరోలపై నిషేధం

తమిళ చిత్రసీమ నటులు ధనుష్, విశాల్, అథర్వ, శింబులపై ఆ రాష్ట్ర చిత్ర నిర్మాతల మండలి నిషేధం విధించింది. బుధవారం సాయంత్రం జరిగిన నిర్మాతల సర్వసభ్య సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. నిర్మాత మైఖేల్ రాయప్పన్‌తో ఏర్పడిన వివాదాల నేపథ్యంలో శింబుకు రెడ్ కార్డు జారీ చేయనుంది. ఈ వివాదంపై ఇప్పటికే ఎన్నోసార్లు చర్చలు జరిపినా శింబు నుంచి ఎలాంటి మార్పు రాకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు నిర్మాతల మండలి తెలిపింది. ప్రొడ్యూసర్ అసోసియేషన్‌కు అధ్యక్షుడిగా వ్యవహరించిన సమయంలో అసోసియేషన్ నిధులను విశాల్ దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ ఆయనకు రెడ్ కార్డు ఇవ్వనున్నారు. తెనందాల్ నిర్మాణ సంస్థలో ధనుష్ ఓ చిత్రానికి అంగీకరించారని.. 80 శాతం షూటింగ్ పూర్తయ్యాక మిగిలిన చిత్రీకరణ విషయంలో ఆయన ఆసక్తి కనబరచలేదని.. దాని వల్ల నిర్మాతకు నష్టాలు ఏర్పడినట్లు మండలి తెలిపింది. ఈ కారణంతోనే ఆయనపై చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొంది. మదియలకన్ నిర్మాణ సంస్థతో అథర్వ ఓ చిత్రానికి అంగీకరించి, షూటింగ్‌కు సహకరించడం లేదనే ఆరోపణలతో ఆయనకు కూడా రెడ్ కార్డు ఇవ్వనున్నట్లుగా ప్రకటించింది. నలుగురు అగ్ర నటులపై ఇలా నిషేధం విధించటం సంచలనంగా మారింది.

ఫైనల్‌కు ట్రయిల్

- నేడు బంగ్లాతో నామమాత్రపు మ్యాచ్ • సీనియర్లకు విశ్రాంతి

కొలంబో: ఆసియా కప్ టోర్నీలో ఫైనల్లోకి దూసుకెళ్లిన టీమిండియా.. శుక్రవారం నామమాత్రపు సూపర్-4 మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో తలపడనుంది. ఇప్పటికే ఫైనల్‌కు చేరిన భారతజట్టు సీనియర్లకు విశ్రాంతినిచ్చి బెంచ్‌కే పరిమితమైన ఆటగాళ్లకు అవకాశం కల్పించనుంది. సూపర్-4లో వరుసగా రెండు విజయాలు సాధించి భారత్ ఇప్పటికే ఫైనల్ చేరుకోగా.. బంగ్లాదేశ్ రెండు మ్యాచ్‌ల్లోనూ ఓడి ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది. ఈ క్రమంలో వర్క్‌లోడ్‌లో భాగంగా భాగంగా బంగ్లాతో మ్యాచ్‌కు కొంతమంది ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చే అవకాశముంది. కెప్టెన్ రోహిత్ శర్మతో పాటు సీనియర్లు విరాట్ కోహ్లీ, జస్‌ప్రీత్ బుమ్రాకు రెస్ట్ ఇచ్చే ఛాన్స్ ఉంది. గురువారం ఉదయం నిర్వహించిన ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్‌కు ఈ ముగ్గురు ఆటగాళ్లతోపాటు ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్య దూరంగా ఉన్నారు. వెన్నునొప్పి కారణంగా సూపర్-4లో మొదటి రెండు మ్యాచ్‌లకు దూరంగా ఉన్న శ్రేయస్ అయ్యర్ కోలుకుని ప్రాక్టీస్ సెషన్‌లో పాల్గొన్నాడు. ఫిజియోలు ఇచ్చే ఫిట్‌నెస్ రిపోర్ట్‌ను బట్టి అతడు బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో ఆడటం ఆధారపడి ఉంది. ఇక, అయ్యర్ స్థానంలో వచ్చి రాణించిన కేఎల్ ఈ మ్యాచ్‌లో ఆడటం ఖాయంగా కనిపిస్తోంది. రోహిత్ శర్మ మ్యాచ్‌కు దూరంగా ఉంటే హార్దిక్ పాండ్య కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నాడు. ఇషాన్ కిషన్, శుభ్‌మన్ గిల్‌తో కలిసి ఓపెనింగ్ చేస్తాడు. మిడిల్ ఆర్డర్‌లో సూర్యకుమార్, శ్రేయస్ అయ్యర్ ఆడే అవకాశముంది. బుమ్రా స్థానంలో మహమ్మద్ షమి తుది జట్టులోకి రావొచ్చు. వరుసగా మ్యాచ్‌లు ఆడుతున్న సిరాజ్‌కు కూడా విశ్రాంతి ఇస్తే అతడి స్థానంలో ప్రసిద్ధ్ కృష్ణకు చోటు దక్కొచ్చు.

ఆదుకున్న రిజ్వాన్, ఇఫ్తికార్ — పాకిస్తాన్ 252/7

కొలంబో: ఫైనల్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో పాకిస్తాన్ వికెట్ కీపర్ రిజ్వాన్, స్టార్ బ్యాటర్ ఇఫ్తికార్ అహ్మద్ రాణించడంతో దీంతో ఆ జట్టు 42ఓవర్లలో 7వికెట్ల నష్టానికి 252పరుగులు చేసింది. తొలుత పాక్ జట్టు 130పరుగులకే 5వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆ దశలో ఇఫ్తికార్(47), రిజ్వాన్(86నాటౌట్) క్రీజ్‌లో నిలిచి జట్టు గౌరవప్రద స్కోర్ చేసేందుకు దోహదపడ్డారు. తొలుత కెప్టెన్ బాబర్(29), ఫకర్ జమాన్(4), హారీస్(3), షాదాబ్(3) నిరాశపరిచారు. పథీరణకు మూడు, మధుశన్‌కు రెండు వికెట్లు దక్కాయి. ఈ మ్యాచ్‌కు పలుమార్లు వర్షం ఆటంకపరచడంతో అంపైర్లు 42ఓవర్లకు కుదించారు.

రేపు 'హాయ్ నాన్నా...' ఫస్ట్ సింగిల్

నాని నటిస్తున్న 'హాయ్ నాన్న' చిత్రం ప్రస్తుతం మ్యూజిక్ ప్రమోషన్స్‌తో బిజీగా ఉంది. తాజాగా ఈ సినిమా ఫస్ట్ సింగిల్ గురించి చిత్రబృందం అప్డేట్ ఇచ్చింది. సెప్టెంబర్ 16, 2023న ఫస్ట్ సింగిల్ రిలీజ్ కానుంది. 'సమయమా..' అంటూ సాగే ఈ పాటను మ్యూజిక్ డైరెక్టర్ హేషం అబ్దుల్ వహాబ్ కంపోజ్ చేశారు. తెలుగుతో పాటుగా, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఈ పాట అదే రోజున రిలీజ్ కానుంది. మృణాల్ ఠాకూర్, కియారా ఖన్నా ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వైరా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి, విజేందర్ రెడ్డి తీగల నిర్మిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 21, 2023న భారతీయ ప్రధాన బాషల్లో రిలీజ్ చేయనున్నారు.

6న '800'

శ్రీలంకన్ క్రికెట్ జట్టు ఆటగాడు ముత్తయ్య మురళీ ధరన్ జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న '800' చిత్రం అక్టోబర్ 6న తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. మధుర్ మిట్టల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ చిత్రానికి ఎం ఎస్ శ్రీపతి దర్శకత్వం వహించగా జిబ్రాన్ సంగీతం అందించారు. శ్రీదేవి మూవీస్, మూవీ ట్రైన్ మోషన్ పిక్చర్స్ నిర్మాణం వహించారు.

మోహన్‌లాల్ చిత్రంలో ప్రియమణి

మోహన్ లాల్ నటిస్తున్న 'నేరు' సినిమాలో ప్రియమణి ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. దీనికి సంబంధించిన సమాచారాన్ని ప్రియమణి తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు. ఇప్పటికే 'నెరు' షూటింగ్ ప్రారంభించినట్లు ఆమె పేర్కొంది. ఈ చిత్రానికి జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించనున్నారు. మోహన్‌లాల్, జీతు కాంబినేషన్‌లో వస్తోన్న ఐదో చిత్రం ఇది. కోర్ట్ రూమ్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో మోహన్ లాల్ లాయర్ పాత్రలో కనిపిస్తాడని సమాచారం. ప్రియమణి కూడా లాయర్ పాత్రలో నటిస్తుందని తెలుస్తోంది.



Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68